అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, య్రైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:04 సంచిక :344 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ గురువారం- 07 -ఆగస్టు - 2025

## మహిళలకు ఉచిత ప్రయాణం మార్గదర్శకాలు

# కేబినెట్ లో కీలక నిర్ణయాలు

- 'స్త్రీ శక్తి' పథకానికి ఆమోదం.. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- బార్ పాలసీ 2025-28కి కేబినెట్ ఆమోదం తెలిపింది
- కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాప్‌లలో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు
- మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించక ముందే ఆటో డ్రైవర్లను పిలిపించి మాట్లాడాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు
- రాష్ట్రంలో కొన్ని జిల్లాల పేర్లు మార్పు, పలు నియోజకవర్గాలు పక్క జిల్లాల్లో విలీన ప్రక్రియ ప్రతిపాదనలు నెల రోజుల్లో పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు
- కొత్త బార్ పాలసీ 2025-28కి ఆమోదం.. లాటరీ పద్ధతిలో బార్ల కేటాయింపు
- స్టేట్ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2025' ఆమోదం



ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్‌ను ప్రారంభించే కార్యక్రమంలో మంత్రులు అందరు పాల్గొనాలని సీఎం స్పష్టం చేశారు. బార్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాప్‌లలో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించక ముందే ఆటో డ్రైవర్లను పిలిపించి మాట్లాడాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. మంచి సూచన అని కితాబిచ్చిన సీఎం వెంటనే ఆటో డ్రైవర్లను పిలిపించి సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లాల పేర్లు మార్పు, విలీన ప్రక్రియ: అలానే రాష్ట్రంలో కొన్ని జిల్లాల పేర్లు మార్పు, పలు నియోజకవర్గాలు పక్క జిల్లాల్లో విలీన ప్రక్రియ ప్రతిపాదనలు నెల రోజుల్లో పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. గత ప్రభుత్వం సృష్టించిన గందరగోళ పరిస్థితికి - మిగతా 2 లో

## మరో హామీ నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేశ్

- కర్నూలు గూడెంకొట్టాల వాసులకు శాశ్వత ఇళ్ల పట్టాలు
- నాలుగు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న 150 నిరుపేద కుటుంబాలు
- యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ
- మాట నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం చర్యలు
- మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా పట్టాల పంపిణీ
- ఇచ్చిన మాట ప్రకారం తమకు న్యాయం జరిగిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం



నాలుగు దశాబ్దాలుగా సొంత గూడు కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. కర్నూలు గూడెంకొట్టాల ప్రాంతంలోని 150 నిరుపేద కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు అందడంతో వారి సొంతింటి కల సాకారమైంది. మంత్రి నారా లోకేశ్ తన 'యువగళం' పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చడంలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది.కర్నూలు నగరంలోని అశోక్‌నగర్ పరిధిలో ఉన్న నగరపాలక సంస్థకు చెందిన పంప్‌హౌస్ ప్రాంతంలో దాదాపు 150 కుటుంబాలు గత 40 ఏళ్లుగా పూరిగుడిసెల్లో నివసిస్తున్నాయి. తమకు శాశ్వత నివాస హక్కు - మిగతా 2 లో

## రూ.900 కోట్లతో

### రాజధాని గ్రామాల్లో అభివృద్ధి




అవినీతి అధికారులపై చర్యలు
రైతు ఐకాస ప్రతినిధులతో మంత్రి నారాయణ సమావేశం
అమరావతి గ్రామాల్లో అవినీతి అధికారులపై ఫిర్యాదు
చర్యలకు మంత్రి సిఫార్సు
అమరావతికి చట్టబద్ధత తెచ్చేలా పార్లమెంటులో చట్టం చేసేలా చొరవ చూపాలని రైతులు మంత్రిని కోరారు
సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న మూడు రాజధానుల పిటిషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని రైతులు సూచించారు

# మోదీ చైనా పర్యటన ఖరారు

- బ్రిక్స్ దేశాలపై ట్రంప్ టార్గెట్
- ఈ నెల 31న చైనా వెళ్లనున్న ప్రధాని మోదీ
- గల్వాన్ ఘర్షణ తర్వాత తొలిసారి చైనా పర్యటనకు ప్రధాని నరేంద్ర మోదీ
- షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ, ఈ నెల 31న చైనాలోని తియాన్‌జిన్ నగరానికి చేరుకోనున్నారు
- సదస్సులో భాగంగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తున్న సమయంలో చైనాలో మోదీ పర్యటిస్తుండడం గమనార్హం
- తొలుత ఈ నెల 30న జపాన్ పర్యటనకు ప్రధాని మోదీ



భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. గల్వాన్ ఘర్షణ తర్వాత తొలిసారి ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటనకు వెళ్లనున్నారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తూ లక్ష్యంగా చేసుకున్న సమయంలో చైనాలో మోదీ పర్యటిస్తుండడం గమనార్హం. బ్రిక్స్ దేశాల్లో చైనా కూడా ఉంది.షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ, ఈ నెల 31న చైనాలోని తియాన్‌జిన్ నగరానికి చేరుకోనున్నారు. సెప్టెంబర్ 1న కూడా అక్కడే ఉండనున్నారు. సదస్సులో భాగంగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉందని జాతీయ మీడియా పేర్కొంది. 2019లో చివరగా ప్రధాని మోదీ చైనాలో పర్యటించారు. గతేడాది రష్యా వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు.ప్రధాని మోదీ తొలుత ఈ నెల 30న జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. అక్కడ జపాన్ ప్రధాన మంత్రి ఫ్యూమియో కిషిదాతో వార్షిక ఇండియా– జపాన్ శిఖరాగ్ర సమావేశంలో - మిగతా 2 లో

# ఉత్తరకాశీ వరదల్లో బురద, శిథిలాల కింద 70 మంది!

- రంగంలోకి కేంద్రం
- ఉత్తరకాశీ, ధరాలీలో విరుచుకుపడ్డ ఆకస్మిక వరదల్లో చిక్కుకున్న పౌరులను కాపాడేందుకు కేంద్రం, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాయి
- ధరాలీలో యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిన కేంద్రం, ఉత్తరాఖండ్ ప్రభుత్వం
- పరిస్థితిపై అధికారులతో సీఎం సమీక్ష
- ఇప్పటివరకూ 130మందిని కాపాడినట్లు అధికారులు ప్రకటించారు
- పది మంది జవాన్లు కూడా గల్లంతుకావడం ఆందోళన రేకెత్తిస్తోంది
- సహాయక చర్యల్లో ఎటువంటి లోపం లేకుండా చూడాలని ప్రధాని నరేంద్ర మోదీ సీఎం ధామికి ఫోన్‌లో సూచించారు



ఉత్తరకాశీ, ధరాలీలో విరుచుకుపడ్డ ఆకస్మిక వరదల్లో చిక్కుకున్న పౌరులను కాపాడేందుకు కేంద్రం, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాయి. సైన్యం, ఐటీబీపీ, బలగాలను కేంద్ర మోహరించగా డెహ్రాడూన్‌లో ఉత్తరాఖండ్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ నిరంతరం సహాయ చర్యలను పర్యవేక్షిస్తోంది. ఇప్పటివరకూ 130మందిని కాపాడినట్లు అధికారులు ప్రకటించారు. నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రకటించగా, మరో 60 నుంచి 70 మంది బురద, శిథిలాల కింద ఇరుక్కుపోయి ఉంటారని భావిస్తున్నారు. పది మంది జవాన్లు కూడా గల్లంతుకావడం ఆందోళన రేకెత్తిస్తోంది. - మిగతా 2 లో

# వాట్సాప్ లో 'సేఫ్టీ ఓవర్ వ్యూ'..

వాట్సప్‌లో యూజర్ల భద్రత కోసం 'సేఫ్టీ ఓవర్‌వ్యూ' ఫీచర్
తెలియని గ్రూప్‌లో చేర్చితే పూర్తి వివరాలు మీ చేతికి
గ్రూప్‌ను ఎవరు క్రియేట్ చేశారు, ఎవరు యాడ్ చేశారనే సమాచారం
స్కామ్‌లు, ఫిషింగ్ మోసాల నుంచి వినియోగదారులకు రక్షణ
మోసపూరిత కార్యకలాపాలపై ఇప్పటికే 68 లక్షల ఖాతాలపై వేటు
త్వరలో తెలియని నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌లకు హెచ్చరిక




మీకు సంబంధం లేకుండానే ఎవరో తెలియని వ్యక్తులు మిమ్మల్ని వాట్సప్ గ్రూపుల్లో చేర్చేస్తున్నారా? స్టాక్ మార్కెట్, క్రిప్టో కరెన్సీ అంటూ వచ్చే స్పామ్ మెసేజ్‌లతో విసిగిపోయారా? అయితే వాట్సప్ యూజర్లకు ఇది శుభవార్తే. వినియోగదారుల భద్రత, - మిగతా 2 లో

## కాంగ్రెస్ ధర్నా

# బీసీల కోసం కాదు,ముస్లింల కోసం

- బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా
- ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర చేస్తోందని మండిపాటు
- కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ మాట తప్పిందన్న బండి సంజయ్
- మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్ ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే బిల్లుకు తాము మద్దతిస్తామని లేకపోతే బిల్లును అడ్డుకుంటామని చెప్పారు



బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ధర్నాపై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ చేస్తున్న ధర్నా బీసీల కోసం కాదని... ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందని విమర్శించారు.కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని బండి సంజయ్ అన్నారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్ ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ కు బీసీలు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. బీసీలకు రిజర్వేషన్లు 5 శాతం పెంచి, ముస్లింలకు అదనంగా - మిగతా 2 లో

## ఢిల్లీ డ్రామా

# అట్టర్ ఫ్లాప్




మీపై రాహుల్, ఖర్గేలకే నమ్మకం లేదు
హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు
బీసీలకు 42శాతం కోటా పేరిట రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లి చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు
ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదు
మాకు బీసీ కన్న బిహారే ముఖ్యమని ఖర్గే రాలేదని విమర్శించారు
గాంధీ, ఖర్గే లతో పాటు, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని ఎద్దేవా చేశారు

# రాహుల్ ను ప్రధాని చేసుకుని బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటాం

- అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై మోదీ ఒత్తిడి తెచ్చారనేది మా అనుమానం
- తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్నాయన్న ముఖ్యమంత్రి రేవంత్
- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరకలేదని విమర్శ
- బీసీ రిజర్వేషన్లను ఆమోదించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని వ్యాఖ్య
- రిజర్వేషన్ బిల్లుకు మోదీ మద్దతు ఇవ్వకపోతే... మోదీని గద్దె దించి, రాహుల్ ను ప్రధాని చేసుకుని... బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటామని ముఖ్యమంత్రి అన్నారు



రాహుల్ గాంధీ ఆశయం మేరకు తమ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ బిల్లు తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లును అసెంబ్లీలో పాస్ - మిగతా 2 లో

విజేత



# సంపాదకీయం

## తెలంగాణ జాతిపిత ఉద్యమ కెరటం




తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, నీళ్లు%-%నిధులు%-%నియామకాలలో తెలంగాణ నష్టపోయిందంటూ పలు సమావేశాలలో తన గొంతుక వినిపించిన తెలంగాణ ఉద్యమ మాష్టారు ఆచార్య కొత్తపల్లి జయశంకర్. 1934, ఆగస్ట్ 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూర్ మండలం, అక్కంపేట గ్రామంలో మహాలక్ష్మి, లక్ష్మీకాంతారావు దంపతులకి జయశంకర్ జన్మించారు. తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం గల వీరు తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. బెనారస్ యూనివర్శిటీ నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా తీసుకుని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేసారు. 1975 నుంచి 1979 వరకు సీకేయం కాలేజీ ప్రిన్సిపల్‌గా పనిచేశారు. 1979 నుంచి 91 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు అదే విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా సేవలు అందించారు.పాఠశాల దశలోనే నాయకుడిగా ఎదిగిన వీరు 'ఇడ్లీ సాంబర్ గో బ్యాక్' అంటూ నినాదాలు చేసారు. 1952లో నాన్ ముల్కీ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారు. 1954లో విశాలాంధ్ర ప్రతిపాదనని ఎండగట్టిన ధీశాలి. 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. తరవాత 1995లో మలి దశ ఉద్యమంలో మార్గనిర్దేశకుడిగా నిలిచారు. తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలతో ఉద్యమానికి ఊపిరి ఊదింది. ఊరూరా తెలంగాణ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో ఉద్యమ స్వరూపాన్ని వివరించారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందుంచి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించారు. "మా వనరులు మాకు ఉన్నాయి, మా వనరులపై మాకు పూర్తి అధికారం కావాలి" అని నొక్కి వక్కాణించారు. "యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె, మా రాష్ట్రం మాకు కావాలి" అంటూ విన్నవించారు. తెలంగాణలో అభివృద్ధి నత్తనడకన కొనసాగుతూ ఉంది. నీళ్లలో మన వాటా తేలిన తర్వాత జలవనరుల విషయంలో స్వేచ్ఛ ఉంటుంది. స్వయం పాలనలో శ్వాసిస్తాం, ఇతరుల పాలనలో యాచిస్తూ ఉన్నాం. నిజాం నవాబు కాలంలో ఇక్కడ గొలుసు చెరువులు ఉండేవి. కావాలని వాటిని నాశనం చేసారు. తెలంగాణ వస్తే ఈ చెరువులను పునరుద్ధరించాలి అని పలు సమావేశాల్లో చెప్పారు.2001 ఏప్రిల్ 27న టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటయ్యాక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సరి అయిన నాయకుడిగా కేసీఆర్‌ను గుర్తించి, పార్టీలకి అతీతంగా ముందుకు వెళ్ళాలని కోరిన వ్యక్తి జయశంకర్ సార్ మాత్రమే. 2009 నవంబరు 29న కేసీఆర్ ఆమరణ దీక్ష, 2009 డిసెంబర్ 4న శ్రీకాంతాచారి ఆత్మాహుతి ఈ ప్రాంత ప్రజలను కలచి వేసింది. ఉద్యమం వైపు పరుగులు పెట్టించింది. 2009 డిసెంబరు 23న శాసనసభ తీర్మానం ద్వారా రాష్ట్ర ప్రక్రియ ప్రారంభిస్తామన్న చిదంబరం ప్రకటనతో తెలంగాణలో ఆందోళనలు ప్రారంభం అయ్యాయి. ఆ ప్రకటనతో జయశంకర్ సార్ తీవ్ర స్థాయిలో మనస్తాపం చెందారు. పల్లె, పట్టణాలను ఉద్యమం వైపు మళ్లించి సామాజిక రాజీనామాలు, ఛలో అసెంబ్లీ ఉద్యమ కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా నిలిచారు. తెలంగాణ మేధావులతో చర్చించి, కవులు, కళాకారులు, రచయితలు, ఉపాధ్యాయ, ఉద్యోగులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల ప్రతినిధులు, అన్ని కుల సంఘాలను ఏకం చేసి ఉద్యమాన్ని ముందుకి తీసుకుపోయారు. 'పుట్టుక నీది, చావు నీది, బ్రతుకు అంతా దేశానిది' అని చెప్పిన కాళోజీ మాటను నిజం చేసి, 'బతుకు అంతా తెలంగాణది' అని చెప్పారు. 'తెలంగాణ రాష్ట్రం రావాలి, అప్పుడే నేను మరణిస్తా' అని చెప్పిన త్యాగశీలి వీరు. అమరుల త్యాగాలు, బలిదానాలు, ఉద్యమ భావాలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం జూన్ 2, 2014 నుంచి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకోవాలని 2014 మార్చి 4న ప్రకటించింది. తర్వాత భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది.రాష్ట్రాన్ని చూడకుండానే జయశంకర్ సార్ గొంతు క్యాన్సర్‌తో బాధపడుతూ 2011 జూన్ 21న కన్నుమూశారు. తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ సార్ సేవలను గుర్తించి ఆయన పేరు మీద అగ్రికల్చరల్ యూనివర్సిటీ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు చేసింది. విద్యారంగంలో ప్రతి ఏటా జూన్‌లో జరిగే బడి పండుగకు 'జయశంకర్ బడిబాట' అని నామకరణం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పేరు పెట్టడం అభినందనీయం. ఆగస్టు 6న రాష్ట్ర వ్యాప్తంగా వారి జయంతి నిర్వహించుకోవడం మనందరి బాధ్యత. వారి కాంస్య విగ్రహాలని అన్ని జిల్లాల్లో, మండలాల్లో ఏర్పాటు చేయాలి.

## మరో హామీ నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేశ్

**మొదటిపేజీ తరువాయి** – కల్పించాలని ాను వీన్నో ఏళ్లుగా ్రపజ్వాపతినిధులు ్దుకున్నప్పటికీ ఫలితం ్ద;కుండా దీయింది. ఈ ్రకజుర్ధో, జుజుగళ్కం దాదజ్వాత్తో ఖాగంగా నాా ్దోకేశ్ కుర్నూలు జుచ్చిాపుడు, చీప్పట్చ టీడీపీ నిజ్పాజకజర్గ ఇన్‌చార్జి టీజీ ఖాత్ ఆధ్వర్యర్ధో ఈ గూద్పంకొట్టాలాఖలు ఆజీయు కలిశి తజు గోదు్ప్లళ్ళఖోఖకున్నాాారి ఋజుణ్యు ఖాజుదాంగా వ్పిన్ద్దోకేశ్, కూటమి ్రపఖుత్వం చీదికాహర్డోక్చ హాగాన్ారిక్చ శ్ధశ్వత పట్టాలు ఇప్పిఖాఖుని పమీ ఇచ్చాు. ఆ ఇచ్చిా జుాటకు కట్టుబడి, ్రపఖుత్వం ఏప్పడిా తార్వాత చర్యాలు చ్పట్టాు. దీని ఫలితంగా, 2025 జుజుర్ధో జో న్పం.30ు జారీ చ్ణి, కోట్ల సూడాజిల విల్పా వీకూా ్రపఖుత్వ ఖాన్ని ఈ పేదలకు కేటాయించాు.నాాష్ట జుర్వతి టీజీ ఖాత్ ఖ్వజింగా లబ్ధిదాలకు శ్ధశ్వత ఇళ్ళ పట్టాలాు పంపిణీ చ్శ్దాు. దీంతో నాలుగు దశ్ధఖ్దాల ాారి వీదుచూపులు ఫలించాజిని, ఇచ్చిా జుాట ్రపకాాం తజుకు న్యాజం జరిగిందని లబ్ధిదాలు ఆాందం జ్యకఖిం చ్శ్దాు. దాదజ్వాత్తో ఇచ్చిాక పమీని చీజులు చ్జిడం ద్వాా ్రపఖుత్వం పేదల పక్షాు నిలిచిందని ఖ్ధానిక నాజుకులు త్పలిదాు.

## వాట్సాప్ లో 'సేఫ్టీ ఓవర్ వ్యూ'




**మొదటిపేజీ తరువాయి** –ప్రైవసీని దృష్టిలో ఉంచుకుని వాట్సప్ ఓ కీలకమైన కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. మోసపూరిత గ్రూపుల నుంచి వినియోగదారులను రక్షించడమే ఈ ఫీచర్ ముఖ్య ఉద్దేశం.'సేఫ్టీ ఓవర్‌వ్యూ' పేరుతో పరిచయం చేసిన ఈ ఫీచర్, తెలియని గ్రూపుల విషయంలో పూర్తి నియంత్రణను వినియోగదారుడి చేతికే అందిస్తుంది. ఇకపై ఎవరైనా మిమ్మల్ని ఓ కొత్త గ్రూప్‌లో యాడ్ చేస్తే, వెంటనే ఆ గ్రూప్ పూర్తి వివరాలు మీకు కనిపిస్తాయి. ఆ గ్రూప్‌ను ఎవరు సృష్టించారు, మిమ్మల్ని ఎవరు చేర్చారు, అందులో ఎంతమంది సభ్యులున్నారు, ఎప్పుడు క్రియేట్ చేశారు వంటి కీలక సమాచారాన్ని మీరు ముందే తెలుసుకోవచ్చు. అవసరమైతే, ఆ గ్రూప్‌లో గతంలో జరిగిన చాటింగ్‌ను కూడా చూసే అవకాశం ఉంటుంది.ఈ వివరాలను పరిశీలించిన తర్వాత, ఆ గ్రూప్‌లో చేరాలా వద్దా అనే నిర్ణయం పూర్తిగా మీదే. ఒకవేళ గ్రూప్ నమ్మదగినది కాదనిపిస్తే, అందులోని మెసేజ్‌లను చూడకుండానే సులభంగా ఎగ్జిట్ కావచ్చు. గ్రూప్‌లో కొనసాగాలనుకుంటే, చెక్‌మార్క్‌పై క్లిక్ చేస్తే సరిపోతుంది. మీరు నిర్ణయం తీసుకునేంత వరకు ఆ గ్రూప్ నోటిఫికేషన్లు కూడా మ్యూట్‌లో ఉంటాయి. ముఖ్యంగా స్టాక్ మార్కెట్ టిప్స్, క్రిప్టో పెట్టుబడుల పేరుతో జరిగే ఆన్‌లైన్ మోసాలకు అడ్డుకట్ట వేయడంలో ఈ ఫీచర్ ఎంతగానో ఉపయోగపడుతుందని వాట్సప్ భావిస్తోంది.ఇదిలా ఉండగా, స్కామ్‌లను అరికట్టే చర్యల్లో భాగంగా వాట్సప్ ఇప్పటికే సుమారు 68 లక్షల ఫేక్ ఖాతాలను నిషేధించినట్లు తెలిపింది. దీంతో పాటు, త్వరలోనే మరో కొత్త భద్రతా ఫీచర్‌ను కూడా తీసుకురానుంది. దీని ద్వారా మీ కాంటాక్ట్ లిస్టులో లేని నంబర్ నుంచి మెసేజ్ వచ్చినప్పుడు, ఆ వ్యక్తికి సంబంధించిన అదనపు వివరాలతో కూడిన హెచ్చరిక కనిపిస్తుంది. ఇది మోసాల బారిన పడకుండా వినియోగదారులను మరింత అప్రమత్తం చేస్తుందని టెక్ నిపుణులు చెబుతున్నారు.

# మహిళలకు ఉచిత ప్రయాణం మార్గదర్శకాలు

**మొదటిపేజీ తరువాయి** – ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర భవిష్యత్ దిశను నిర్దేశించే పలు కీలక నిర్ణయాలకు వేదికైంది. ఎన్నికల హామీల అమలుతో పాటు, పారిశ్రామిక, ఐటీ రంగాల అభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం లక్ష్యంగా మంత్రివర్గం అనేక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. వీటిలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే 'స్త్రీ శక్తి' పథకం, ఐటీ కంపెనీలను ఆకర్షించేందుకు ఉద్దేశించిన 'లిఫ్ట్' పాలసీ అత్యంత ముఖ్యమైనవిగా నిలిచాయి. ఈ వివరాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు.

**మహిళల కోసం 'స్త్రీ శక్తి'.. ఇక బస్సు ప్రయాణం ఉచితం**

రాష్ట్రంలోని మహిళలకు ప్రభుత్వం శుభవార్త అందించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'స్త్రీ శక్తి' పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఏపీఎస్ఆర్టీసీకి చెందిన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. రాష్ట్రంలోని మొత్తం 11,449 బస్సుల్లో 8,456 బస్సుల్లో ఈ పథకం అమలు కానుంది. దీనివల్ల ఏటా సుమారు 1.42 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందుతారని, ప్రభుత్వంపై ఏటా రూ.1,942 కోట్ల ఆర్థిక భారం పడుతుందని అంచనా వేశారు. ఈ నిర్ణయంతో ప్రతి కుటుంబానికి నెలకు రూ.800 నుంచి రూ.1000 వరకు ఆదా అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**ఐటీ రంగానికి 'లిఫ్ట్'.. బడా కంపెనీలే లక్ష్యం**

రాష్ట్ర విభజన తర్వాత ఐటీ రంగంలో హైదరాబాద్‌ను కోల్పోవడంతో ఏర్పడిన లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఐటీ, ఐటీ ఆధారిత సేవలు (ఐటీఈఎస్), గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ)ను రాష్ట్రానికి ఆకర్షించే లక్ష్యంతో 'ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ టెక్ హబ్స్' (లిఫ్ట్) పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పాలసీ కింద ఫార్చ్యూన్ 500, ఫోర్బ్స్ గ్లోబల్ 2000 వంటి జాబితాలలో స్థానం పొందిన బడా కంపెనీలకు పరిశ్రమల స్థాపన కోసం తక్కువ ధరకు భూములను కేటాయిస్తారు. విశాఖ, అమరావతి, తిరుపతి వంటి నగరాల్లో ఐటీకి అనువైన వాతావరణం కల్పించనున్నారు. అయితే, భూమి పొందిన కంపెనీలు కఠిన నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. ఐటీ కంపెనీ అయితే కనీసం 3,000 ఉద్యోగాలు, జీసీసీ అయితే 2,000 ఉద్యోగాలు కల్పించాలి. ప్రతి ఎకరాకు కనీసం 500 మందికి ఉపాధి అవకాశాలు ఇవ్వాలనే షరతు విధించారు.

**కొత్త బార్ పాలసీ.. లాటరీతో కేటాయింపులు**

ఆగస్టు 31తో ముగియనున్న ప్రస్తుత బార్ పాలసీ స్థానంలో 2025-28 సంవత్సరాలకు నూతన బార్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. కార్టెల్ వ్యవస్థను నిరోధించేందుకు, పారదర్శకత పెంచేందుకు ఈసారి బార్లను లాటరీ పద్ధతిలో కేటాయించాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 840 బార్లకు లైసెన్సులు జారీ చేయనున్నారు. గీత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారికి లైసెన్స్ ఫీజులో 50% రాయితీతో 10% రిజర్వేషన్ కల్పించారు. జనాభా ఆధారంగా మూడు కేటగిరీలుగా లైసెన్స్ ఫీజును నిర్ణయించారు. వ్యాపార సమయాన్ని ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు పొడిగించారు.

**మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్‌లు**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నివారించి, శాంతిభద్రతల సమస్యలను అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇచ్చింది. రూ.5 లక్షల లైసెన్స్ ఫీజుతో, 1000 చదరపు అడుగులకు మించకుండా ఈ పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసుకోవచ్చు. అయితే, ఈ రూమ్‌లలో వంటగదికి అనుమతి లేదని స్పష్టం చేశారు.

**సంక్షేమానికి పెద్దపీట.. ఇతర నిర్ణయాలు**

**చేనేత కార్మికులు:** చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, గృహాల్లోని పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించనున్నారు.

**నాయీ బ్రాహ్మణులు:** హెయిర్ కటింగ్ సెలూన్లకు అందిస్తున్న ఉచిత విద్యుత్ పరిమితిని నెలకు 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంచారు.

**పర్యాటకం:** రాష్ట్రంలోని 22 ఏపీటీడీసీ హోటళ్లను, రిసార్టులను ఆరు క్లస్టర్లుగా విభజించి, వాటి అభివృద్ధి, నిర్వహణ కోసం 33 సంవత్సరాల పాటు ప్రైవేట్ సంస్థలకు లీజుకు ఇవ్వాలని నిర్ణయించారు.

విద్య: గత ప్రభుత్వం విలీనం చేసిన 4,731 పాఠశాలల పునర్నిర్మాణం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణకు సంబంధించిన జీవోలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**పరిశ్రమలు:** రాష్ట్రంలో పారిశ్రామిక వాడల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కోసం ఏపీఐఐసీ ద్వారా రూ.7,500 కోట్ల రుణం సమీకరించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది.

**జర్నలిస్టులు:** జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల మంజూరు కోసం కొత్త, సరళమైన నిబంధనలతో కూడిన 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2025'ను ఆమోదించారు.

**భద్రత:** సీపీఐ (మావోయిస్టు) పార్టీ, దాని అనుబంధ సంస్థలపై ఉన్న నిషేధాన్ని మరో ఏడాది పాటు పొడిగించాలని కేబినెట్ నిర్ణయించింది.

# రూ.900 కోట్లతో రాజధాని గ్రామాల్లో అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి** –

రాజధాని గ్రామాల్లో రూ.900 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తామని, ఆగస్టు ఆఖరుకు డీపీఆర్ సిద్ధం అవుతుందని, త్వరలో టెండర్లు పిలిచి రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, తదితర పనులు ప్రారంభిస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని రైతు ఐకాస ప్రతినిధులతో మంత్రి, కమిషనర్ కన్నబాబు భేటీ అయ్యారు. ఆ క్రమంలో రైతులు పలు సమస్యలను మంత్రికి వివరించారు.అమరావతి రైతుల విన్నపాలు : అమరావతికి చట్టబద్ధత తెచ్చేలా పార్లమెంటులో చట్టం చేసేలా చొరవ చూపాలని రైతులు మంత్రిని కోరారు. దీనికి ఆయన స్పందిస్తూ, వీలైతే ఈ సమావేశాల్లో జరిగేలా చూస్తామనీ, లేదంటే తర్వాత సమావేశాల్లోనైనా అయ్యేలా బాధ్యత తీసుకుంటామన్నారు.

**అవినీతి అధికారులపై ఫిర్యాదు – చర్యలకు మంత్రి సిఫార్సు**

రైతులు గ్రామకంఠం, పూలింగ్‌కు ఇవ్వని భూముల్లో వచ్చిన ప్లాట్ల సమస్యలు పరిష్కరించాలని కోరగా వాటిని వెంటనే చక్కదిద్దుతామని మంత్రి చెప్పారు.సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న మూడు రాజధానుల పిటిషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని రైతులు సూచించారు. ఆ విషయంలో న్యాయ సలహా మేరకు సాగుతామని మంత్రి బదులిచ్చారు.అర్హులకు ఇంకా కౌలు సరిగా జమ కావడం లేదని రైతులు తెలపగా, నెలలోగా ఆ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి వారికి చెప్పారు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిర్వాకంతో టిడ్కో ఇళ్లు పూర్తి కాకుండా ఈఎంఐ (%జువీ×%) లు కట్టాల్సి వస్తోందని రైతులు వాపోయారు.జరీబు, మెట్ట భూముల ప్లాట్ల కేటాయింపులో తేడాలు సవరిస్తామనీ, హెచ్‌టీ లైన్లను భూగర్భంలోకి మార్చేందుకు రూ.1,200 కోట్లతో పనులు జరుగుతున్నాయని మంత్రి వివరించారు.మరో నెలలో మళ్లీ సమావేశమై మిగిలిన పెండింగ్ సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తామన్నారు.అటు సేద్యం లేదు-ఇటు చేతిలో డబ్బుల్లేవు - రుణాలు అందక రాజధాని రైతుల ఇక్కట్లుమా ప్లాట్లలో వాటాలు అడుగుతున్నారు : సీఆర్డీఏలో కొందరు అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని రైతులు మంత్రికి ఫిర్యాదు చేశారు. బాగా ఇబ్బంది పెడుతున్నారని, తమ ప్లాట్లలో వాటాలు అడుగుతున్నారని రైతులు వాపోయారు. తమ భూములను రాజధాని నిర్మాణానికి ఇస్తే సీఆర్డీఏ ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలోనూ వాటాలు అడిగితే ఎలా అని, ఇది మరీ దారుణం అని మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఆ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కమిషనర్ కన్నబాబును మంత్రి ఆదేశించారు. వారిని బదిలీ చేయాలని కోరారు.మై బ్రిక్ మై అమరావతి : అమరావతి నిర్మాణంలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేసి, వారిలో రాజధాని నాది అనే భావన కలిగించేందుకే విరాళాలను సేకరిస్తున్నామనీ, ఇందులో ఎలాంటి బలవంతం లేదని మంత్రి నారాయణ తెలిపారు. రైతులతో సమావేశం తర్వాత మీడియాతో మాట్లాడుతూ, ఇదే ఉద్దేశంతో గతంలోనూ 'మై బ్రిక్ మై అమరావతి' పేరుతో విరాళాలను సేకరించామన్నారు. అమరావతికి అప్పు పుట్టక విరాళాలు సేకరిస్తున్నామనే దుష్ప్రచారం తగదన్నారు.

# ఉత్తరకాశీ వరదల్లో బురద, శిథిలాల కింద 70 మంది!

**మొదటిపేజీ తరువాయి** –

మరోవైపు తిరుపతి పర్యటన రద్దు చేసుకుని డెహ్రాడూన్ చేరుకున్న సీఎం పుష్కర్ సింగ్ ధామి ధరాలీలో పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. యుద్ధ ప్రాతిపదికన సహాయ, రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పౌరుల ప్రాణాలను కాపాడటానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ధామి సూచించారు. మేఘ విస్ఫోటం కారణంగా ధరాలీలో జరిగిన భారీ నష్టం అత్యంత విషాదకరమైందని, బాధాకరమైందని అన్నారు. సైన్యం, బృందాలకు జిల్లా యంత్రాంగం సహాయక సహకారాలు అందిస్తున్నట్లు సీఎం తెలిపారు. బాధితులకు ఆహారం, వసతి, మందులు వెంటనే అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందుకోసం ధరాలీ, హర్షిల్ ప్రాంతాల్లోని హోటళ్లు, హోంస్టేలను మొదలైన వాటిని ఉపయోగించుకోవాలన్నారు.

**బాధితులకు ఆహారం, వసతి, మందులు**

రక్షణ చర్యలను వేగవంతం చేయడానికి సైన్యం నుంచి అదనపు హెలికాప్టర్లను కోరినట్లు సీఎం చెప్పారు. ప్రతి పౌరుడి ప్రాణం ప్రభుత్వానికి విలువైందని వారిని కాపాడటంపైన ఎక్కువగా దృష్టి సారించాలని అధికారులకు చెప్పారు. ధరాలీ, హర్షిల్‌లోని అన్ని విద్యాసంస్థలను మూసివేశామని అత్యవసర సేవలు మాత్రమే పనిచేస్తున్నట్లు ధామి వెల్లడించారు. ప్రభావిత ప్రాంతంలో దెబ్బతిన్న కమ్యూనికేషన్ మార్గాలను పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిరాశ్రయులైన వారు బస చేయడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పడకలు, దుప్పట్లు, బట్టలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆహార ప్యాకెట్లను విమానం ద్వారా అందించాలన్నారు. డెహ్రాడూన్‌లోని ఉత్తరాఖండ్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ కేంద్రం నుంచి అధికారులు, నిరంతరం స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతూ అవసరమైన సహాయం అందించేలా చూస్తున్నారు.మరోవైపు ఆకస్మిక వరదలపై స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సహాయక చర్యల్లో ఎటువంటి లోపం లేకుండా చూడాలని సీఎం ధామికి ఫోన్‌లో సూచించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ధామితో మాట్లాడారు. ఏడు సహాయక బృందాలను పంపుతున్నట్లు తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ధరాలీలో సంభవించిన విధ్వంసం కారణంగా అనేక మంది మరణించడం చాలా విచారకరమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన రాహుల్, సహాయ చర్యలను వేగవంతం చేయాలని ఉత్తరాఖండ్ సర్కార్‌ను కోరారు.

# మోదీ చైనా పర్యటన ఖరారు

**మొదటిపేజీ తరువాయి** –పాల్గొంటారు. అక్కడి నుంచి మోదీ చైనాకు వెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి. అయితే జూన్‌లో చైనాలోని కింగ్‌డావోలో జరిగిన రక్షణ మంత్రుల సమావేశంలో భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఆ సమయంలో పాకిస్థాన్, చైనాకు గట్టి షాకిచ్చారు.ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేందుకు సీమాంతర ఉగ్రవాదాన్ని కొన్నిదేశాలు ప్రభుత్వ విధానంగా మార్చుకున్నాయని పాక్ పేరు ఎత్తకుండా చురకలు వేశారు. శాంతి, భద్రత, అవిశ్వాసం అనే అతిపెద్ద సవాళ్లను ఎదుర్కొంటున్నామని తెలిపారు. రాడికలిజం, తీవ్రవాదం, ఉగ్రవాదం పెరగటమే సమస్యలకు మూల కారణమన్నారు. ఉగ్రవాద గ్రూపుల చేతుల్లో విధ్వంసాలకు కారణమయ్యే ఆయుధాలు ఉండకూడదని చెప్పారు. సవాళ్లను ఎదుర్కోడానికి నిర్ణయాత్మకమైన చర్య అవసరమని తెలిపారు.ఉగ్రవాదం ముప్పును ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్న దేశాలను విమర్శించడానికి ఎస్?సీఓ వెనుకాడకూడదనిరాజ్?నాథ్? సింగ్ పేర్కొన్నారు. సదస్సు తర్వాత విడుదల చేయాల్సిన సంయుక్త ప్రకటనలో పహల్గాం ప్రస్తావన లేకపోవటంతో దానిపై సంతకం చేసేందుకు నిరాకరించారు. దీంతో సంయుక్త ప్రకటనను ఎస్?సీఓ ఏకంగా రద్దు చేయాల్సి వచ్చింది. ఇప్పుడు ఎస్?సీఓ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు మోదీ 2019 తర్వాత తొలిసారి చైనా వెళ్లనున్నారు.

## కాంగ్రెస్ ధర్నా బీసీల కోసం కాదు... ముస్లింల కోసం



**మొదటిపేజీ తరువాయి** -10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర కాంగ్రెస్ చేస్తోందని సంజయ్ మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే బిల్లుకు తాము మద్దతి స్తామని. లేకపోతే బిల్లును అడ్డుకుం టామని చెప్పారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎప్పుడైనా బీసీని ప్రధాని చేసిందా? అని ప్రశ్నించారు. ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని అడిగారు. కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుంచి తప్పుకోవాలని కాంగ్రెస్ చూస్తోందని విమర్శించారు. బెంగాల్, బీహార్, యూపీ తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగు అవుతుందని జోస్యం చెప్పారు.

## రాహుల్ ను ప్రధాని చేసుకుని...

## బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటాం



**మొదటిపేజీ తరువాయి** –చేశామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా తెలంగాణలో కులగణన జరిగిందని అన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన జరగాలని భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న బీసీ ధర్నాలో ప్రసంగిస్తూ రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్నాయని రేవంత్ అన్నారు. రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు ఆమె అపాయింట్‌మెంట్ కోరామని... అయితే, రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరకలేదని చెప్పారు. తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై ప్రధాని మోదీ ఒత్తిడి తెచ్చారనేది తమ అనుమానమని అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. రిజర్వేషన్ బిల్లుకు మోదీ మద్దతు ఇవ్వకపోతే... మోదీని గద్దె దించి, రాహుల్ ను ప్రధాని చేసుకుని... బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటామని అన్నారు.

## ఢిల్లీ డ్రామా అట్టర్ ఫ్లాప్



**మొదటిపేజీ తరువాయి** – బీసీలకు 42శాతం కోటా పేరిట రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లి చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదు, మాకు బీసీ కన్న బిహారే ముఖ్యమని ఖర్గే రాలేదని విమర్శించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని ఎద్దేవా చేశారు."మేం గుజరాత్ లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం" అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ "ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం అని ట్వీట్ చేశారన్నారు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల దోరణి చూస్తేనే అర్థమవుతోందని పేర్కొన్నారు.

# ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించిన మండల విద్యాధికారి

మండల విద్యాధికారి నిజాముద్దీన్ కాంప్లెక్స్ జిహెచ్ఎం గణేష్ సింగ్.





**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గుడబల్లూర్ పాఠశాల ఆవరణలో గల అంగన్వాడి సెంటర్లో ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించడం జరిగినది అని కావున గుడెబల్లూర్ గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాలుగు సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రీ ప్రైమరీ లో చేర్చగలరని కోరుతున్నాము అని వారు తెలిపారు కార్యక్రమంలో ఇట్టి ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవంలో మండల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నర్సమ్మ అలాగే పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్యామల ఉపాధ్యాయులు సుష్మ కళ్యాణి రిషిక శోభ డిండిప్ప సి ఆర్ పి అమిన్ రెడ్డి ఏపీవో బస్వరాజ్ అంగన్వాడీ టీచర్స్ కమలమ్మ హనుమంతమ్మ తదితరులు పాల్గొన్నారుద

# ప్రొఫెసర్ జయశంకర్ గారి ఆశయాలను నిజం చేయాలి

జయశంకర్ సర్ స్ఫూర్తి కొనసాగించాలి.

అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి బీఆర్ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు శుభాకాంక్షలు.



**అక్షర విజేత, తాండూరు :** ప్రొఫెసర్ జయశంకర్ ఆశయా లను నిజం చేస్తూ, వారి స్ఫూర్తిని కొనసా గించడమే వారికి మనమందించే ఘనని వాళి,తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడు, నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్ట కార్యాచరణ అనే సైద్ధాంతిక నిబద్ధతతో రాష్ట్ర సాధనోద్యమభావజాలాన్నీ. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో వారితో తనకున్న వ్యక్తిగతఅనుబంధాన్ని, ఉద్యమ సంబంధాన్ని దత్తాత్రేయ రావు సమరించుకున్నారు ,ఉద్యమకాలంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులకు అనుకూలంగా ప్రజలను ఉద్యమదిశగాచైతన్యం చేసేలా, రాష్ట్ర సాధనకోసం అనుసరించాల్సిన వ్యూహాలను,ఎత్తుగడలను అమలు చేసేలా, తానుప్రారంభించిన మలి దశ ఉద్యమంలోప్రొఫెసర్ జయశంకర్ అందించిన స్ఫూర్తిమరువలేనిదని పేర్కొన్నారు. తాను చేపట్టిన ఉద్యమ కార్యాచరణకు అనుగుణమైన దిశగా వారిచ్చిన సలహాలు సూచనలు, ఉద్యమ రథ సారధిగా తనకుకొండంత ధైర్యాన్ని అందించాయనిఉద్యమ కార్యాచరణలో ప్రొఫెసర్ జయశంకర్ కన్న కలలను నిజంచేసే దిశగా తన కృషి కొనసాగిందని గుర్తుచేశారు.రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, పదేండ్ల ప్రగతి పాలనను తన ఆశయాలకు అనుగుణంగా సాగించి, దేశా నికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలి పామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థల చైర్మన్ రాజు గౌడ్ మరియు పట్టణ సెక్రెటరీ సలీం, బీ ఆర్ ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు, వినోద్ కుమార్, మరియు మాజీ కౌన్సిలర్ సిద్దు , ఎర్రం శ్రీధర్, కర్ణాకర్, ఇర్షాద్, ఇంతియాజ్ బాబా,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి భయపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఓటమి భయంతో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి గాలయ్య



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిది :** స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం భయపడుతుందని బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బి గాలయ్య అన్నారు. బుధవారం బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బి గాలయ్య అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించలేదని, ఓటమి భయంతో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీ భయపడుతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీ ఓటమి తప్పదని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిర్వహించలేని దీనస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6గ్యారంటీలు,420 హామీలు మర్చిపోయిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హత లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామాలలో తిరిగి ఓట్లు అడిగే అర్హత లేదని ఆయన అన్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి

జయంతి వేడుకలో కలెక్టర్







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేద్దామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని కంఠెశ్వర్ చౌరస్తా వద్ద గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సహాయ అధికారి నర్సయ్య, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య జయశంకర్ జయంతిని అధికారికంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. తెలంగాణ సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన కృషిని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సుదాం లక్ష్మి, బుస్స ఆంజనేయులు, బుస్సాపూర్ శంకర్, బీ.సీ విద్యార్థి సంఘం నాయకుడు శ్రీనివాస్, ఎం.రాజేశ్వర్, హన్మాండ్లు, చారి తదితరులు పాల్గొన్నారు.

# తొలి దశ ఉద్యమకారునికి ఘన నివాళులు

తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు ఆచార్య జయశంకర్..

తెలంగాణ తలెత్తి నిలవాలంటే ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు నెరవేరాలి..

టేక్మాల్ లో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు..





**టేక్మాల్ (మెదక్) అక్షర విజేత:-** ఆచార్య జయశంకర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులు తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయులు, తెలంగాణ ఉద్యమ మార్గదర్శకులు, స్వరాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించిన ఉద్యమకారులు, నేటితరం ప్రజానీకానికి ఆదర్శప్రాయులు ఆచార్య జయశంకర్ వి గ్రహానికి పూలమాలలు వేసి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప అకొనియాడారు. ఆచార్య జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల కేంద్రం చౌరస్తా లో పలు పార్టీల నాయకులు విద్యార్థులు కళాశాల ఆధ్యాపకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని, నిధులు, నీళ్లు , నియమకాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించిన ఆచార్య జయశంకర్ సార్ ఎలాగైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవాలనే దృఢ నిశ్చయంతో తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకులు అయ్యారని గుర్తు చేశారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా మాజీ సీఎం కేసీఆర్ తో పాటు లక్షలాదిమంది తెలంగాణ ఉద్యమకారులు, మేధావులతో కలిసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడపడంలో ఆయన పోషించిన పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. తెలంగాణ తలెత్తి నిలవాలంటే ఆచార్య జయశంకర్ సార్ ఆశయాలు నెరవేరాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ తొలి ఉద్యమ సమయంలో నాటి నుంచి స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన పోరాటపటిమ నేటితరం నాయకులకు, ప్రజానీకానికి ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, ముల్కీ నాన్ ముల్కీ అనే నినాదాలతో మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర లక్షలాదిమంది తెలంగాణ ప్రజలను జాగృతం చేసిందని చెప్పారు. మహా మేధావి అయిన ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు ఘన నివాళులర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, జిల్లా యువత కార్యదర్శి నాయకోటీ భాస్కర్,మాజీ ఎంపిటిసిలు కమ్మరి సిద్దయ్య,సురేందర్ రెడ్డి మాజీ మండల కోఫ్షన్ మజ్జార్.మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, నాయకులు సుబేధర్ సురేష్,మహేందర్ డా.సాయి,ఎల్లుపేట రాజు, బొబ్బిలి సుధాకర్, యాదయ్య, విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టేక్మాల్ లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని బిజెపి ర్యాలీ

తహసీల్దార్,జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేత





**అక్షరవిజేత,టేక్మాల్ :** మండల కేంద్రమైన టేక్మాల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలనే దీర్ఘకాల డిమాండ్‌ను నెరవేర్చాలని కోరుతూ బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈరోజు భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ముగిసింది ర్యాలీ అనంతరం బిజెపి నాయకులు తహసీల్దార్ జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టేక్మాల్ మండలంలో ఉన్నత విద్య కోసం సరైన వసతులు లేకపోవడంతో ఇక్కడి విద్యార్థులు ముఖ్యంగా బాలికలు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది వారికి ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను కలిగిస్తోందని చాలామంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. టేక్మాల్ లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకుని, రానున్న విద్యా సంవత్సరం నుంచే టేక్మాల్‌లో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సిద్దిరాములు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపెట్ రాజు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు నవీన్, ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, జనరల్ సెక్రటరీ సేనాపతి, సెక్రటరీ బాలరాజ్ గౌడ్, మండల నాయకులు అశోక్, వడ్డె రాములు, టేక్మాల్ పట్టణ అధ్యక్షులు మంగలి వెంకట్, బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, లింగం, వీరేశం, సురేందర్, నాగరాజు, లక్ష్మీనారాయణ, నరేంద్రరెడ్డి, రమేష్, శ్రీకాంత్, సుదర్శన్, పండరి, కొమురయ్య,సామెల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# వేల్పూర్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు









ఎంపీడీఓ, తహసీల్ కార్యాలయాల సందర్శన

భూభారతి దరఖాస్తులపై రెవెన్యూ అధికారులతో సమీక్ష

పీ.హెచ్.సీ, జెడ్పీ హైస్కూల్, ఎరువుల గోడౌన్ తనిఖీ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వేల్పూర్ మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సహకార సంఘం ఎరువుల గోడౌన్ లను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థుల హాజరును ఫేస్ రికగ్నేషన్ విధానం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా చేపడుతున్నారా లేదా అని పరిశీలించారు. సాంకేతిక ఇబ్బంది కారణంగా కొంతమంది విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు నమోదు కావడం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజన్న తెలుపగా, కలెక్టర్ అప్పటికప్పుడు తన సమక్షంలోనే ఎఫ్.ఆర్.ఎస్ పద్ధతిన విద్యార్థుల హాజరును ఆన్లైన్ లో నమోదు చేయించారు. నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపు హాజరు విధానం సంపూర్ణంగా అమలు అయ్యేలా చూడాలని, క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తలెత్తితే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకువెళ్లాలని సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్న తీరును గమనించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వంట గది, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఉడకబెట్టిన కోడి గుడ్డును అందించాలని ఆదేశించారు. విద్యార్థులు అందరూ తరగతులకు ప్రతిరోజూ హాజరయ్యేలా చూడాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్ వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను, అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. కాన్పులు చేసేందుకు వీలుగా అన్ని వసతులు అందుబాటులో ఉన్నందున గర్భిణీలు స్థానికంగానే సుఖ ప్రసవాలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీణకు సూచించారు. జాతీయ నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ, వ్యాక్సినేషన్, గర్భిణీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షల నిర్వహణ తదితర కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా చూడాలని అన్నారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు వంటివి చోటుచేసుకోకుండా గట్టి నిఘా ఉంచాలని, ఏదైనా స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని, అలాంటి కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కాగా, పీ.హెచ్.సీలలో బేబీ వార్మర్లు పని చేయడం లేదని తెలుసుకున్న కలెక్టర్, టీ.జీ.ఎం.ఎస్.ఐ.డీ.సీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫోన్ చేసి, వెంటనే అన్ని పీ.హెచ్.సిలలో బేబీ వార్మర్లకు మరమ్మతులు చేయించాలని, అవసరమైన చోట కొత్తవి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును రైతులకు కనిపించే విధంగా ప్రదర్శించాలని, పూర్తి స్థాయిలో అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఎక్కడ కూడా ఎరువుల పంపిణీ సమయంలో టోకెన్ పద్ధతి, క్యూ విధానాలను అమలు చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అక్కడి నుండి ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీడీఓ బాలకిషన్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నారా అని ఆరా తీసిన కలెక్టర్, ఆన్లైన్ వివరాలను పరిశీలించారు. ప్రజా పాలన సేవా కేంద్రం కొనసాగుతున్నట్లు ప్రజలకు తెలిసేలా ఫ్లెక్సిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతి గురించి పంచాయతి కార్యదర్శి వినోద్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ర్యవేక్షణ జరపాలని సూచించారు.

# ఘనంగా ప్రొఫెసర్ యశంకర్ 91వ జయంతి వేడుకలు

తెలంగాణ ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి

విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షురాలు కంకణాల మహేశ్వరి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని విశ్వబ్రాహ్మణ సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు కంకణాల మహేశ్వరి అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ భాషలలో మంచి ప్రావీణ్యం ఉన్న వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని, తెలంగాణ ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త అని, వారి ఉద్యమ స్ఫూర్తిని సేవలను కొనియాడారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ మనకు సిద్ధించిందని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పురుషోత్తం చారి, కంకణాల ప్రకాష్ చారి, వేణు చారి, శ్రీనివాస్ చారి, వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

మోరంగపల్లి గ్రామంలో జోరుగా సాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు

మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులి గారి బాబు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ, మోరంగపల్లి గ్రామానికి మొత్తం 39 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, 2 2ఇండ్లకు ప్రోసిడింగ్ అందజేశామని కొన్ని ఇండ్లు బేస్మెంట్ లెవెల్ వరకు వచ్చేయని అన్నారు. కొన్ని ఇండ్లకు లెంత్ బీమ్ వరకు వచ్చాయని, కొన్ని ఇండ్లకు ముగ్గులు వేశారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నార ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు. ఇండ్ల నిర్మాణాలు బేస్మిట్ లెవెల్ వరకు వచ్చాయని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో పాటు, ప్రజా సంక్షేమం కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వికారాబాద్ నియోజకవర్గ మరింత అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. స్పీకర్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.

# సీసీ కెమెరాల నిఘా నీడలో బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మక్త మాసాన్ పల్లి

### సీసీ కెమెరాలు ప్రారంభించిన గజ్వేల్ ఏసిపి నర్సింలు





**అక్షర విజేత గజ్వేల్ :** సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు సహకరించాలని ఏసిపి నర్సింలు అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మక్త మాసన్ పల్లి గ్రామంలో శాంతం శ్రీకాంత్ తండ్రి కిష్టయ్య, అతని సహకారంతో గ్రామంలో 04 సీసీ కెమెరాలు ప్రధాన కూడళ్లలో ఎంట్రీ మరియు ఎగ్జిట్ ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం రోజు గజ్వేల్ ఏసిపి యం. నర్సింలు తొగుట సిఐ లతీఫ్ బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి దాత శ్రీకాంత్ గ్రామ పెద్దలతో కలసి ప్రారంభించారు. ఏసిపి నర్సింలు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన శ్రీకాంత్ ను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఏసిపి నర్సింలు మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న గ్రామాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు మరింత భద్రత మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పిస్తాయని తెలిపినారు. రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపినారు. సీసీ కెమెరాలు ఉండి పని చెయ్యని గ్రామాలలో సిసి కెమెరాలు లేని గ్రామాల్లో ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు సీసీ కెమెరాల ఏర్పాటుకు మరియు రిపేర్ చేయడానికి డివిజన్ పోలీసులకు సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**అక్షర విజేత: చిగురుమామిడి:** చిగురుమామిడి విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్ హాజరయ్యారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధి వైపు పయనించాలని ప్రతి మండల కేంద్రంలో జయశంకర్ విగ్రహ ఏర్పాటు చేయాలని పాఠ్యపుస్తకంలో ఆయన జీవిత గాథను ప్రచురించాలని కోరారు ఈ కార్యక్రమంలో చిగురుమామిడి విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, ఉపాధ్యక్షుడు అనువోజు బాలకృష్ణమాచారి, విశ్వకర్మ నాయకులు చొప్పదండి సుధాకర్, అనువోజు చిరంజీవి, ఇంద్రయ్య, గొల్లపెల్లి తిరుపతయ్య, కందుకూరి సత్యనారాయణ, శ్రీరామోజు రాములు, వడ్లూరి రాజయ్య, వడ్లూరి నరేష్, చొప్పదండి రాజయ్య, సాయి కృష్ణ, భరత్, బహుజన నాయకులు కూతాడి కొమురయ్య, నిలిగొండ కిషన్, పెనుకుల తిరుపతి, వేల్పుల సదానందం, మార్క రాజ్ కుమార్, మల్లం బాలయ్య, రాజయ్య, వెంకటరాజం, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు

# గణప సముద్రం సరస్సు నీటిమట్టాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు







### ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

**అక్షర విజేత,గణపురం:** గణపురం మండల కేంద్రంలో ని ఘనప సముద్రం నీటిమట్టాన్ని పరిశీలించి రామప్ప నుండి దేవాదుల నీటిని గణప సముద్రం సరస్సుకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కాకతీయులు నిర్మించిన గణప సముద్రం సరస్సు నీటి మట్టాన్ని బి ఆర్ఎస్ నాయకులతోకలిసిపరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్ లో సరైన వర్షాలు పడకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ప్రస్తుతం సరస్సులో కేవలం 15 అడుగుల నీరు మాత్రమే నిల్వ ఉందని ప్రతిరోజు మిషన్ భగీరథ పథకం ద్వారా నాలుగు మండలాలకు నీటిని తరలిస్తుండడంతో ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. ఈ వర్షాకాలం సీజన్లో ఇప్పటివరకు భారీ వర్షాలు పడకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అడపాదడప పడ్డ వర్షాలకు రైతులు నాట్లు వేసుకొని సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఉన్న నీటిమట్టం కనీసం 15 రోజులకు కూడా సరిపోయే పరిస్థితి లేదని ఇప్పటికే రైతాంగం వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి వరి నాట్లు వేసి నష్టపోయే పరిస్థితి కనిపిస్తుందన్నారు. రైతుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి దేవాదుల నీటిని రామప్ప సరస్సు నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా గణప సముద్రం సరస్సుకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భూపాలపల్లి మాజీ కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్పోలుసానిలక్ష్మీనరసింహారావు,బిఆర్ఎస్ మండలఅధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ మండల అశోక్ రెడ్డి,బి ఆర్ఎస్ సీనియర్ నాయకులుకసిరెడ్డివెంకటరమణారెడ్డి, బైరగాని కుమార్ స్వామి,కట్ల శంకరయ్య,గాజర్ల చింటూ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు ఎస్సై హరిత పలు సూచనలు



**అక్షర విజేత తల్లాడ:** వాహనదారులకు కల్లూరు ఎస్సై హరిత పలు సూచనలు చేశారు. ఇందులో భాగంగా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వాహనాలు నడిపేటప్పుడు ఇంటి దగ్గర ఉన్న కుటుంబాన్ని గుర్తు చేసుకుంటూ ప్రయాణం సాగించాలని తెలిపారు. అతివేగం వల్ల ప్రమాదం సంభవిస్తే హాస్పిటల్ లోని నెలలు తరబడి ఉండాల్సిన పరిస్థితి వస్తుంది. మిమ్మల్ని నమ్ముకొని ఉన్న కుటుంబ సభ్యుల పరిస్థితులు ఏమవుతాయో అర్థం చేసుకుంటూ సరైన పద్ధతిలో వాహనాలు నడపాలని సూచించారు. అతివేగం చాలా ప్రమాదకరమని దానికి భార్య మూల్యం చెల్లించక తప్పదని, ఓవర్ టాక్ చేసే సమయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని, మద్యం సేవించి వాహనం నడపడం చట్టరిత్యాన్ని నేరమని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ పత్రాలు కచ్చితంగా ఉండేలా చూసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# నెంబర్ ప్లేట్,పత్రాలు లేని వాహనాలు సీజ్



**అక్షర విజేత తల్లాడ:** ఖమ్మం జిల్లా తల్లాడ పట్టణంలో బుధవారం తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ ఉన్నత అధికారుల ఆదేశంతో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెంబర్ ప్లేట్స్, హెల్మెట్, వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు లేని 51 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడుతూ నెంబర్ ప్లేట్స్ వాహన పత్రాలు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే కఠిన చర్యలు ఉంటాయని ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే అనేక తీవ్ర పరిణామాలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ వెంకటేష్, కానిస్టేబుల్ లక్ష్మణ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# నూతన అంగన్వాడి భవనానికి భూమి పూజ



**అక్షరవిజేత,టేక్మాల్ :** టేక్మాల్ మండల్ కాదులూర్ గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా గారి ఆదేశానుప్రకారం అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి పన్నెండు లక్షల (1,20,0000)రుపాయల తొ ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమం లో టేక్మాల్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ ,మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు దాన్నారం సత్యనారాయణ, పంచాయతీ రాజ్ శాఖ టేక్మాల్ ఏఈ గోపాల్, గ్రామ అధ్యక్షులు నాయికోటి లక్ష్మి నారాయణ,సీనియర్ నాయకులు దుర్గాగౌడ్,టేక్మాల్ అంజయ్య,యూత్ అధ్యక్షులు నాయికోటి హరిప్రసాద్,వేల్పుగొండ సాయిబాబు,నాయికోటి నర్సింలు,ఎరుకల శ్రీనివాస్,బక్క సిద్దు,నాదరి రమేష్,వేల్పుగొండ రామగౌడ్,మేడబోయిన కిషన్, బాటల నర్సింలు, అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ం

# నవవధువు వివాహానికి నగదు అందజేత

### మండల బీజేపీ అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో బుదవారం నవ వధువు సుష్మ వివాహానికి మండల బీజేపీ అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి బీజేపీ నాయకులు మైసిగారి బాలకృష్ణ వారి చేతుల మీదుగా 10000 రూపాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పెంబర్తి లక్ష్మీ భాష,దంపతులు, నర్సింలు, ప్రవీణ్ , చల్ల రాజు, ఎగౌండ,నందు,ప్రసాద్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## పొన్కల్ ఉన్నత పాఠశాలలో

# పిఆర్ టి యు సభ్యత్వ నమోదు....




**అక్షరవిజేత మామడ:** పి ఆర్ టి యు సభ్యత్వం లో భాగంగా పొన్కల్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమణా రావు ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైస అరవింద్ కుమార్ ,మండల బాధ్యులు కిషోర్,రాజన్న రాష్ట్ర బాధ్యులు పూర్ణచందర్, వెంకటేష్ ,సంతోష్, సాయన్న తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రమణారావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, బాధ్యతలను నిర్వర్తిస్తూ%ొ%హక్కుల కోసం పోరాడే సంఘం పి ఆర్ టి యు సంఘం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన పెండింగ్ డీఏ లను మంజూరు చేయాలని , పిఆర్సి ప్రకటించాలని, అలాగే ఈ మధ్య ఇచ్చిన హామీలను ఆగస్టు పదిహేను లోపు అమలు చేయనట్లయితే తదుపరి ఉద్యమ కార్యాచరణ చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బిజెపి మున్సిపాలిటీ నూతన కమిటీ ఎన్నిక





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** భారతీయ జనతా పార్టీ ముత్యాల మహేందర్ అధ్యక్షతన ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కమిటీ బుధవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో ప్రకటించడం జరిగది. ఈ కమిటీలో ప్రధాన కార్యదర్శిలుగా జెనిగా శ్రీనివాస్ యాదవ్, పంది మహేందర్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా ఆకుల సంతోష్ కుమార్, చెరుకూరి సురేష్, మైలరం శివ, వనం నరేష్ ముదిరాజ్, కార్యదర్శిలుగా సామ చంద్ర శేఖర్ రెడ్డి, వెన్నె అభిషేక్, యువ మోర్చా అధ్యక్షులుగా శశిధర్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులుగా బస్వపురం గోవర్ధన్, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా రజిత, ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా ఆకుల సాయి రామ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ముత్యాల భాస్కర్, నాయని సత్యనారాయణ, టేకుల రామ్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు జెక్క రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆడెపు రాఘవేంద్ర స్వామి, పార్టీ నాయకులు, యువ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మునురుకపు సంఘానికి ఎంపీ ల్యాండ్స్ నిధులు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల కేంద్రంలోని మునురుకపు సంఘానికి కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ ల్యాండ్స్ నుంచి 5 లక్షల రూ సంఘ భవనానికి కేటాయించారు. మండల బిజెపి అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో బుధవారం ప్రొసీడింగ్ లెటర్ మునురుకాపు సంఘ అధ్యక్షుడు ముద మల్లేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు,బొట్ల ప్రసాద్,బైరి విజయ్,గుండేటి గంగారం, నల్ల జీవన్ రెడ్డి,భూమేష్,మున్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నవవధువు వివాహానికి పుస్తే మట్టెలు

# అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం కేంద్రంలో బుదవారం నవ వధువు సుష్మ వివాహానికి మర్కూక్ మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా నవ వధువు బంధువులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంబర్తి లక్ష్మీ భాష,దంపతులు,మర్కూక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్,వెంకటేశం, రాకం బాబు, కృష్ణ, రాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు శిశువుకు అమృత తుల్యం



**అక్షర విజేత గజ్వేల్ :** అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని తల్లిపాల వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తల్లిపాలు శిశువుకు అమృతతుల్యమని ఏఎన్ఎం విజయలక్ష్మి అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ఆర్ అండ్ కాలనీలో ఎర్రవల్లి అంగన్వాడి సెంటర్లో కార్యక్రమంలో భాగంగా ష్టికాహార అవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు చిరుధాన్యాలతో తయారుచేసిన ఆకుకూరలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని తీసు కోవాలన్నారు. శిశు మరణాలు తగ్గించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో పౌషకాహార వస్తువులను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఆశవర్కర్లు గర్భిణీలు పిల్లలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట మండలంలోని పాత చావుడి వద్ద విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు నరసింహ చారి ఆధ్వర్యంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ 91వ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజలలో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ మలిదశ ఉద్యమానికి పూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ అని అన్నారు. ఆ మహనీయులు స్వరాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటంతో పాటు తెలంగాణ సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజుపేట లక్ష్మీకాంతం చారి. కొడుపాక గిరిబాబు. చీకోడ్ బ్రహ్మం. సత్యం నరసింహులు. అన్నారం చారి స్వర్ణకార సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రొఫెసర్

# కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన వ్యక్తి జయశంకర్ ఉద్యమానికి దారిచూపిన ఆలోచనాత్మక నాయకుడు ఆయన ఆలోచనలు రచనలు ఉద్యమాల ద్వారా తెలంగాణ సాధనలో అమోఘమైన పాత్ర పోషించారు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ పెద్దన్న ఎస్.ఐ లు ఆర్.ఎస్.ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రంలో

# అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు



**అక్షర విజేత గజ్వేల్:** అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని తల్లిపాల వార్షికోత్సవాలను పాములపర్తి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తల్లిపాలు శిశువుకు అమృత తుల్యమని అంగన్వాడీ టీచర్లు అన్నారు. మర్కూక్ మండలం పాములపర్తి అంగన్వాడి కేంద్రంలో కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార అవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు తీసుకునే ఆహారంలో ఐరన్,క్యాల్షియం ఉండేలా చూసుకోవాలని,రెండు సంవత్సరాల పాటు తప్పక పాటించాలన్నారు. పిల్లలకు తల్లిపాలు తాగించకపోతే నీళ్ల విరోచనాలు,నిమోనియా శ్వాసకోసతో అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందన్నారు. శిశు మరణాలు తగ్గించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో పౌషకాహార వస్తువులను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జి.సంతోష,యు.సుజాత,ఎ ఎన్ఎంలు విజయలక్ష్మి సుగుణ,ఆయా శాంత,ఆశవర్కర్లు పద్మ,అనిత గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాల సాధనకు పాటుపడాలి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణా రాష్ట్రం అభివృద్ధికోసం జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి క్కరు స్ఫూర్తిగా తీసుకుని పాటుపడాలని పలువురు వక్తలు అన్నారు. బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని స్థానిక కంటేశ్వర్ సర్కిల్లో గల కాంస్య విగ్రహానికి టీఎన్జీవోస్ నిజామాబాద్ జిల్లా పక్షాన పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధనలో చేసిన ఉద్యమాలను స్మరించుకున్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో తెలంగాణా రాష్ట్ర అభివృద్ధికి అందరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, నేతికుంట శేఖర్, టిఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రెటరీ జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, భీంగల్ యూనిట్ అధ్యక్షులు సృజన్ కుమార్, ఎస్, ఎల్ఆర్ స్పెషల్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు సూర్యప్రకాష్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళు భవాని మాతకు రూ.

## 5 వేలతో గాజుల వితరణ



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల భవాని మాతకు గణపురం మండల కేంద్రానికి చెందిన హరిప్రియ కంగన్ హల్ నిర్వాహకులు సంగెపు మానస సతీష్ దంపతులు రూ. 5 వేలతో గాజులను అందజేశారు. శ్రావణమాసం సందర్భంగా నూతన గృహప్రవేశాన్ని పురస్కరించుకొని సతీష్, మానస దంపతులు స్వామి వారికి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. భవాని మాతకు గాజులను అందజేసిన సతీష్ మానస దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.ద

# సిపి కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 91 వ జయంతి వేడుకలు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ 91 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నిజామాబాద్ కమిషన రేటు కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ ఆదేశాల మేరకు కీ? శే? ప్రొఫెసర్ జయశంకర్ సార్ 91వ జయంతి వేడుకలు అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) మాట్లాడుతూ 1934 ఆగష్టు 6న వరంగల్ జిల్లా ఆత్మకూర్ మండలం అక్కంపేట గ్రామంలో జన్మించారని, 1952 సంవత్సరం ముల్కీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1954లో రాష్ట్రాల పునర్విభజన కమీషన్ ముందు యువకుడైన జయశంకర్ ధాటిగా వాదించారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ గా ఎదిగారు. సామాజిక తెలంగాణ అంటూ ముందుకొచ్చి ఉద్యమ ధోరణులపట్ల స్పందిస్తూ, భౌగోళిక తెలంగాణ ను సాధించుకొన్న తరువాతే, మిగతాకోణాలపై దృష్టిపెట్టాల్సి ఉంటుందని చెప్పేవారని అన్నారు. అలాగే "తెలంగాణ నా కల అని పదేపదే చెప్పేవారు అని తెలియజేశారు. ప్రతిఒక్కరు బంగారు తెలంగాణ కోసం శ్రమించాలని, భవిష్యత్ తరాలకోసం అనునిత్యం ప్రతి ఒక్కరు కష్టపడాలని, భావితరాల కోసం బంగారుబాట వేయాలని పోలీస్ శాఖ సిబ్బందికి అదనపు పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ జయంతి సందర్భంగా ఎ.ఓ ఆసియా బేగం, ఆఫీస్ సూపరింటెండెంటు శంకర్, బషీర్, వనజ, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి, ఇన్స్పెక్టర్ లు రమేష్, విరయ్య, సతీష్ పోలీస్ కార్యాలయం సిబ్బంది సి.సి.ఆర్.బి సిబ్బంది, సి.ఎస్.బి సిబ్బంది,ఐ.టి కోర్ సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది, భరోసా సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముల్కనూర్ లో పదవ తరగతి విద్యార్థులకు మోడీ కానుక సైకిళ్ల పంపిణీ



**అక్షర విజేత: చిగురుమామిడి :** కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని మోడీ కానుక పేరుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ లో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం ఉచిత సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్ . చిగురుమామిడి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పోలోజు సంతోష్ పాల్గొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని నరేంద్ర మోడీ కానుకగా చిన్న ముల్కనూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నటువంటి 11 మంది విద్యార్థిని - విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమం లో శక్తి కేంద్ర ఇంచార్జి బుధర్తి మహేందర్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు పెసరి హరీష్, ముల్కనూర్ బూతు అధ్యక్షులు బూస చందు,కయ్యం రజినీకాంత్, పార్టీ సీనియర్ నాయకులు, లొకిని ఆంజనేయులు,గట్టు సంపత్,ప్రవీణ్, కార్యాకర్తలు పాల్గొన్నారు

# ఇంటర్ లో ఉత్తమ ఫలితాల సాధన కోసం దీర్ఘకాలిక ప్రణాళిక

## ఇంటర్ విద్య జిల్లా ప్రత్యేక అధికారి ఒడ్డన్న

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇంటర్మీడియట్ లో 2025-26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను సాధించడానికి ఇప్పటినుండే విద్య బోధనలో దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని రాష్ట్ర ఇంటర్ విద్య బోర్డు జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న ఆదేశించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ అధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇంటర్ విద్యా అధికారి అధ్యక్షత వహించారు. ప్రత్యేక అధికారి శ్రీ దాసరి ఒడ్డెన్న మాట్లాడుతూ విద్య బోధన పై ప్రిన్సిపాల్ లు ఇప్పటినుండి ప్రత్యేక శ్రద్ధ వహించి దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించి అధ్యాపకులచే అమలు చేయించాలని అన్నారు. ఫిజిక్స్ వాలా ద్వారా అన్ని సైన్స్ సబ్జెక్టులలో తరగతులను నిర్వహించడంలో శ్రద్ధ కనపరచాలని ఆయన ఆదేశించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల ఆధార్ గుర్తింపు, బయోడేటా బోర్డు లాగిన్ లో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. అపార్ గుర్తింపు లేని విద్యార్థులను గుర్తించి వెంటనే అపార్ నెంబర్ గుర్తింపుతో పాటు యుడైస్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల పూర్తి సమాచారాన్ని ఇంటర్ బోర్డు లాగిన్ లో



నిక్షిప్తం చేసే పనీ త్వరగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు కళాశాలలో సమయపాలన పాటించడంలో ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఇంటర్ బోర్డు సూచించిన సెంట్రలైజ్డ్ టైం టేబుల్ ప్రకారము కళాశాల లో తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. కళాశాల ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నందున యూనిట్ టెస్టను పూర్తి చేసి, విద్యార్థుల ప్రతిభను గుర్తించి, చదువులో వెనకబడిన విద్యార్థుల పై అధ్యాపకులు శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈరోజు వరకు అడ్మిషన్ లు మొత్తం 4,500 మంది విద్యార్థులు



చేరారని, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులను ఇంకా కళాశాలలో చేర్పించడానికి అవకాశం ఉందని, ఈ విషయంపై ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ వహించి అడ్మిషన్లను పెంచాలని సూచించారు. పేరెంట్స్ మీటింగ్ లు కూడా నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా ప్రత్యేక అధికారి ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులు క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు క్రీడ సామగ్రి కొనుగోలు చేయాలన్నారు. విద్యార్థుల్లో వివిధ రంగాల్లో ఉన్న ప్రతిభ ను గుర్తించి వారి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఇంటర్ బోర్డు కేటాయించిన నిధులను వినియోగించుకుని కళాశాలలో తరగతి గదుల మరమ్మతులు, ఫర్నిచర్ మరమ్మత్తులు, విద్యుత్ మరమ్మతులు పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# 3 రోజుల బాబుకు వెల్నెస్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

## లాపరోటమీ విత్ కోలాస్టమి(స్టోమా) విజయవంతం

## శస్త్ర చికిత్స వివరాలు వెల్లడించిన వెల్నెస్ ఆసుపత్రి వైద్యులు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మూడు రోజుల బాబుకు వెల్నెస్ ఆసుపత్రిలో అరుదైన కోలస్టమి లాపరోటమీ శస్త్ర చికిత్స ను విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దేవేందర్ వివరించారు. బుధవారం నిజామాబాద్ నగరంలోని వెల్నెస్ ఆసుపత్రి ఆవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్నెస్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ.. మెట్పల్లి, ఇబ్రహీంపట్నం కు చెందిన గంగా ప్రవళిక జులై 25న డెలివరీ కాగా పుట్టినప్పటి నుండి మోషన్ రాకపోవడంతో 28న ఆసుపత్రికి తీసుకువచ్చారని తెలిపారు. బాబుకు అన్ని రకాల పరీక్షలు చేశాక ఇంత స్టైనల్ అబ్స్ట్రక్షన్ చిన్న పేగులో దూరడంతో కడుపులో నొప్పితో పాటు యూరిన్, స్టోల్ సమస్య ఏర్పడుతుందని గుర్తించడం జరిగిందన్నారు. వెంటనే లాపరోటమీ అనేది ఉదర అవయవాలను యాక్సెస్ చేయడానికి ఉదరంలోకి కోత పెట్టడం, అయితే కొలోస్టమీ అనేది మలం బయటకు వెళ్లడానికి పెద్దప్రేగులో ఓపెనింగ్ (స్టోమా)ను సృష్టించే శస్త్రచికిత్సా విధానం . లాపరోటమీ అనేది ఒక సాధారణ శస్త్రచికిత్సా విధానం, అయితే కొలోస్టమీ అనేది ఒక నిర్దిష్ట రకమైన స్టోమా శస్త్రచికిత్స విజయవంతంగా తమ ఆసుపత్రి వైద్య బృందంతో నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం 29వ తేదీ




ఉదయం ఆపరేషన్ జరిగిన సమయం నుండి 24 గంటల అబ్జర్వేషన్లో పెట్టి, అందులో ఒక గంట వెంటిలేటర్ పై అన్ని రకాల చికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు వైద్యులు తెలిపారు. వెల్ నెస్ ఆస్పత్రి వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ మాట్లాడుతూ జులై 28వ తేదీన బేబీ ఆఫ్ గంగా ప్రవళిక వాళ్లకి చాలా త్వరగా తమ వైద్యులు వాళ్లకు సరైన టైంలో రెస్పాండ్ అయ్యి సర్జరీ చేయడం జరిగింది. ఎమర్జెన్సీ సర్జరీ చాలా తక్కువ ఖర్చుతో అంతర్జాతీయ ప్రమాణాలతో మేము వైద్యం అందించే లక్ష్యంగానే నిజాంబాద్లో వెల్నెస్ హాస్పిటల్ స్థాపించడం జరిగింది. ఎవ్వరైనా సరే నిజాంబాద్ ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వెన్నెల ఆసుపత్రిలో సేవలను వినియోగించుకోవాలని కోరారు. తమ హాస్పిటల్ డాక్టర్స్ వైద్యులు 24/7 అందుబాటులో ఉంటారన్నారు. ఒకవేళ రాత్రి సమయంలో వచ్చిన వైద్యం అందించడానికి ముందుంటామని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతోనే హైదరాబాద్ వెళ్లకుండా నిజామాబాదులోనే వైద్యం అందించేందుకు వెల్నెస్ ఆసుపత్రి వైద్యులు అందుబాటులో




ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అనస్తేషియా వైద్యురాలు శృతి శైని, బేబీ ఆఫ్ గంగ ప్రవళిక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. బేబీ ఆఫ్ గంగా ప్రవళిక విలేకరులతో మాట్లాడుతూ... పసరు వామిటింగ్ కంటిన్యూగా చేస్తూ, పుట్టినా నుండి మోషన్ రావడంలేదని సరైన సమయంలో వెళ్లి ఆసుపత్రికి రావడం జరిగిందని తక్షణమే స్పందించిన వైద్యులు తమ బాబుకు చికిత్స అందించి కాపాడారాని ఆసుపత్రి వైద్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. హైదరాబాద్ వెళ్లకుండా నిజామాబాదులోనే వెళ్లిన శాసుపత్రిలో తక్కువ ఖర్చుతో తమ బాబును కాపాడి అప్పగించారని సంతోషించారు. ఆపరేషన్ హెడ్ హరికృష్ణ గౌడ్ మాట్లాడుతూ నిజామాబాద్ చుట్టుపక్కల చాలామంది పేద ప్రజలు ఉంటారని వారి కోసం నిజామాబాద్ లో తక్కువ ఖర్చులతో నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మట్టి గణపతులను పూజిద్దాం - పర్యావరణాన్ని రక్షిద్దాం



## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సంప్రదాయబద్ధంగా ఎంతో పవిత్రంగా మట్టి గణపతులను పూజించి, పర్యావరణాన్ని రక్షిద్దామని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పోచమ్మ గల్లీలో రవితేజ యూత్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ విచ్చేసి భూమి పూజచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్క హిందువు మట్టి గణపతిని పూజించాలని అన్నారు. 54 అడుగులతో తెలంగాణలో



అతిపెద్ద మట్టి గణపతి నిర్మిస్తు ఆదర్శంగా నిలుస్తున్న రవితేజ యూత్ సొసైటీని అభినదించారు. బ్రిటిష్ పరిపాలనలో భారతీయులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే ఉద్దేశంతో మొదలైన గణేష్ నవరాత్రులు నేడు హిందువులు జరుపుకునే పండుగలలో అతి పెద్ద పండుగగా చిన్న, పెద్ద అందరూ కలిసి జరుపుకోవడం హిందూ ధర్మానికి నిదర్శనం. గణేష్ నవరాత్రి ఉత్సవాలను హిందువులు ఉత్సాహంగా నియమ,నిష్ఠలతో జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండపాల కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, రవితేజ యూత్ సొసైటీ అధ్యక్షులు నీలగిరి రాజు, కన్వీనర్ కిరణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మినారాయణ, మాయావర్ సాయిరాం, ఆనంద్, పవన్, పల్నాటి





కార్తీక్, బాబీ సింగ్, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల హామీలను అమలు పరచాలి

## ఉపాధి హామీ చట్టం కోసం పోరాటాలు నిర్వహించాలి

## చేపల వేటకు వెళ్లి మృతి చెందిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ

**అక్షర విజేత ఎర్రుపాలెం :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ కూలీలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన రామిశెట్టి పుల్లయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం నాల్గవ మండల మహాసభను బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆంగోతు వెంకటేశ్వర్లు కూడెల్లి సామ్రాజ్యం అధ్యక్షతన నాగులవంచ వెంకట్రామయ్య సిపిఎం జెండాను ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ భూమి లేని నిరుపేద కుటుంబాలకు వ్యవసాయ కూలీలకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అధికారంలో వచ్చిన తర్వాత విస్మరించారని ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు పనులు లేక బ్రతుకు పెను భారంగా మారిందని ఆవేదన చెందారు. భూమిపైనే రెక్కల కష్టం చేసుకునే కూలీలకు ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి 12,000 రూపాయలు సాయం అందించాలన్నారు. రైతు బీమా లాగా కూలి బీమా పేరుతో ప్రమాదంలో మరణించిన కుటుంబానికి 5 లక్షల రూపాయలు బీమా సదుపాయం కల్పించాలని, పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా రోజువారి కనీస వేతనం 600 రూపాయలు చెల్లించాలని ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పని దినాలు 200 పెంచే విధంగా కూలీలు ఐక్యంగా కదలి రావాలన్నారు. ఉపాధి హామీ పనుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. గ్రామాలలో పనులు లేక పట్టణాలకు వలస వెళ్తున్నారని కూలీలకు పనులు కల్పించడంలో నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుందన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్, మహిళలకు 2500 రూపాయలు ఇవ్వాలని పేర్కొన్నారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కూలీల అందరికీ పెన్షన్4000 రూపాయలకు పెంచాలని విజ్ఞప్తి చేశార. గిరిజనులు ఇటీవల చేపల వేటకు వెళ్లి మృతి చెందిన వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భీమవరం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పని చేస్తూ పాముకాటు గురై మరణించిన మహమ్మద్ ఫాతిమాకు ఐదు లక్షల ఆపద్బంధు పథకం కింద పరిహారం చెల్లించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో ప్రతి సంవత్సరం నిధులు తగ్గిస్తూ పథకం నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించేందుకు కూలీలందరూ ఐక్యంగా కలిసి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎర్రుపాలెంమండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా నాగలవంచ వెంకట్రామయ్య,గామాస్ జోగయ్య అదేవిధంగా వీరితో పాటు14 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తేలప్రోలు రాధాకృష్ణ,రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,







నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరావు, నల్లబోతు హనుమంతరావు, యువజన సంఘం నాయకులు మద్దాల ప్రభాకర్ రావు,సంధ్యారావు,గౌరరాజు రాములు,ఆంగోతు వెంకటేశ్వర్లు, దూదిగం బసవయ్య,పెసరమిల్లి ఇమెలమ్మ తదితరులు పాల్గొన్నారు

# నైపుణ్యం ఉన్న యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి భరోసా







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఏటిసి కేంద్రం ఏర్పాటు

నూతనంగా ఏటీసీ 6 కోర్సులలో యువతకు శిక్షణ.

టేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి ఉద్యోగాలకు భరోసా లభిస్తుందని, జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం టేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను అప్ గ్రేడ్ చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏటీసీ నూతన భవనంలో ఏర్పాటు చేస్తున్న అత్యాధికమైన మిషనరీలను పరిశీలించారు. పరికరాల పనితీరును ట్రైనర్స్, అధికారులను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులు, యువతకు కావలసిన సౌకర్యాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూఐటీఐలు ఇప్పుడు కొత్త సాంకేతికత తో అత్యాధునిక వసతులు, ల్యాబ్లు, టాటా టెక్నాలజీస్ సహకారం తో యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించనున్నట్టు తెలిపారు. పలు రకాల మెషనరీపై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇంతకుముందు ఎప్పుడూ లేనటువంటి అత్యాధునిక పరికరాలతో శిక్షణ ఉంటుందని అన్నారు. మారుతున్న కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ ఇస్తామని, మెషనరీపై పనిచేస్తూనే పని నేర్చుకుంటారు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఉద్యోగాలకు లేదా సొంత వ్యాపారం చేసుకోవడానికి వీలుగా రూపొందించిన పలు కోర్సులు, ఇండస్ట్రీ అవసరాలకు తగిన విధంగా డిజైన్ చేసిన పూర్తిస్థాయి శిక్షణ అందిస్తామని వివరించారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు.ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెంట్స్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్



చేశామని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు. నూతనంగా ఏటీసీ కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన పరికరాలను నూతనంగా నిర్మించిన భవనంలో అమర్చడం వలన విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, శిక్షకులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# అమెరికాలోని ఆబురన్ విశ్వవిద్యాలయనికి హర్షిత,మారు,ఇద్దరు విద్యార్థులు ఎంపికలి

తెలంగాణ ఉద్యాన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ రాజి రెడ్డిని కలిసిన విద్యార్థులు



**అక్షర విజేత గజ్వేల్ :** అమెరికాలోని అలబామ రాష్ట్రంలో ఉన్న ఆబురన్ విశ్వవిద్యాలయానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి ఫండింగ్ తో పంపిస్తున్న ఉద్యాన విద్యార్థులు బుధవారం రోజు ములుగు లోని యూనివర్సిటీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల నుంచి ఎస్ రేచల్,వనపర్తి జిల్లా మోచేర్లలోని ఉద్యాన కళాశాల నుండి హర్షిత మారు అనే ఇద్దరు విద్యార్థులు అమెరికాలోని ఆబురన్ విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ హార్టి కల్చర్ లో విద్యను అభ్యసించడానికి ఎంపికయ్యారు. రెండు సంవత్సరాలపాటు అమెరికాలో చదివే విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ద్వారా పూర్తిస్థాయి ట్యూషన్ ఫీజు,లివింగ్ అయ్యే ఖర్చులు,మెడికల్ ఇన్సూరెన్స్,ఇతర అలవెన్స్ సైతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుంది. ఒక్కో విద్యార్థికి సుమారు 55,00,000 రూపాయలు మేర రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. ఆగస్టు 12వ తేదీన విద్యార్థులు అమెరికాకు బయలుదేరనున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ రాజి రెడ్డి మాట్లాడుతూ.ఉద్యాన విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయని, ఆధునిక ప్రయోగశాల, బోధనాక్షేత్రాలు, ఆధునిక బోధన జరుగుతుందని తెలిపారు. ఉద్యాన విద్యను అభ్యసించిన విద్యార్థులకు విదేశాల్లో బంగారు భవిష్యత్తు ఉందని తెలిపారు. విదేశాల్లో చదువుకునే అవకాశం కల్పించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు యూనివర్సిటీ కులపతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డీన్ డాక్టర్ జే. చీన, రిజిస్టర్ డాక్టర్ భగవాన్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ శ్రీనివాసన్, రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రశాంత్, మోజెర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య,విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రొఫెసర్లు,వర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్





అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా అధికారులు స్మరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకంగా, వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, వారి ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, సబ్ ట్రెజరీ అధికారి వేలాద్రి, వివిధ కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ం

# ఘనంగా టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలు







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి:** ఎంప్లాయిస్ జెఏసి రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో కేంద్ర కార్యాలయం ( హైదరాబాద్)లో ఏర్పాటుచేసిన జగన్న జన్మదిన వేడుకలకు జిల్లా అధ్యక్షులు సుమన్ కుమార్ హాజరయ్యారు. ముందుగా జన్మదినాన్ని పురస్కరించుకొని, జిల్లా అధ్యక్షులు సుమన్ కుమార్ స్వయంగా రూపొందించి, గాయకుడు అష్ట గంగాధర్ పాడిన పాటను మారం జగదీశ్వర్ చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు. అనంతరం టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన దీక్ష వస్త్రంతో ఘనంగా సన్మానించి, డ్రై ఫ్రూట్ బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంప్లాయిస్ జెఏసి జిల్లా చైర్మన్ టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ వీరితోపాటు టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రెటరీ జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, భీంగల్ యూనిట్ అధ్యక్షులు సృజన్ కుమార్, సర్వే స్పెషల్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు సూర్యప్రకాష్, సతీష్ కుమార్ తదితరులు హాజరైనారు.

# మద్యం తాగి వాహనాలు నడుపుతే కఠినం చర్యలు తప్పవు

ఎస్ఐ కృష్ణారెడ్డి




**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలో మాస్టర్ మైండ్ స్కూల్ బస్సు నడుపుతున్న డ్రైవర్ పరుశరాములు కు డ్రంకెన్ టెస్ట్ నిర్వహించగా 216 ఎంజి వచ్చింది.అతడు బస్సును నడుపుతున్న సమయంలో సుమారు 40 మంది పిల్లలు బస్సులో ఉన్నారు.బస్సును సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ ఇతరుల ప్రాణాలకు ప్రమాదకరంగా వ్యవహరించే వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించడం జరుగుతుందిఅని ఎస్ఐ కృష్ణారెడ్డి అన్నారు.

# చలో డిల్లీ పోరుబాటలో భారీగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నేతలు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దిల్లీలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు నిర్వహించిన డిల్లీ పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఈరావత్రి అనిల్, పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్,క్రమశిక్షణ కమిటీ మెంబర్ రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, మునిపల్లె సాయిరెడ్డి, ఈసా, సుమన్, సకినాల శివకుమార్, ఆకుల మహేందర్, బింగి మధుసుధాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో పాలసీలు పొందిన ముగ్గురు వివిధ కారణాలతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు డివిజనల్ మేనేజర్ నగేష్ చెక్కులు పంపిణీ చేశారు. బుధవారం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో న్యాల్ కల్ రోడ్డులోని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో బస్వంత్ నగేష్ 3,02,000, శ్యాంగౌడ్ 3,12,00, రాజుబాయ్ 3,48,00 చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి భీమా అవసరమని అన్నారు. భవిష్యత్తు తరాలకు, ఆర్థిక అవసరాలకు బీమా తప్పనిసరి అని తప్పకుండా బీమా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ సౌందర్య,అసిస్టెంట్ మేనేజర్ అంకం సరోజినీ దేవి, స్టాఫ్ జ్యోతి, భాను ప్రియా, డెవలప్మెంట్ ఆఫీసర్ గాండ్ల సవిత, ఏజెంట్లు పాల్గొన్నారు.

# జాగృతి ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జన్మదిన వేడుకలు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నగరంలోని కంటేశ్వర్ చౌరస్తా వద్ద జయశంకర్ సార్ ఘన నివాళులు అర్పించారు. బుధవారం మేధావి ప్రొఫెసర్ జయశంకర్ సార్ జన్మదినం పురస్కరించుకుని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కన్వీనర్ అవంతి రావు మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అసమానతలను ఎత్తిచూపుతూ, తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటీ వెలిగించిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ సార్. వలస పాలకుల చెరలో బందీ అయిన తెలంగాణ తల్లి విముక్తి కోసం ఆయన తిరగని ప్రాంతం లేదని అన్నారు. సమస్త వనరుల సిరుల మాగాణమైన తెలంగాణ యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలని అనుక్షణం పరితపించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కు మార్గదర్శిగా సమస్త తెలంగాణకు మార్గనిర్దేశకుడిగా ఆయన చేసిన కృషి సదా స్మరణీయం. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా పని చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ భరద్వాజ్, డాక్టర్ పులి జైపాల్, శ్యామల సాయి కృష్ణ, కుల్దీప్, హరీష్ యాదవ్, సంపత్, సందీప్, విక్కీ శోభ, రేఖ, సరిత, రాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన గ్రామ యువకుల కృషి తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలకి సైన్స్ టీచర్

అడిషనల్ కలెక్టర్, ప్రతిమ సింగ్,విద్యాశాఖ అధికారి సురేందర్ కి ధన్యవాదాలు తెలిపిన గ్రామ యువకులు



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం తుమ్మలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్న సైన్స్ టీచర్ బదిలిపైనా ఇతర పాఠశాలకి వెళ్ళటంతో,గత కొన్ని నెలలుగా పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామ యువకులు కటికెల.యాదగిరి తన మిత్ర బృందంతో కలిసి గత సోమవారం అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ మరియు డీఈవో సుశీందర్, దృష్టికి తీసుకెళ్ళటం జరిగింది.విద్యార్థుల సమస్యని పరిగణలోకి తీసుకున్న అధికారులు స్పందించి తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలకి సైన్స్ టీచర్ ని కేటాయించటం జరిగింది.తుమ్మలూరు గ్రామ యువకుల విన్నతికి స్పందించి సైన్స్ టీచర్ ని కేటాయించినందుకు అడిషనల్ కలెక్టర్ గారికి, జిల్లా విద్య శాఖ అధికారి కి గ్రామ యువకులు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతిని బెల్లంపల్లి, అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జరిపిన సింగరేణి ఐక్యవేదిక నాయకులు




**అక్షర విజేత బెల్లంపల్లి :** ప్రజలను పాలకవర్గాల దోపిడీ,దౌర్జన్యాలపై చైతన్యవంతం చేసి ప్రజా ఉద్యమాలను నిర్మించడంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ ఎనలేనిపాత్ర పోషించారని టి ఎన్ టి యు సి నాయకులు మనిరామ్ సింగ్ తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఘనంగాజరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూయువతరాన్ని విప్లవోద్యమం వైపు నడిపించడం లో గద్దర్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు దోహదం చేశాయనిఅన్నారు. తెలంగాణ సాధనలో ఆయన ఆట, మాట, పాట ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగాగద్దర్ చిత్రపటానికి పలువురు ఘనంగా నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణిఉద్యోగుల సంఘం నాయకులు నీరటి రాజన్న, ఐ ఎఫ్ టి యు నాయకులు ఎండి చాంద్ పాషా, టి యు సి ఐనాయకులు గోగర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బిసి డిక్లరేషన్ ధర్నాలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపించి, బిజెపి మోసాన్ని దేశానికి తెలియజేసేందుకు బిసి రిజర్వేషన్న అమలు చేసేందుకు ఏర్పాటు చేసిన ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ బీసీ రిజర్వేషన్ అనేది మతాలకు అనుగుణంగా కాకుండా మైనార్టీలో వెనుకబడిన వారికి మాత్రమే వర్తింప చేసే విధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ కు పోరాడుతున్న నాయకులకు ప్రత్యేకంగా రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే, రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# స్వీపర్ పై మున్సిపాలిటీ సిబ్బంది (జవాన్) దాడి

### హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితురాలు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తూర్కయాంజాల్ మున్సిపాలిటీ స్వీపర్ పై మున్సిపాలిటీ జవాన్ దాడి చేశారు. రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ లో స్వీపర్ పంది మమత తనపై మున్సిపాలిటీ జవాన్ మురళి మంగళవారం భౌతికంగా దాడి చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తనపై వ్యక్తిగత కక్షతో చెప్పిన పనులు వినడం లేదని ఆరోపిస్తూ ఆటోలో ప్రయాణిస్తుండగా తనపై దాడి చేశారు. తాను సూపర్వైజర్ గా ఉన్న వార్డులో తాను చెప్పినట్లు వినాలని వేధించడంతో అక్కడి నుండి వేరే చోటికి డ్యూటీ వేయించుకోవడంతో నాపై వ్యక్తిగత కక్షలు పెంచుకొని నన్ను నానా బూతులు తిడుతూ, చేతులు విరుస్తూ నాపై దాడి చేయడం జరిగింది. ఈ విషయంపై నాకు న్యాయం చేయాలి అని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు.

# బిడ్డ కు తల్లిపాలే సంపూర్ణ ఆహారం




**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో బుధవారం తల్లిపాల వారోత్సవాల్లో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తల్లిపాలు ఆరోగ్యానికి అమూల్యమైన వరం అని మొదటి ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం అని అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శోభారాణి,గంగ,పద్మ,మమత,శారదా తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ఇద్దరికీ జైలు శిక్ష

### 16 మందికి జరిమానా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపిన 18 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ మేడం ముందర హాజరుపరచగా 16మందికి రూ.25500 జరిమానా విధించగా మరో ఇద్దరికి జైలు శిక్ష విధించారని తెలిపారు. ఈ కేసులో బానోత్ అశోక్ కుమార్ కు ఒక రోజు, పిట్లేవాడు శివాజీ అను వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్షవిధించినట్లు ఆయన తెలిపారు.

# హైదరాబాద్ బాలుడికి ఎన్ ఆర్ ఐ ఆర్థిక సహాయం







**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో యలమర్తి గురు రాఘవేంద్ర త్రండ్రి యలమర్తి వాసు, 7వ తరగతి చదువుతున్న బాలూడికి (ఎన్ ఆర్ ఐ )సూరపనేని కృష్ణ ప్రసాద్ 20,000 వేల రూపాయలు పెద్ద మనసు తో ఆర్థిక సహాయం చేయడం జరిగిగింది. నల్ల జైకన్ స్కూల్ లో 7వతరగతి చదువు తున్న రాఘవేంద్ర అనే అబ్బాయీ తండ్రి చిన్న చితక పనులు చేసి కుటుంబం పోషించు కుంటున్నాడు, కొడుకు చురుకుగా చదువు కుంటున్నాడు అని తన సంపాదన కుటుంబ పోషణ కె సరిపోతున్నది అని మధన పడుతున్న తండ్రిని చూసి,, అమోఘ నరేంద్ర, అంచి నరేంద్ర, యం. రవి మిత్రులు చోరవతో సూరపనేని కృష్ణప్రసాద్ తో సంప్రదించి 20,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా అబ్బాయి తండ్రి కన్నీటి పార్వంతం అయ్యారు సహాయం చేసిన వారు చల్లగా ఉండాలి ఆవేదన వెళ్ళబుచ్చారు

# భూభారతి అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలి

### ఆర్డీవో మధుసూదన్



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల తాశిల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆర్డీవో పులి మధుసూదన్ గౌడ్ ఆకస్మికంగా సందర్శించి భూభారతీ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల గురించి,వాటి పరిష్కారం గురించి ఫైలింగ్ ప్రసెస్ గురించి తహసిల్దార్ వసంతం వివరాలు అడిగి తెలుసుకున్నారు.భూ భారతి లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. తహసిల్దార్ కే వసంత,ఆర్ ఐ జి.తిరుపతి,రాణి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# ఎండు గంజాయి తరలిస్తున్న ముఠా పట్టివేత

### నలుగురి అరెస్టు - 2.100 కిలోల గంజాయి, కారు స్వాధీనం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మహారాష్ట్రలోని నాందేడ్ ?????? నుంచి నిజామాబాద్ మీదుగా హైదరాబాద్ కు తరలిపోతున్న ఎండు గంజాయి రవాణా రాకెట్ ను నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో చేదించారు. బుధవారం తెల్లవారు జామున నగర శివారులోని అర్సపల్లి శివారులో ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు విశ్వసనీయ సమాచారం మేరకు రూట్ వాచ్ చేస్తుండగా మహారాష్ట్ర నుంచి వస్తున్న (టిఎస్ 33 సి 1393) కారును తనిఖీ చేయగా అందులో 2.100 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా చేస్తున్న హైద్రాబాద్ లోని బహదూర్ పుర కు చెందిన మహ్మద్ మునావర్, బాలాపూర్ కు చెందిన మహ్మద్ ఇర్ఫాన్, చాంద్రాయణ గుట్ట కు చెందిన అమీర్ పాషా తో పాటు నిజామాబాద్ నగరంలోని ముజాహిద్ నగర్ కు చెందిన మహ్మద్ అన్వర్ లను అరెస్టు చేశారు. వారి నుంచి నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని, కార్ ను, గంజాయి సీజ్ చేశారు . సీజ్ చేసిన కారును గంజాయిని, నలుగురిని విచారణ కోసం ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ నిజామాబాద్ కు అప్పగించారు. ఈ దాడిలో ఎస్ ఐ లు రామ్ కుమార్, చారి తో పాటు సిబ్బంది హమీద్, శివా, రాజన్న, భీమన్న, ఆశన్న, రామ్ బచన్, సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

# నారాయణ అంత్యక్రియలకు హాజరైన మంచిరెడ్డి కిషన్ రెడ్డి

### పిఎ శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామన్న మంచిరెడ్డి.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు కుంబం శ్రీనివాస్ తండ్రి కుంభం నారాయణ (85) స్వర్గస్తులైనారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నగరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. నారాయణ మృతి పట్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్ర సంతాపం ప్రకటించారు. నారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం మధ్యాహ్నం వారి స్వగ్రామం నల్గొండ జిల్లా , చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో జరిగిన నారాయణ అంత్యక్రియలకు హాజరైన మంచిరెడ్డి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి, జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిపిలు కృపేష్, నర్మద, మాజీ మున్సిపల్ ఛైర్మన్ భరత్, మండల పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, కర్నాటి రమేశ్ గౌడ్, చీరాల రమేశ్, కొత్త కిషన్ గౌడ్, నాయకులు లెక్కల విఠల్ రెడ్డి, డాక్టర్ మంద సురేష్, జిల్లా న్యాయవాదుల సంఘం కార్యదర్శి పాలకూర్ల వెంకటేష్ గౌడ్, చక్రవర్తి గౌడ్, పాశం దామోదర్, అనంతుల వెంకటేశ్వర్ రెడ్డి, చిన్నయ్య, తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి, బహదూర్ నాయక్, జెర్కోని



రాజు, శంకర్ నాయక్, జానీపాష, ఖాజా మహ్మద్, పాశం పవన్, పాతూరి రవిగౌడ్ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# పాలస్తీనపై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్దోన్మదాని వ్యతిరేకించండి

### ఆగస్టు 7న ఖమ్మంలో జరిగే పాలస్తీనా సంఘీభావ భారీ ర్యాలీలో పాల్గొనండి.

**అక్షర విజేత ఖమ్మం:-** పాలస్తీనపై అమెరికా అండతో ఇజ్రాయెల్ చేస్తున్న యుద్దోన్మదాని నరమేధని ప్రజాస్వామ్య వాదులందరువ్యతిరేకించాలని,ఆగస్టు 7న ఖమ్మంలో జరిగే పాలస్తీనా సంఘీభావ భారీ ర్యాలీలో ప్రజలందరు పాల్గొనలని జమాత్ ఏ ఇస్లామి హింద్ మరియు జమాత్ ఏ ఉలేమా హింద్ నాయకులు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి అమెరికా అండతో ఇజ్రాయెల్ పాలస్తీనాపై యుదోన్మదాని నరమేధని కొనసాగిస్తుందని, యుద్ధంలో ఇప్పటికే సుమారు 60 వేలమంది



చనిపోయారని ఆయన అన్నారు.చివరికి యుద్ధ నీతిని మర్చిపోయి పాఠశాలలపై, హాస్పిటల్ లపై బాబులు వేస్తున్నారని,చిన్నపిల్లలు సుమారు 20 వేలమంది చనిపోయారనీ వారుఆవేదన వ్యక్తం చేశారు.చిన్నారులు ఆకలితో అలమటిస్తున్నారని,త్రాగడానికి నీళ్ళు లేక చనిపోతున్నారని పాలస్తీనా అందరి హృదయాలను కదిలించే హృదయ విదారకరంగా మారిందని అన్నారు.పాలస్తీనపై అమెరికా అండతో ఇజ్రాయెల్ చేస్తున్న యుద్దోన్మదాని నరమేధని ప్రజాస్వామ్యవాదులందరు వ్యతిరేకించాలని,ఆగస్టు 7న ఖమ్మంలో జరిగే పాలస్తీనా సంఘీభావ భారీ ర్యాలీలో ప్రజలందరు పాల్గొనలనీ పిలుపునిచ్చారు. ర్యాలీ పోస్టర్ ను రిలీజ్ చేసరు. ఇందులో జమాత్ ఏ ఇస్లామి హింద్ నాయకులు మొహమ్మద్ ఇలియాస్ ఇలియాస్, జైనుల్ పాషా, అబ్దుల్ సమీ జమాత్ ఉలేమా హింద్ నాయకులు మౌలానా సయీద్ అహ్మద్ కాశ్మీ, హాఫీజ్ ఉస్మాన్, హాఫీజ్ ఫజల్ పాల్గొనారు.

## ఈనెల 8 వ తారీఖున కృష్ణ మాదిగ పిలుపు

# మేరకుమధిర లో జరుగు సభను జయప్రదం చేయండి

### ఎంఆర్పిఎస్ మండల ఇన్చార్జి లంజపల్లి భద్రం మాదిగ

**అక్షర విజేత ముదిగొండ :-** ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక పితామహులు పద్మశ్రీ అవార్డు గ్రహీత బడుగు బలహీన వర్గాల ఆపద్బాంధవుడు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన వికలాంగులకు వృద్ధులకు అదనంగా 2000 రూపాయలు పెంచుతామని పెట్టి ప్రభుత్వం ఏర్పాటు దాదాపుగా రెండేళ్లు కావస్తున్న ఇచ్చిన మాటకు కట్టుబడకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండి



తాత్సారం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఎండగడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే వికలాంగులకు వృద్ధులకు పించను పెంచి వారి వారి ఎకౌంట్లో వేయవలసిందిగా డిమాండ్ చేయుటకు ఈ నెల 8 వ తారీఖున మధిర లో జరుప తలపెట్టు సభను జయప్రదం చేయుటకు జిల్లావ్యాప్తంగా వికలాంగులు ప్రజాస్వామ్యవాదులు బహుజన వాదులు ప్రజాహితం కోరు వివిధ రకాల పార్టీల వారు వితంతు పింఛన్ పెంపునకై మహిళా సంఘాల వారు వివిధ రకాల ప్రజా సంఘాల వారు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయవలసిందిగా ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముదిగొండ మండల ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ లంజపల్లి భద్రం మాదిగ కోరినారు.o

# మిషన్ భగీరథ పథకానికి నీటి సరఫరా నిలిపివేయాలి

### అధికారులకు వినతిపత్రం అందజేసిన ఆయకట్టు రైతులు

**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలంలోని గణపసముద్రం ప్రస్తుత వర్షాకాలం సీజన్ లో గణప సముద్రం సరస్సులో నీటి నిల్వలు పూర్తిగా తగ్గిపోవడం వల్ల మిషన్ భగీరథ పథకానికి నీటి సరఫరా నిలిపివేయాలని సరస్సు ఆయకట్టు రైతులు బుధవారం జిల్లా కలెక్టర్,ఇరిగేషన్ ఈఈ మిషన్ భగీరథ డీఈ స్థానిక తహసీల్దార్ లకు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గణపసముద్రం చెరువులో బిగించిన నీటి మోటర్లు నిలుపుదల చేయాలని గోదావరి నీటితో నీటి మట్టం నిల్వ చేసిన తర్వాత మాత్రమే త్రాగునీటి కోసం వాడుకోవాలని వినతిలో పేర్కొన్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ పథకం ప్రారంభ సమయంలో ప్రభుత్వ ఒప్పందంలో భాగంగా సరస్సును రిజర్వాయర్ గా మార్చి రామప్ప దేవాదుల నీటిని సరస్సులోకి మళ్లించి 25 అడుగుల నీటిమట్టం ఉన్నప్పుడు మాత్రమే మిషన్ భగీరథ నీటి సరఫరాకు వాడుకోవాలని నిబంధన ఉన్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్లో సరస్సు ఆయకట్టు కింద నాటువేసిన వరి పంటలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితి ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. వెంటనే దేవాదులనీటితోసరస్సునునింపాలనిఅప్పటివరకు మిషన్ భగీరథకు నీటి సరఫరా నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. గణపురం పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్ సిరినేనిబాబురావు, కసిరెడ్డివెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో రైతులు వినతి పత్రాలను అందజేశారు.

## ప్రజాక్షేత్రంలో చర్చకు సిద్ధమా... అవినీతి రాజయ్య

# కడియం శ్రీహరిని విమర్శించే నైతిక హక్కు లేదు....

### రాజయ్య పై ప్రజల తిరుగుబాటు తప్పదు... జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు....

**అక్షర విజేత:రఘునాథపల్లి :** తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉండేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నీ విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ రాజయ్యకు లేదని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ అన్నారు.బుధవారం స్థానిక ఏ ఎస్ ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు... కడియం శ్రీహరిని విమర్శించే నైతిక విలువ మీకు లేదని మీ పై ప్రజలు ఆగ్రంతో ఉన్నారని తరిమి కొడతారని వారు హెచ్చరించారు.గతంలో కాంగ్రెస్ పార్టీలోకి వస్తానని కాంగ్రెస్ నాయకుల ఇంటి చుట్టూ తిరిగినప్పుడు గాంధీభవన్ ముందు మహిళలు ధర్నాలు చేసిన విషయం మర్చిపోయావా అని అన్నారు.అవినీతి చక్రవర్తి రాజయ్య ఇప్పటికైనా పద్ధతి మార్చుకో లేకపోతే ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని వారు అన్నారు. కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాక స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గానికి 1000 కోట్లతో అభివృద్ధి పనులు తెచ్చారని జరిగే అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మానుకోవాలని వారన్నారు. అభివృద్ధికి సలహాలు ఇస్తే బాగుంటది తప్ప విమర్శలు చేస్తే మేము కూడా మీపై విమర్శలు చేసే పరిస్థితి వచ్చిందని వారు అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన మీరు ఎక్కడైనా అభివృద్ధి చేశారా అభివృద్ధిపై చర్చకు మేం సిద్ధం మేము చేసిన అభివృద్ధి ఏమిటో మీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు తెలుసని మేము ఎక్కడికి రమ్మంటే అక్కడికి రావడానికి సిద్ధమని వారు అన్నారు. రాజయ్య తీరు బాగాలేదని



ప్రజలు అంటున్నారు.రాజయ్య ఎంబడుండే నాయకులు ఎవరికి కూడా ప్రజలలో మంచి పేరు లేదని, కడియం శ్రీహరి కడిగిన బంగారం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, కొయ్యడ ప్రభాకర్, గౌరిగి రవి,నామాల బుచ్చయ్య,కడారి రవి, ఎండి భాష్ మియా, ఈశ్వరయ్య, లక్ష్మారెడ్డి, తోటకూరి రమేష్, కొమురెల్లి, మూడు ధర్మ, సిద్దేశ్ తదితరులు పాల్గొన్నారు.oo

# ఎన్ సి సి తో విద్యార్థులలో దేశభక్తి పెరుగుతుంది: కల్నల్ లక్ష్యా రెడ్డి





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ సి సి కెడిట్స్ ఎంపికలను కల్నల్ టిఎం. లక్ష్యా రెడ్డి, సుబేదార్ మేజర్ మాధవరావు, కొమ్ము మల్లయ్య, చంద్రవీర్ ,ఆర్మీత్ సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వెంకటేశులు ఆధ్వర్యంలో విద్యార్థులకు పరుగు పోటీలను నిర్వహించి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కల్నల్ లక్ష్యా రెడ్డి మాట్లాడుతూ ఎన్ సి సి లో చేరడం ద్వారా యువతలో క్రమశిక్షణ ధైర్యం దేశభక్తి లౌకిక విలువలు పెరుగుతాయని తెలిపారు. ఎన్ సి సి లో శిక్షణ పొందిన విద్యార్థులు భవిష్యత్తులో సైన్యం లో చేరేందుకు అవకాశం లభిస్తుందని స్పష్టం చేశారు. మొత్తం 56 మంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో



కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ గద్దర్ స్ఫూర్తితో అవినీతి రహిత ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కై కృషి చేద్దాం



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** కాళేశ్వరం అవినీతి ఊబిలో డా మునిగిన బీఆర్ఎస్ ఒపార్టీ క్యాడర్ ని రక్షణ కవచనంలో వాడుకునేందుకు అగచాట్లు పడుతున్న హరీష్ రావు జగదీశ్ రెడ్డి ధర్మార్జున్ తెలంగాణ జాతిపిత తెలంగాణ ఉద్యమ సిద్ధాంత రూపశిల్పి ప్రొఫెసర్ జయశంకర్ మరియు ప్రజా యుద్ధ నౌక సామాజిక , ప్రజాస్వామిక తెలంగాణ స్వప్నికుడు గద్దర్ మరియు ప్రజాస్వామిక వాది జహీర్ అలీ ఖాన్ ల స్ఫూర్తితో ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణం కై కృషి చేద్దామని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యపేట నియోజకవర్గ ఇన్చార్జి ధర్మార్జున్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి గద్దర్ మరియు జహీర్ అలీ ఖాన్ ఈ 98ఈవర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు తెలంగాణ జన సమితి జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేవలం భౌతిక సరిహద్దుల కోసం వేరు కాదని రాష్ట్ర సాధన పోరాట నినాదం వెనుక ఎంతో సైదాంతిక భావజాల ఉద్యమ కూర్పు ఉన్నదని ఎంతో నిజాయితీతో తెలంగాణ సమాజం తెలంగాణను సాధించుకున్నదని ఆయన అన్నారు కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ లక్ష్యం వైపు అమరుల త్యాగాల ఆకాంక్షల సాధన వైపు అడుగులు వేయకుండా తొలి తెలంగాణ ప్రభుత్వ సారధి కేసీఆర్ అవినీతి బంధుప్రీతి రాజకీయ స్వార్థాలేలక్ష్యంగా పనిచేశాడని ఆయన విమర్శించారు నీళ్ల నిధుల కొరకు కొట్లాడి తెలంగాణ సాధించుకుంటే ఆ నీళ్ల మాటున కెసిఆర్ నిధుల కైంకర్యానికి పాల్పడ్డారని. ఫలితంగా తెలంగాణ ప్రాజెక్టులు అపహాస్యాన్ని లోనయ్యాయ నీ ఆయన అన్నారు. సరైన ప్రణాళికలు రూపొందించకుండా అంచనాలు పెంచి నిర్మించిన ప్రాజెక్టులు విపరీతంగా అవినీతి జరగడం మూలంగానే సరైన శాస్త్రీయ సాంకేతిక పద్ధతిలో నిర్మాణం చేపట్టకపోవడం మూలంగానే నేడు కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా మారిందనీ ఈ విషయాన్ని తెలంగాణ జన తెలంగాణ జేఏసీగా తెలంగాణ జన సమితిగా మేము మొదటి నుంచి చెబుతున్నప్పటికీ కెసిఆర్ పెడ చెవిన పెట్టి మమ్ములను అణచివేసే కుట్రలు చేశాడు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జ్యుడీషియల్ ఎంక్వైరీకమిషన్ తన నివేదిక ఇవ్వగానే ఇప్పుడు టిఆర్ఎస్ నాయకులు బొబ్బలు పెడుతున్నారని విమర్శించారు .ఇది కేవలం కమిషన్ ని గ్గ తేల్చిన అంశాలను పక్కతోవ పట్టించడానికి ఆపార్టీ క్యాడర్ ను రక్షణ కవచంగా వాడుకునే%శీ%దుకే మాజీ మంత్రులు హరీష్ రావు జగదీశ్వర్ రెడ్డి పవర్ పా యంటు ప్రజెంటేషన్ ల పేరుతో తమ నాయకుని మీద గౌరవ సెంటిమెంట్ ను రెచ్చ గొడుతూమరొకసారి కుట్రలు పన్ను తున్నారని ఆయన విమర్శించారు. అధికార దాహంతో ప్రజాస్వామిక రాజకీయాలను అవహేళన చేస్తూ అవినీతి పునాదుల మీద రాజకీయాలు చలామణి చేస్తున్న వారికి ఇప్పటికైనా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ఆ దిశగా జన సమితి పార్టీ ప్రయాణం చేస్తుందని ఆయన అన్నారు. ఎస్టీ సెల్ పట్టణ కన్వీనర్ దేవత సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి లీగల్ సెల్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు కుంచం చంద్రకాంత్, బాషబోయిన వేణు రాజు ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బచ్చల గురు గోపి రైతు జన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు పనుకోటి సూర్యనారాయణ ఎస్టీ సెల్ టౌన్ మైనార్టీ సెల్ పట్టణ కన్వీనర్ ర్ ఫరీద్ . ప్రవీణ్,గిరిశ షూ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఎందుకు ప్రారంభం కాలేదు

### బెల్లంపల్లి ప్రజలకు వెంటనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రం అందించాలి



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఎందుకు ఇవ్వడం లేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు.నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల్లో నిర్మాణాలు జరుగుతున్నప్పుడు బెల్లంపల్లిలో ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే స్పందించి వెంటనే లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి యువమోర్చా నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షుడిగా కంబాలపల్లి శశిధర్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బూర దిలీప్ గౌడ్, ఉప్పరిగూడ బిజెపి సీనియర్ నాయకులు రామిడి మహేందర్ రెడ్డి కంబాలపల్లి శశిధర్ రెడ్డిని బుధవారం రోజు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణవాది కీ. శే ప్రొపెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి....







**అక్షరవిజేత, దేవరకొండ :** స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ యందు బుధవారం తెలంగాణ వాది ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుక సందర్భంగా అయన చిత్రపటానికి కార్యదర్శి అంకం చంద్రమౌళి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ పూలమాల అలంకరించి, జ్యోతి వెలిగించి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే తన లక్ష్యముగా జీవితకాలం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేసినారు. కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చూడలేక పోవడం దురదృష్టకరం అన్నారు. అనంతరం సంఘ సభ్యులు ఏకుల సామ్యూల్ రిటైర్డ్ ఎంఈఓ 61వ పుట్టినరోజు వేడుక నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సామ్యూల్ మాట్లాడుతూ తన పుట్టినరోజుమా పెన్షనర్ సంఘం బాద్యులు గుర్తుచేసి జరుపుట నాకు ఆనందం కలిగించినది అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాటిశెట్టి నరసింహ,కోశాధికారి పంగునూరు లింగయ్య,కార్యవర్గ సభ్యులు కాచమళ్ళ చెన్నయ్య, ముసిని వీరయ్య అలంపల్లి శ్రీనివాసులు, ముషిని వీరయ్య, మౌలానా, బొడ్డుపల్లి లక్ష్మయ్య,లక్ష మనాచారి తదితరులు పాలుగోన్నారు.

# బేగంపేట మహిళా డిగ్రీ కళాశాలలో లిఫ్ట్, కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ఏఈడిపి కోర్సుల ద్వారా దోహదం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బేగంపేట మహిళా డిగ్రీ కళాశాలలో నూతనంగా నిర్మించిన లిఫ్ట్,కారిడార్ తో పాటు కంప్యూటర్ ల్యాబ్ ను ఉన్నత విద్య కళాశాలల కమిషనర్ శ్రీ దేవసేన ప్రారంభించారు. నైపుణ్యభివృద్ధిని పెంపొందించేందుకు డిగ్రీ కళాశాలలో నూతనంగా చేపట్టిన ఏ ఈ డి పి డిగ్రీ కోర్సులో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు దేవసేన చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేశారు. విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధిని పెంచడంతోపాటు సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రత్యేకంగా ఐదు కోర్సులను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో మారుతున్న సమీకరణాలకు అనుగుణంగా విద్యార్థులు సాంకేతికతను అందుపుచ్చుకోవాలని ఉన్నత విద్యా కళాశాల లో కమిషనర్ శ్రీ దేవసేన విద్యార్థులకు సూచించారు. ఏఈడిపి కోర్సులో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు దేవసేన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. సాంకేతిక యుగంలో నైపుణ్యాన్ని పెంచుకునే విధంగా డిగ్రీలో నూతన కోర్సులు అందుబాటులోకి రావడం విద్యార్థులు వాటిని అభ్యసించడం మూలంగా భవిష్యత్తు తరాలకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.లక్ష్య డిజిటల్ ద్వారా గేమ్ డెవలప్మెంట్ విద్య అందించడంతోపాటు రాష్ట్రంలోనే ప్రథమంగా ఈ కోర్సును బేగంపేట డిగ్రీ కళాశాలలో ప్రారంభించినట్లు తెలిపారు. వీడియో గేమ్స్ పరిశ్రమలో నిపుణుల నేతృత్వంలో శిక్షణ అందించి విద్యార్థినులకు సాధికారత కల్పించడం తో పాటు ఉద్యోగ అవకాశాలను కూడా ఇస్తున్నట్లు తెలిపారు.

# వాడ వాడలా పండుగగా ఎమ్మెల్యే శ్రీగణేష్ జన్మదిన వేడుకలు

### పలు చోట్ల హాజరైన శ్రీగణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ జన్మదినం సందర్భంగా బుధవారం నియోజకవర్గంలోని అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ ఈరోజు ఢిల్లీలో టిపిసిసి ఆధ్వర్యంలో చేపట్టిన మహా ధర్నాలో పాల్గొంటున్నందున నియోజకవర్గంలో అభిమానులకు, కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు నియోజకవర్గ వ్యాప్తంగా ఒక పండుగగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. పలు చోట్ల ఎమ్మెల్యే తనయుడు,శ్రీగణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ పాల్గొన్నారు. నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలలో, చర్చిలలో , మజీద్ లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేరిట పూజలు, ప్రార్థనలు నిర్వహించి వారికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నియోజకవర్గంలో పలు చోట్ల అన్నదానాలు, హాస్పిటల్స్ లో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ తనయుడు , శ్రీగణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ ఎమ్మెల్యే పట్ల ఇంత ప్రేమానురాగాలు చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, అభిమానులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

### ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం డిమాండ్










**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రైతు ఆత్మహత్య యత్నానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు బంజారా సేవా సంఘం బుధవారం ఫిర్యాదు చేశారు. భైరాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో పోడు భూమిలో వేసిన పంటపైన మందు పిచికారీ చేసి ప్రకాష్ అనే గిరిజనుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకోవానికి కారకులైన అధికారులపై చర్య తీసుకోవాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం (ఎఐబిఎస్ఎస్) ఆధ్వర్యంలో అటవీ శాఖ కార్యాలయం ముందు ధర్నా చేశారు. మోపాల్ మండల మాజీ జడ్పీటీసీ నరేష్ నాయక్ సారథ్యంలో మోపాల్ మండల గిరిజనులు ప్రకాష్ ఆత్మహత్య యత్నానికి కారకులైన వారిపై చర్య తీసుకోవాలని దక్షిణ మండలం అటవీ శాఖ అధికారి రాధిక కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ నరేష్ మాట్లాడుతూ మంగళవారం మోపాల్ వండలంలోని భైరపూర్ గ్రామనికి చెందిన ప్రకాష్ మోజిరామ్ నాయక్ తండా వద్ద తరతరాలుగా పోడు భూమలో సాగు చెస్తున్నారని గత ప్రభుత్వం గిరిజనులకు పట్టాలు ఇవ్వటంతో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. గిరిజన హక్కుల చట్టాన్ని ఉల్లంగిస్తూ అటవీ అధికారుల బృందం పంటలను నాశనం చేయడం సమంజసం కాదన్నారు. మొక్కజొన్న పంటపై గడ్డి మందు (హీర్బేడ్) పిచికారీ చెసి ప్రకాష్ కుటందానికి తీవ్ర నష్టం కలిగించారన్నారు. దీనిని జీర్ణించుకోలేక అటివిశాఖ అధికారుల తీరును నిరసిస్తూ అక్కడే ఉన్న గడ్డి మందును సేవించి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించడం తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామావత్ మోహన్ నాయక్, ప్రధానకార్యదర్శి కేతావత్ పీర్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పోల్ ను ఢీకొన్న బైక్ యువకుడి మృతి



**అక్షర విజేత :చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన గిరబోయిన అజయ్ (21) తండ్రి సంపత్ ముదిరాజ్ కులానికి చెందిన వ్యక్తి నవాబుపేట గ్రామం నుంచి తన స్వగ్రామమైన సుందరగిరికి మోటార్ సైకిల్పై వస్తుండగా, రాజ్యాంగ స్తూపం సమీపంలో అదుపు తప్పి విద్యుత్ పోల్ను ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై సంఘటన స్థలంలోనే మృతిచెందాడనీ ఎస్. ఐ సాయి కృష్ణ తెలిపారు.అజయ్కు ఇద్దరు చిన్న కుమార్తెలు ఉన్నారు. భార్య రవళి ఫిర్యాదు మేరకు చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు

# మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి

### ప్రజాయుద్ధనౌక గద్దర్ వర్ధంతి కార్యక్రమాలు





**అక్షర విజేత ఖమ్మం:** ఘనంగా తెలంగాణ రాష్ట్ర పోరాట యోధులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం మరియు ప్రజా కవి,యుద్ధనౌక గద్దర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయంలో మన యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ , ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు , ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు , నగర అధ్యక్షులు నరాల నరేష్ , తుంపాల కృష్ణమోహన్ , లతీఫ్,కమతం రామకృష్ణ ,దండా ప్రసాద్,బొమ్మ ఉదయ్,కుక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# వన్ వాయిస్... వన్ విజన్... యునైటెడ్ బీసీ నినాదంతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద టీపీసీసీ మహా ధర్నా

### ధర్నా లో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే నినాదంతో బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా చేపట్టారు. ఈ మహా ధర్నా ముఖ్య ఉద్దేశం దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా,ఉద్యోగాల పరంగా సమున్నత స్థానం కల్పించాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేసేలా ఇండియా కూటమి ఆధ్వర్యంలో వాయిదా తీర్మానాలు, జంతర్ మంతర్ వద్ద ధర్నా, రాష్ట్రపతిని కలిసి మెమోరాండం సమర్పించే కార్యక్రమాలలో భాగంగా మహాధర్నా నిర్వహించారు .ఈ మహా ధర్నాలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ,లోక్ సభా పక్ష నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లు మరియు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ,కార్పొరేషన్ చైర్మన్లు, భారీ ఎత్తున బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్పల్లిలో రక్షాబంధన్ వేడుకలు- కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్కు బ్రహ్మకుమారి ఉమా అక్క రాఖీ కట్టిన వేడుక



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్లోని మల్లికార్జున్ కాలనీ రోడ్ నెంబర్ 3 లో రక్షాబంధన్ వేడుకలు ఆధ్యాత్మికంగా సాగాయి. ఓం శాంతి బ్రహ్మకుమారి మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మకుమారి ఉమా అక్క ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో సాంప్రదాయబద్ధంగా రాఖీ కట్టి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది సోదరి, సోదరుడి మధ్య బంధాన్ని గుర్తు చేసే పర్వదినమని అన్నారు. బ్రహ్మకుమారి సంస్థ ప్రేమతో, సాత్వికతతో జరిపే రాఖీ వేడుకలు మనసుకు ఆనందాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, మహిళలు, బ్రహ్మకుమారి సత్సంగ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

### మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్





**అక్షరవిజేత. దేవరకొండ :** ప్రతి ఒక్కరు వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం కొండమల్లెపల్లి మండలం గౌరికుంట తండాలో వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలమర్చుకోవాలని అని ఆయన అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులిసిరం, మాజీ సర్పంచ్ రమావత్ దీప్ల నాయక్,రమావత్ రమేష్,రమావత్ కృష్ణ,పెద్దిశెట్టి సత్యం, వెంకటయ్య,శివ తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల సందర్భంగా



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా పోలీస్ కార్యాలయం నందు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగినది, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి ఘటించారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి లు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఏ ఓ మంజు భార్గవి, ఆర్ డీస్పీ నరసింహ చారి, సీసీస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది ఉన్నారు

# జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొని నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అహర్నిశలు పాటుపడిన గొప్పవ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. స్వరాష్ట్ర ఏర్పాటే ఏకైక లక్ష్యంగా తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘాని ముందుకు తీసుకెళ్దాం

## వనపర్తి జిల్లా పట్టణ అధ్యక్షుడు బచ్చురాము



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వనపర్తి జిల్లా పట్టణ అధ్యక్షుడు బచ్చురాము ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా ఆర్యవైశ్య సంఘానికి గౌరవ అధ్యక్షునిగా పూరి బాలరాజు ను నియమించారు వనపర్తి జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షుడిగా శ్రీరాములును, జిల్లా ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రెటరీగా వెంకటేశ్వర్లు ను నియమించారు ఈ కార్యక్రమానికి జిల్లా ముఖ్యఅతిథి అధ్యక్షుడు మాట్లాడుతూ వనపర్తి దాదాపు పదివేల జనాభా కలిగిన వనపర్తిలో అందరూ కలిసికట్టుగా ఉండి మన యొక్క ఆలయాన్ని కాపాడుకుంటూ మరి మన యొక్క ఆర్యవైశ్య సంఘ కులాన్ని గౌరవంగా ముందుకు తీసుకువెళ్లాలని సూచన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోగులాంబ జిల్లా అల్లంపూర్ నిత్య అన్న సత్రం ఉపాధ్యక్షుడిగా మారం బాలేశ్వరయ్య, రవి, లగి శెట్టి సాయి ప్రసాద్,లెగిసెట్టి కందికొండ సాయిరాం, అశోక్, పిన్నం నరేందర్,వసంత మహిళా అధ్యక్షురాలు, కటకం శ్రీధర్ పాల్గొనడం జరిగింది.

# బంటు వారి నూతన గృహప్రవేశం

## హాజరైన ప్రముఖులు రాజకీయ నాయకులు నేతలు









**అక్షర విజేత, తాండూర్ :** తాండూర్ పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు బంటు మల్లప్ప నూతన గృహప్రవేశం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వేడుకలకు పలు రాజకీయ నాయకులు ప్రముఖులు నేతలు బంధుమిత్రులు హాజరయ్యారు ఈ మేరకు తాండూర్ కాంగ్రెస్ నాయకులు ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరై బంటు మల్లప్ప లక్ష్మీ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గృహప్రవేశానికి హాజరైనా పట్నం మహేందర్ రెడ్డి కుమారుడు రి నిష్ రెడ్డి కాసాని వీరేశం అడిషనల్ మాజీ ఎస్పీ మధుసూదన్ రావు హైదరాబాద్ గ్రేటర్ సీనియర్ నాయకులు విజయ్ కుమార్ యాదవ్ సాయి పుత్ర హెూమ్స్ ప్రతినిధి భవనాల శంకర్ యాదవ్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు విజయలక్ష్మి స్వప్న పర్మల్లా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రత్నమాల నర్సింలు మాజీ డిపిసి సభ్యులు పట్లల్ల నర్సింలు. తీయ బీసీ సభ్యులు రాజ్ కుమార్ బిజెపి నేతలు యు రమేష్ కుమార్ నాగారం మల్లేశం అంతారం లలిత భద్రేశ్వర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్దుల్ రావు ప్రభాకర్ గౌడ్ రాజ్ కుమార్ మదనసింహారెడ్డి యువ నాయకులు బంటువేను బాతుల నాగు వికాస్ జోషి మాజీ కౌన్సిలర్లు పలు పార్టీల చెందిన మాజీ ప్రజాప్రతినిధులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై నూతన గృహప్రవేశం లో పాల్గొన్నారు పూజలో అక్షింతలు తీర్చుకున్నారు అనంతరం విందు భోజనంలో పాల్గొన్నారు అనంతరం ఇందులో పాల్గొన్నారు రాజకీయ పార్టీల నాయకులు వ్యాపారస్తులు బంధుమిత్రులు అభిమానులతో పండు మల్లప్ప కొత్త ఇంట్లో అంగడి నెలకొంది

# కుషాయిగూడ పాత కూరగాయల మార్కెట్ కు భారీగా నిధుల మంజూరు

## ఉప్పల్ ఎమ్మెల్యే నీ కలిసిన కుషాయిగూడ మార్కెట్ కమిటీ సభ్యులు..



**అక్షర, విజేత కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలసిన కమిటీ సభ్యులు.చర్లపల్లి డివిజన్‌లోని కుషాయిగూడ పాత కూరగాయల మార్కెట్‌కు మంచి రోజులు రానున్నాయి అని ఎమ్మెల్యే బండారిలక్ష్మారెడ్డితెలిపారు.శిథిలావస్థకు చేరిన మార్కెట్‌కు కొత్త రూపం ఇచ్చేందుకు రూ.55 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో మార్కెట్‌ను అభివృద్ధి చేయనున్నారు.నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి మార్కెట్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ ,మార్కెట్ అధ్యక్షులు వాకిటి శ్రీనివాస్ రెడ్డి,రమేష్ గౌడ్ ,ఎం రాజీ రెడ్డి,బి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై రామారావుకు జర్నలిస్టుల ఘన సన్మానం

## సేవా కార్యక్రమాలలో ఎస్సై కృషి అభినందనీయం.



**అక్షర విజేత తల్లాడ:** వైరా ఎస్సై పి రామారావును జర్నలిస్టులు ఘన సన్మానం నిర్వహించారు. ఎస్సై తన విధులు నిర్వహిస్తూ సమాజ సేవ కార్యక్రమంలో ఆయన చేస్తున్న సేవలు కృషి ఎంతో అభినందనీయమని, వికలాంగులకు కృత్రిమ కాలును ఏర్పాటు చేయటం, పలువురు మానసిక వికలాంగులను ఆశ్రమంలో చేర్పించడం ఆయన చేస్తున్న సేవలకు గాను బుధవారం తల్లాడ పట్టణ పరిధిలోని జివిఆర్ గార్డెన్లో నిర్వహించిన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఎస్సై రామారావును ఘనంగా సన్మానించారు.

# బీసీల రిజర్వేషన్ బిల్లును చట్టసభల్లో ప్రవేశపెట్టి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకుల పల్లి భూపతిరెడ్డి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బీసీ రిజర్వేషన్ బిల్లును చట్టసభల్లో ఆమోదించి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించడానికి ఇండియా కూటమి కృషి చేస్తుందని భూపతిరెడ్డి అన్నారు. బుధవారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన కాంగ్రెస్ మహాధర్నాలో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు. బీసీల రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటం చేస్తామని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కొరకు ఎంతటికైనా పోరాడుతామని అన్నారు. బిసి రిజర్వేషన్లు సాధించే వరకు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ మహా ధర్నాలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి బీసీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్వతాలను అభినందించిన హెచ్.సి.యు. వీసీ. బి.జె. రావు



**అక్షరవిజేత. దేవరకొండ :** పంబాల కులానికి ప్రత్యేకమైన సంప్రదాయ కళా రూపమైన పంబ కళపై నేరేడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన పంబాల పర్వతాలు జరిపిన లోతైన పరిశోధనకు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుంచి విశేష అభినందనలు లభించాయి. పంబాల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక స్థితిగతులను సాంప్రదాయ కళల దృష్టికోణంలో విశ్లేషిస్తూ, ఈ పరిశోధన నూతన కోణాన్ని ప్రతిపాదించింది. ఎన్నో ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన పంబాల వారు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రంగా తీసుకుని, పర్వతాలు పేదరిక నిర్మూలన, ఆహార భద్రత, నాణ్యమైన విద్య శాశ్వత పరిష్కారాల వంటి అంశాలను విశ్లేషించారు. పంబ కళలను ప్రోత్సహించే కార్యక్రమాల ద్వారా పంబాల వంటి వెనుకబడిన కులాలకు ఆదాయ వనరులు కలిగే అవకాశం ఉందని, తద్వారా వారసత్వ కౌశల్యాలు కాపాడబడతాయని ఈ పరిశోధనలో పేర్కొనబడింది. ఆర్థిక స్థిరత పెరిగితే పౌష్టికాహార సమస్యలు తగ్గిపోతాయని, విద్యా అవకాశాలు పెరిగితే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. పట్టణీకరణ నేపథ్యంలో వంశ పారంపర్యంగా వస్తున్న కళలు రూపాంతరం చెందుతున్న పరిస్థితిలో, వాటిని రక్షించటం అత్యవసరమని ఈ పరిశోధన సూచిస్తోంది. ఈ పరిశోధనను పూర్తిగా పరిశీలించిన అనంతరం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి. జె. రావు ఈ అధ్యయనం ప్రజల జీవనవిధానాన్ని, వారసత్వ కళలను అభివృద్ధి లక్ష్యాల దృష్టిలో నిలుపుతూ చేసిన అరుదైన ప్రయత్నం" అని ప్రశంసించారు. తెలుగు శాఖాధ్యక్షులు ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు ఈ పరిశోధనను సాంప్రదాయ కళల పరిరక్షణకు మార్గదర్శిగా నిలుస్తుంది అని అభివర్ణించారు.పరిశోధనకు పర్యవేక్షకులుగా వ్యవహరించిన డా. దార్ల వెంకటేశ్వరరావు ఈ అధ్యయనం విచారశీల అధ్యయనాలకు ఓ మైలురాయి అని అభిప్రాయపడ్డారు. దక్షిణ భారతదేశంలో పర్యటించి నిబద్ధతతో ఈ పరిశోధనను పూర్తి చేసినందుకు పర్వతాలను విశ్వవిద్యాలయ వర్గాలు హృదయపూర్వకంగా అభినందించాయి. సాంప్రదాయ కళలను ఆధారంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో వాటి పాత్రను ఆవిష్కరించే ఈ తరహా పరిశోధనలు, అట్టడుగు వర్గాల చైతన్యానికి ప్రేరణగా నిలవనున్నాయని విద్యావేత్తలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు

# ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి-కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి




సత్యనగర్ కాలనీలో రూ.కోటి 50 లక్షలతో పనుల పరిశీలన..



**అక్షర విజేత, ఉప్పల్:** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుములరజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. సత్యానగర్ కాలనీ లో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.కోటి 50లక్షల నిధులను మంజూరు చేయించి పనులను చేపట్టామన్నారు. ఉప్పల్ డివిజన్ లోని సత్యానగర్ కాలనీలో నిర్మాణం చేస్తున్న సీసీ రోడ్డుతో పాటు ఇతర అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ పరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు. డివిజన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ. 8 కోట్లతో సూపర్ సక్కర్ అనే యంత్రంతో పూడికతీత పనులను చేపట్టామని ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ తరహా పనులను ఉప్పల్ డివిజన్‌లోనే చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో సత్యనగర్ కాలనీ అధ్యక్షులు కాటేపల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కుశంగళ సతీష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ పోగుల సంజీవ్ రెడ్డి, ట్రెజరర్ శివ కుమార్,కుశంగళ వెంకటేష్ ముదిరాజ్, కృష్ణ మోహన్, చంద్ర శేఖర్, శివ రామ్, బీరప్ప, భాను, రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈగ అంజన్న, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,అలుగుల అనీల్ కుమార్, జనగాం రామకృష్ణ,భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**టేక్మాల్(మెదక్) అక్షర విజేత :-** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి బిడ్డ పుట్టిన గంటలోపే పసుపు రంగు చిక్కటి పాలు(ముర్రుపాలు) శిశువుకు అమృతం లాంటిదాని,తల్లిపాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఎంతో అవసరమని ఐసిడిఎస్ ఎల్లుపేట సెక్టర్ సూపర్వైజర్ శ్రీశైలామ్మ అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయని తల్లి పాల వారోత్సవాల సందర్భంగా మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వెల్పుగొండ అంగన్ వాడి మొదటి కేంద్రంలో బుధవారం ఆమె తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి అంగన్వాడి కేంద్రంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదుగుదలకు ఉపయోగపడతాయన్నారు. చాలా మంది తల్లులు పిల్లలకు తేనె, నీళ్లు వంటివి పడుతుంటారని, అలా చేయడం వల్ల బిడ్డ అనారోగ్యానికి గురవుతారన్నారు. రెండేళ్ల నుంచి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని అందించాలన్నారు. ప్రతి పల్లెలోనూ తల్లిపాల ప్రాముఖ్యతపై చర్చ జరగాలని, ఇందుకు అంగన్వాడి టీచర్లు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని సూచించారు. పిల్లల్లో వ్యాధినిరోధకశక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్నారు. మండల, గ్రామస్థాయిల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించి, తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాఘవేందర్, అంగన్వాడి టీచర్ సంగమణి, ఏఎన్ఎం కృష్ణవేణి, ఆశ వర్కర్ దివ్య, కిషోర్ బాల బాలికలు, గర్భిణీలు, బాలింతలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ం

# మొక్కజొన్న పంట కు గడ్డి మందు స్ప్రే మనస్థాపం చెంది రైతు ఆత్మహత్యాయత్నం



**అక్షరవిజేత,గాంధారి :** గాంధారి మండలంలోని సీతాయిపల్లి గ్రామానికి చెందిన కుర్ర చిన్న మల్లయ్య సుమారు 4 ఎకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అటవీ భూమిలో 30 సంవత్సరాల నుండి భూమి సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ సంవత్సరం ఆ భూమిలో మొక్కజొన్న వరి పంటలను సాగు చేశాడు. అయితే ఈరోజు ఉదయం ఫారెస్ట్ అధికారులు వచ్చి వరి పంటపై గడ్డి మందు స్ప్రే చేయడం జరిగింది. దీంతో వారి పంట పూర్తిగా నాశనం అయ్యింది. ఫారెస్ట్ అధికారులు చిన్న మల్లయ్య పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా బాధితులు మల్లయ్య కూడా ఫారెస్ట్ అధికారులపై కంప్లైంట్ చేయడానికి పోలీస్ స్టేషన్ కు వెళ్లడం జరిగింది. అయితే మనస్థాపన చెందిన చిన్న మల్లెయ్యా పోలీస్ స్టేషన్ ఆవరణలో గడ్డి మందు తాగడం జరిగింది. దీంతో వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించగా అక్కడినుండి మెరుగైన వైద్యం నిమిత్తం కామారెడ్డి జిల్లా ఏరియా ఆసుపత్రికి, అక్కడి నుండి ఎల్లారెడ్డిపేటకు తరలిస్తున్నామని బాధితుని తమ్ముడు కొడుకు శ్రీకాంత్ వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ డబ్బులు ఇవ్వలేదన్న కారణంగానే మల్లయ్య పొలంపై ఫారెస్ట్ అధికారులు గడ్డి మందు పిచికారు చేశారని ఆరోపించారు. మండలంలో వేలాది ఎకరాలలో అటవీ భూముల్లో పంటలు పండిస్తుంటే సప్పుడు చేయని అటవీ శాఖ అధికారులు డబ్బులు ఇస్తే పంట పండించుకో లేదంటే గడ్డిమంది పిచికారి చేస్తాం అంటూ బెదిరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. పూర్తి వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేస్తాం: ఎఫ్ ర్ ఓ హేమ చందనఎఫ్ ఆర్ ఓ హేమచంద్రను వివరణ కోరగా ఇదివరకే రెండు మూడు సార్లు చెప్పమని అయిన వినకుండా మొక్కజొన్న పంట వరి పంట వేయడం జరిగిందని చెప్పిన వినకుండా ఇలా చేయడంతో మా సిబ్బంది గడ్డి మందు పిచికారు చేశారని నేను సెలవుల్లో ఉన్నానని ఈ విషయం నాకు తెలియదని ఆమె తెలిపారు అయితే బాధితుని పూర్తి వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసే అంశం గురించి తెలియజేస్తామని అన్నారుంం

# ప్రొఫెసర్ జయశంకర్ ఆత్మనివేదిత నాయకుడు,

## జయశంకర్ జయంతి వేడుకలో

## అదనపు కలెక్టర్ రాంబాబు.



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అర్పించుకున్న ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఓ ఆత్మనివేదిత నాయకుడని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన జయశంకర్ జయంతి వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామ శివారులో 1934 ఆగస్ట్ 6న జన్మించిన జయశంకర్ వివిధ భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉన్నట్టు తెలిపారు. ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పొందిన ఆయన కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయునిగా, రిజిస్ట్రార్‌గా, వైస్ ఛాన్సలర్‌గా పదవులు నిర్వహించారని గుర్తుచేశారు.1969 తెలంగాణ ఉద్యమంలో, నాన్ ముల్కీ ఉద్యమంలో, 'సాంబార్-ఇడ్లీ గో బ్యాక్' వంటి ఉద్యమాల్లో సైతం ఆయన పాల్గొన్న విషయాన్ని రాంబాబు వివరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవశ్యకతపై పలు గ్రంథాలు రచించిన జయశంకర్, జీవితాంతం బ్రహ్మచారిగా గడిపిన విషయం ప్రత్యేకంగా చెప్పుకోవలసినదని అన్నారు.తెలంగాణ సాధనను తన కళ్లారా చూడాలని ఆకాంక్షించిన ఆయన 2011 జూన్ 21న మృతి చెందారు. ఆయన జ్ఞాపకార్థంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాను ఏర్పాటు చేయడం గర్వకారణమని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిఎచ్.హన్మంత రెడ్డి ,డి .ఇ సత్యారావు సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,టీపీఓ ఉయ్యాల సోమయ్య ,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ,

# కస్తూరిబా గురుకుల పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

## పాఠశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని: సబ్ కలెక్టర్ కిరణ్మయి

## విద్యార్థినులతో దురుసుగా మాట్లాడితే కఠిన చర్యలు

## పాఠశాలలో బయట వ్యక్తుల ప్రమేయం ఉండకూడదు





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల పాఠశాలను సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల, పాఠశాల సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ప్రతిరోజు సిబ్బంది హాజరయ్యే విధంగా చూడాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున విష జ్వరాలు ప్రబలకుండా సరైన శానిటేషన్ పాటించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. విద్యార్థినులతో దురుసుగా మాట్లాడే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని మండల అధికారులకు ఆదేశించారు. పాఠశాలలో బయట వ్యక్తుల ప్రమేయం ఉండరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ రాగిణి, తదితరులు పాల్గొన్నారు.

# మదర్ ట్రీ రక్షబంధన్ కార్యక్రమము నిర్వహణ





## మున్సిపల్ కమీషనర్ సిఏచ్ హన్మంత రెడ్డి హెడ్మాస్టర్ గోలి పద్మ,

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** వనమహోత్సవము కార్యక్రమము లో భాగంగా సూర్యాపేట పట్టణం లోని పిఎం శ్రీ జడ్పీ హైస్కూల్ సూర్యాపేట నందు మదర్ ట్రీ రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలకు పాఠశాల విద్యార్థుల చే రక్షబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అధితి గా హాజరు అయిన మున్సిపల్ కమీషనర్ సిఏచ్ హన్మంత రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతము వాతావరణంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్న తరుణంలో సకాలంలో వర్షాలు కురవకం పోవడంతో ఆహార పదార్థాల ఉత్పత్తి ఇతర పంటల దిగుబడి తగ్గుతుందని భూగర్భ జలాలు అడుగంటి పోతున్నందున ప్రజలు చెట్లను పెంచడం వాటిని సంరక్షించాలి అని అన్నారు, ఈకార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ గోలి పద్మ, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ సోమయ్య శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు

# దళిత బహుజన పీడిత వర్గాల ప్రజా గొంతుక ప్రజాయుద్ధనౌక గద్దర్

## సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు



**అక్షరవిజేత మహబూబాబాద్ :** ప్రజా యుద్ధ నౌక గద్దర్ రెండో వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాయుద్ధనౌక గద్దర్ కు నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి గుగులోత్ కిషన్ నాయక్ గారు గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ గద్దర్ అత్యంత పేదరికంలో దళిత కుటుంబంలో జన్మించి అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే ఆర్ఈసి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతూ ఆర్ఎస్ యు విద్యార్థి సంఘంలో పనిచేస్తూ అనేక కార్యక్రమాలలో పాల్గొనడం పాల్గొనటంతో పాటు తెలంగాణలో దళిత గిరిజన బహుజన పీడిత వర్గాల కోసం కాలుకి గజ్జ కట్టుకొని గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకై నిలబడ్డారు. ఉద్యమాల్లో పనిచేస్తున్న బ్యాంకు ఉద్యోగాన్ని సంపాదించి కొంతకాలం పనిచేసిన అనంతరం విప్లవ ఉద్యమాలకు ఆకర్షితులై కొన్ని సంవత్సరాలపాటు అజ్ఞాత జీవితం గడిపారు తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పాట రూపంలో రూపంలో తెలంగాణ ప్రజల గొంతుకగా చివరి వరకు నిలబడ్డారని తన జీవితాంతం ప్రశ్నించే గొంతుగా కిందివర్గాల హక్కుల కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సామ పాపన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు దొడ్డేల రామ్మూర్తి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి భూక్య శ్రీనివాస్ గిరిజన హక్కుల సంఘం జిల్లా కన్వీనర్ వాసం ఆనంద్ అడ్వకేట్ జరుపుల బుద్ధియా నాయక్ డిప్యూటీ తాసిల్దార్ ఉప్పలయ్య భగత్ సింగ్ స్టడీ సర్కిల్ చేకూరి గణేష్,చెన్నూరి వెంకన్న,గడి సందు రామన్న,రసమాల ఎల్లయ్య, దుర్గి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి భేష్





## రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ కితాబు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి భేషుగ్గా ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ సెక్రటరీ, మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ.గౌతమ్ జిల్లా యంత్రాంగం పనితీరును ప్రశంసించారు. ప్రత్యేకించి గడిచిన రెండు నెలల నుంచి ఇళ్ల నిర్మాణాలలో జిల్లా గణనీయమైన వృద్ధి సాధించిందని, రెండవ విడత ఇళ్ల మంజూరీ, గ్రౌండింగ్ లో ఆశించిన స్థాయి కంటే ఎక్కువ పురోగతి సాధించారని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిని, సంబంధిత శాఖల అధికారులను అభినందించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీపీ.గౌతమ్ బుధవారం నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి మండలం తిర్మన్ పల్లి, డిచ్పల్లి మండలం ఘన్ పూర్ గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్దిదారులను కలిసి ఉచితంగా ఇసుక సరఫరా, బిల్లుల చెల్లింపులు, మేస్త్రీల చార్జీలు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా దశల నిర్మాణాలను బట్టి వెంటదివెంట బిల్లులు చెల్లిస్తున్నామని, త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై మున్సిపల్ కమిషనర్లు, ఎం.పీ.డీ.ఓలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో హౌసింగ్ ఎం.డీ గౌతం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల క్షేత్రస్థాయి పరిస్థితి గురించి ఒక్కో మండలం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎం.డీ కి వివరించారు. జిల్లా వ్యాప్తంగా 19,306 ఇళ్ళను కేటాయించాలని లక్ష్యం కాగా, 17,291 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. వాటిలో 9,360 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, 5,541 ఇండ్ల నిర్మాణాలు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని అన్నారు. వీటిలో 4,647 ఇండ్లు బేస్మెంట్ దశలో, 665 ఇండ్లు గోడల దశలో, 229 గృహాలు స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని తెలిపారు. ఆయా దశల నిర్మాణాలను పరిశీలిస్తూ, లబ్దిదారులకు వెంటవెంటనే బిల్లులు మంజూరు చేయడం జరుగుతోందని అన్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం అందిస్తూ, నిర్మాణ పనులు చేపట్టేలా అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 2,637 మంది లబ్దిదారులకు రూ. 30.07 కోట్ల రుణాలు ఇప్పించామని, లబ్దిదారులను తామే రుణం కోసం సంప్రదిస్తూ, కొత్త వారికి మహిళా సంఘాలలో సభ్యత్వం కల్పిస్తూ రుణ సదుపాయం వర్తించేలా చొరవ చూపుతున్నామని అన్నారు. ఫలితంగా లబ్దిదారులు ఇంటి నిర్మాణాలకు ఆశించిన స్థాయిలో ముందుకు వస్తున్నారని తెలిపారు. అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నప్పటికి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సుముఖంగా లేని వారి నుండి రాతపూర్వకంగా లేఖలు తీసుకుని, వారి స్థానంలో అర్హులైన ఇతరులకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డీ వీ.పీ.గౌతమ్ మాట్లాడుతూ, అర్హులైన వారి పేర్లు ఇందిరమ్మ లబ్దిదారుల జాబితా నుండి రద్దు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా పూరి గుడిసెలు, పక్కా ఇల్లు లేని వారిని ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు హితవు పలికారు. ఇందిరమ్మ కమిటీల సహకారం తీసుకుని అర్హులైన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని సూచించారు. అదే సమయంలో అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకుండా నిశిత పరిశీలన జరపాలని, ఈ విషయంలో ఎవరి ఒత్తిళ్లకు కూడా తలొగ్గకుడదని ఎం.డీ గౌతమ్ స్పష్టం చేశారు. ఇళ్ళ మంజూరీలో ఏ చిన్న తప్పిదం జరిగినా, అందుకు సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య తలెత్తకుండా హౌసింగ్ అధికారులు తహసిల్దార్లు ఎంపీడీవోలతో సమన్వయం చేసుకొని ఉచితంగా ఇసుక టోకెన్లు అందించాలని, ప్రభుత్వం నిర్ణయించిన మేరకే రవాణా చార్జీలు వసూలు చేసేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. దీనివల్ల ఇంటి నిర్మాణంలో లబ్ధిదారుల పైన ఎక్కువగా ఆర్థిక భారం పడకుండా ఊరటను అందించినట్లు అవుతుందని అన్నారు. కంకర, ఐరన్, సిమెంటు, ఇటుకలు ఇతర సామాగ్రి నిర్ణీత ధరలకే లబ్దిదారులకు అందించేలా మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ చర్యలు తీసుకోవాలని, మేస్త్రీలు నిర్ధారిత రుసుమును మాత్రమే నిర్మాణ చార్జీల కింద తీసుకునేలా చూడాలన్నారు. ఇందిరమ్మ బిల్లుల చెల్లింపులకు ఎలాంటి నిధుల కొరత లేదని, వారం వారం లబ్దిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో తలెత్తున్న సాంకేతిక సమస్యలను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరిగిందని అన్నారు. బ్యాంకు అకౌంట్ నెంబర్, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్, పేర్ల నమోదు వంటి వాటిలో తప్పిదాల కారణంగా బిల్లుల చెల్లింపులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉండడంతో ఆధార్ కార్డు



ఆధారంగా చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. లబ్దిదారుల ఆధార్ కార్డు లింక్ అయి ఉన్న బ్యాంకు ఖాతాలోకి బిల్లు మొత్తం జమ అవుతుందని, వచ్చే వారం రోజులలోపు ఈ ప్రక్రియ అమలులోకి రానుందని ఎం.డీ గౌతమ్ వెల్లడించారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ పోర్టల్ లో వెంటవెంటనే అప్లోడ్ చేయాలని, జియో ట్యాగింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అర్బన్ ప్రాంతాలలో రెండు పడక గదుల అసంపూర్తి నిర్మాణాలను చేపట్టేందుకు, మౌలిక సదుపాయాల కల్పన కోసం అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టికి వచ్చిన పలు సాంకేతిక ఇబ్బందులను ఎం.డీ దృష్టికి తేగా, వాటిని తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అభయహస్తం కాలనీలో 4.32 ఎకరాల ప్రభుత్వ స్థలంలో జీ3 విధానంలో ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి లబ్దిదారులకు అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ఇందిరమ్మ లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా కృషి చేయాలని హౌసింగ్ ఎం.డీ గౌతమ్ సూచించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, జెడ్పి సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, హౌసింగ్ జిల్లా పీ.డీ పవన్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ ఈ.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీఓలు, హౌసింగ్ ఏ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్య ప్రతీకలు జయశంకర్ గద్దర్.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** సామాజిక చైతన్యానికి ప్రతీకలుగా ఆచార్య జయశంకర్, ప్రజాయుద్ధ నౌక గద్దర్ నిలిచారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం ఆచార్య జయశంకర్ జయంతి, గద్దర్, వర్ధంతుల సందర్భంగా గౌరవప్రదంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఖాదర్ పాష మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం, సమానత్వం కోసం, తెలంగాణ ప్రజల భావితరాల కోసం పరితపించిన మహనీయులే జయశంకర్, గద్దర్ వారి ఆశయ సాధన దిశగా టీజేఎస్ శ్రేణులు నిరంతరం పని చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమ నాయకులు రమేష్, శాంతారాం నాయక్. జన సమితి టౌన్ ప్రధాన కార్యదర్శి, వంశీ ఏఐఎస్ఎఫ్ పుష్ప కుమార్, వికలాంగుల టౌన్ అధ్యక్షులు. గంధం చంద్రయ్య,మైనార్టీ నాయకులు బలేమియా, అబ్బాస్ మియా, కృష్ణ వికలాంగుల జిల్లా కార్యదర్శి, అర్జున్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గో పేడతో రాఖీలే వాడండి

## మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి



**అక్షర విజేత. తాండూరు :** గోపెడతో తయారుచేసిన రాఖీలను ఉపయోగించి మన సంస్కృతి సాంప్రదాయాలను నిలబెట్టాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దీర్ఘాయుష్షు అనే సంస్థ గో పేడతో రాఖీలు, స్వాతంత్ర దినోత్సవ బ్యాచి లు, వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారని అన్నారు. ఈ గో పేడ ద్వారా తయారుచేసే రాఖీలను ఉపయోగించి సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంతో పాటు ప్రకృతి కాపాడిన వారం అవుతామని అన్నారు. కావున గోపిడితో తయారు చేసే వస్తువులను వాడాలని తెలియజేశారు రాఖీ పౌర్ణమి సందర్భంగా గో పేడ రాఖీలను వినియోగించుకోవాలని తెలియజేశారు.

# కొత్త బస్టాండ్ నుంచి శంకర్ విలాస్ సెంటర్ వరకు షాప్ బోర్డులను తొలగిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, మున్సిపల్ సిబ్బంది

## ట్రాఫిక్ నుంచి విముక్తి కల్పిస్తూ తనకంటూ ముద్ర వేసుకుంటున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న ప్రజలకు, వాహనదారులకు ఉపశమనం కలిగించే విధంగా సూర్యాపేట మున్సిపల్ సిబ్బంది, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సమన్వయంతో కలిసి ట్రాఫిక్ సమస్య నుంచి ప్రజలను విముక్తి కలిగిస్తున్నారు. ఈ బోర్డు లు తొలగించడం పట్ల పట్టణ ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే దంతాలపల్లి సూర్యాపేట రోడ్డు మీదుగా సూర్యాపేటకు వచ్చే మార్గంలో విపరీతంగా భారీ వాహనాలు పోలీస్ సిబ్బంది రోడ్డు డైవర్షన్ చేయక పోవడంతో అనవసరంగా వాహనాలు పట్టణంలోకి ప్రవేశించి ట్రాఫిక్ సమస్యను సృష్టిస్తున్నాయి దానివల్ల దుమ్ము, ధూళి తో పాటు ట్రాఫిక్ సమస్యతో సూర్యాపేట పట్టణానికి రోజుకు వేలాదిమంది సొంత పని నిమిత్తం వస్తుంటారు. కాబట్టి భారీ వాహనాలను డైవర్షన్ చేసి ప్రజలకు ఉపశమనం కలిగించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# షీ టీం భరోసా కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఏఎస్పీ చిత్తరంజన్ ఆదేశాల మేరకు రెబ్బెన మండలం గోలేటి సింగరేణి హై స్కూల్లో షీ టీం భరోసా కేంద్రం సంయుక్తంగా మహిళా భద్రతపై అవగాహన కల్పించాయి ఈ కార్యక్రమంలో భరోసా ఎస్సై తిరుమల విద్యార్థినులకు సైబర్ క్రైమ్ డయల్ 100 లైంగిక వేధింపులపై చట్టాలు వివరించి వేధింపులు ఎదురైతే ఫిర్యాదు చేయాల్సిన నంబర్లను సూచించారు

# పిడుగుపాటుతో ఎద్దు మృతి వాంకిడి మండలంలో విషాదం



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీం వాంకిడి మండలంలోని బాంబర గ్రామంలో బుధవారం రైతు లోబడే బాబురావు పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా పిడుగుపాటుకు గురైంది ఈ దుర్ఘటనలో బాబురావుకు చెందిన ఒక ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది ఈ ఘటనతో రైతు కుటుంబం తీవ్ర ఆర్థికంగా నష్టపోయింది తమ జీవనాధారం కోల్పోయిన బాబురావుకు అధికారుల నుండి పశునష్టం పరిహారం అందించాలని గ్రామస్థులు రైతులు కోరుతున్నారు

# ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన మున్సిపల్ సిబ్బంది



**అక్షర విజేత,కీసర నాగారం:** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్వి నగర్ రోడ్ నెంబర్ 4 మెయిన్ రోడ్డు ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా మున్సిపాలిటీ వాళ్ళ లోపట్నుంచి క్లీన్ క్లీన్ చేశారు కానీ తీసి బయట వేసిన చెత్త అక్కడే ఉన్నది దానిని తీసి వేయ్యకుండా అక్కడే అక్కడే ఉంచారు అది వర్షం పడి రోడ్డు అంత పరుచుకొని ప్రజలు నడవడానికి లేకుండా అక్కడ ఉండడానికి చాలా ఇబ్బందిగా ఉంది దీని ద్వారా ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు మున్సిపల్ వారికి ఎన్నిసార్లు చెప్పినా గాని ఈరోజు రేపు ఈరోజు రేపు అని చెప్తున్నారు కానీ దాన్ని క్లీన్ చేయడం లేదు దానిని దయచేసి తొందరగా క్లీన్ చేయాలని ఆఖరి ప్రజలు మున్సిపల్ అధికారులు వేడుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు చూడు అన్నట్టు వదిలేస్తున్నారు దీనిని క్లీన్ చేసి ప్రజల అవస్థలు తీర్చాలని సమీపంలో వారు వేడుకుంటున్నారు.

# కిరిడి పాఠశాలలో కలెక్టర్ వెంకటేష్ ఆకస్మిక తనిఖీ నాణ్యతపై ఆదేశాలు




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని కిరిడి పాఠశాలను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దీత్రే బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు మధ్యాహ్న భోజన నాణ్యత తరగతి గదులను ఆయన పరిశీలించారు విద్యార్థుల ఆరోగ్యం ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు ఈ తనిఖీలో విద్యాశాఖ అధికారి ఉదయ్ బాబు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## 100 శాతం టారిఫ్‌లపై మాట మార్చిన ట్రంప్..

# అలాంటి శాతాలేవీ తాను చెప్పలేదని వ్యాఖ్య



రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ .. సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా టారిఫ్‌ల బాంబు పేలుస్తున్నారు. భారత్ సహా ప్రపంచ దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. ఇందులో భాగంగానే రష్యాతో వ్యాపారం చేస్తున్న దేశాలపై భారీగా సుంకాలు విధిస్తానని హెచ్చరించిన విషయం తెలిసిందే. మాస్కోతో చమురు వాణిజ్యం చేస్తే భారత్ సహా ఆయా దేశాలపై 100 శాతం సుంకాలు విధిస్తానంటూ గత కొంతకాలంగా తీవ్రంగా హెచ్చరిస్తూ వస్తున్నారు. అయితే, దీనిపై ట్రంప్ తాజాగా మాట మార్చారు. అదనపు టారిఫ్‌లపై అలాంటి శాతాలేవీ తాను చెప్పలేదని వెల్లడించారు. వైట్‌హౌస్‌లో మీడియా సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ.. అదనపు టారిఫ్‌లపై తానెప్పుడు శాతాల గురించి చెప్పలేదన్నారు. దానిపై కసరత్తు చేస్తున్నామని, ఏం జరుగుతుందో చూడాలని వ్యాఖ్యానించారు. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. బుధవారం రష్యాతో సమావేశం ఉందని.. అందులో ఏం జరుగుతుందో చూడాలని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ట్రంప్ వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.

**24 గంటల్లో అదనపు సుంకాలు..**

రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన అక్కసును వెళ్లగక్కారు. 24 గంటల్లోగా భారత్‌పై అదనపు సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ మంగళవారం హెచ్చరించారు. భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదు. ఎందుకంటే వారు (భారత్) మాతో వ్యాపారం చేస్తున్నారే కాని మేము వారితో వ్యాపారం చేయడం లేదు. అందుకే 25 శాతం సుంకాలు విధించాలని నిర్ణయించాం. అయితే రానున్న 24 గంటల్లోగా దీన్ని గణనీయంగా పెంచదలచుకున్నాను. ఎందుకంటే వారు రష్యన్ చమురు కొంటున్నారు. యుద్ధానికి ఆజ్యం పోస్తున్నారు అని మంగళవారం సీఎన్‌బీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ వ్యాఖ్యానించారు.

# ఈ 7 లక్షణాలు నోటిలో కనిపిస్తే యమ డేంజర్..

# వెంటనే ఆసుపత్రికి వెళ్లాల్సిందే!



ఈ రకమైన క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు చాలా సాధారణమైనవిగా అనిపిస్తాయని వైద్య నిపుణులు అంటున్నారు. కాబట్టి ప్రజలు తరచుగా వాటిని విస్మరిస్తారు. చికిత్స కష్టంగా మారినప్పుడు, చాలా కేసులు అధునాతన దశలోనే గుర్తించడానికి ఇదే కారణం. భారతదేశంలో నోటి క్యాన్సర్ కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. ఇది మనదేశంలో అత్యంత సాధారణ క్యాన్సర్ రకాల్లో ఒకటి. ప్రసిద్ధ రాక్ బ్యాండ్ జంక్‌యార్డ్‌కు చెందిన గాయకుడు డేవిడ్ రోచ్ 59 సంవత్సరాల వయసులో మరణించాడు. అతను తల, గొంతు, నోటిని ప్రభావితం చేసే స్క్వామస్ సెల్ కార్సినోమా అనే ప్రమాదకరమైన క్యాన్సర్‌తో బాధపడుతూ ప్రాణాలు వదిలాడు. మొదట్లో, డేవిడ్ జ్వరం, దగ్గు గురించి మాత్రమే వైద్యులను సంప్రదించాడు. దానిని సాధారణ ఇన్ఫెక్షన్ అని భావించాడు. కానీ అతనికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. అది క్యాన్సర్ అని, అది కూడా ప్రమాదనకర స్థాయిలో ఉందని తేలింది. ఈ క్యాన్సర్ చాలా వేగంగా వ్యాపించింది. కొన్ని వారాల్లోనే డేవిడ్ పరిస్థితి క్షీణించింది. విచారకరమైన విషయం ఏమిటంటే, డేవిడ్ తన వివాహం తర్వాత రెండు వారాలకే ఈ వ్యాధి కారణంగా ఈ లోకాన్ని విడిచిపెట్టాడు. ఈ రకమైన క్యాన్సర్ ప్రారంభ లక్షణాలు చాలా సాధారణమైనవిగా అనిపిస్తాయని వైద్య నిపుణులు అంటున్నారు. కాబట్టి ప్రజలు తరచుగా వాటిని విస్మరిస్తారు. చికిత్స కష్టంగా మారినప్పుడు, చాలా కేసులు అధునాతన దశలోనే గుర్తించడానికి ఇదే కారణం. భారతదేశంలో నోటి క్యాన్సర్ కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. ఇది మనదేశంలో అత్యంత సాధారణ క్యాన్సర్ రకాల్లో ఒకటి.

**డాక్టర్లు ఏం చెప్పారు?**

లండన్‌లోని చెల్సియా-వెస్ట్‌మినిస్టర్ హాస్పిటల్‌లోని చర్మవ్యాధి నిపుణులు ఒకరు మాట్లాడుతూ, స్క్వామస్ సెల్ కార్సినోమా సాధారణంగా చర్మంపై సంభవిస్తుందన్నారు. చాలా తరచుగా సూర్యకాంతి లేదా వైరస్ కారణంగా అభివృద్ధి చెందుతుంది. కానీ ఇది గొంతు, నోరు, ఊపిరితిత్తులలో కూడా సంభవించవచ్చని చెప్పారు. క్యాన్సర్ లక్షణాల విషయానికి వస్తే, చర్మంపై నొప్పి, మింగడంలో ఇబ్బంది, గొంతులో గడ్డలు, నోటిలో రక్తస్రావం. మీరు ఈ లక్షణాలను మూడు వారాల కంటే ఎక్కువ కాలం ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకోండి అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. నోటి క్యాన్సర్ 7 ప్రధాన లక్షణాలుః నోటిలో లేదా నాలుకలో మూడు వారాలలోపు నయం కాని పుండ్లు లేదా పూతలు. నాలుక లేదా బుగ్గలపై ఎరుపు లేదా తెలుపు మచ్చలు కనిపించడం. పెదవి లేదా చిగుళ్ళపై నయం కాని ముద్ద. నిరంతర గొంతు నొప్పి లేదా స్వరంలో మార్పు. మింగడంలో ఇబ్బంది లేదా గొంతులో నొప్పి. రక్తంతో కూడిన దగ్గు. నోటి నుండి నిరంతర దుర్వాసన. మీరు ఈ లక్షణాలలో దేనినైనా చాలా కాలంగా గమనిస్తే, దానిని విస్మరించవద్దు.

**ఈ క్యాన్సర్ ఎందుకు వస్తుంది?**

నిపుణుల అభిప్రాయం ప్రకారం, పొగాకు, ధూమపానం దీనికి అతిపెద్ద కారణాలు. దీనితో పాటు, అధిక మద్యం సేవించడం, వైరస్ ఇన్ఫెక్షన్, నోటి పరిశుభ్రత లేకపోవడం కూడా దీనికి ప్రధాన కారణాలు. మాక్మిలన్ క్యాన్సర్ సపోర్ట్ నివేదిక ప్రకారం, ధూమపానం, మద్యం కలిసి ఈ వ్యాధి ప్రమాదాన్ని అనేక రెట్లు పెంచుతాయి. ప్రతి సంవత్సరం బ్రిటన్‌లో సుమారు 13,000 మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. భారతదేశంలో కూడా దీని కేసులు వేగంగా పెరుగుతున్నాయి.

**మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవాలి?**

పొగాకు, మద్యం నుండి దూరంగా ఉండండి. నోటి పరిశుభ్రతపై శ్రద్ధ వహించండి. క్రమం తప్పకుండా దంత పరీక్షలు చేయించుకోండి.వ్యాక్సిన్ తీసుకోవడాన్ని పరిగణించండి. ఏదైనా లక్షణం ఎక్కువ కాలం కొనసాగితే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. గుర్తుంచుకోండి, క్యాన్సర్‌ను ఎంత త్వరగా గుర్తిస్తే, చికిత్స అంత సులభంగా విజయవంతమవుతుంది.

## ఈ పండు గురించి ఎప్పుడైనా విన్నారా..?

# ఎక్కడైనా దొరికితే తెచ్చుకోవడం మరవొద్దు..!



రుచిలో గొప్పగా ఉండడంతో పాటు ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలున్నాయి. ఈ పండు జాక్‌ఫ్రూట్ జాతికి చెందిందిగా భావిస్తారు. ఇందులో ఐరన్, జింక్, విటమిన్ సీ, బీటా కెరోటిన్, కాపర్, మాంగనీస్ వంటి పోషకాలు అంటాయి. ఆయుర్వేదంలోనూ ఈ పండును ఉపయోగిస్తారు. అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారిస్తుంది. బాదల్ ఫ్రూట్‌లో లభించే పోషకాలతో శరీరానికి చాలా ప్రయోజనాలున్నాయి. ఇందులో ఐరన్ సమృద్ధిగా ఉండడం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ లోపాన్ని తొలగించి.. రక్తహీనతను నివారిస్తుంది. దాంతో పాటు ఇందులో జిక్, విటమిన్-సీ, బీటా కెరోటిన్ ఉండడంతో శరీరానికి శక్తిని ఇవ్వడంలో, అనేక రకాల వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడుతాయి. బాదల్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. బాదల్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడంతో శరీరానికి బలాన్ని ఇవ్వడంతో పాటు మధుమేహం, ఊబకాయం, గుండె జబ్బులు వంటి అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించడంలో కూడా సహాయపడుతుంది.మంకీ జాక్‌ఫ్రూట్ తింటే చర్మంతో పాటు జుట్టుకు కూడా అనేక ప్రయోజనాలుంటాయి. ఇందులో ఉండే విటమిన్ ఏ, విటమిన్-సీ చర్మాన్ని ఆరోగ్యంగా, ప్రకాశంతంగా ఉంచుతాయి. చర్మం ముడతలను తగ్గిస్తాయి. జుట్టు రాలడం, సన్నబడడం వంటి సమస్యలను నివారిస్తాయి.ఈ పండు మానసిక ఆరోగ్యానికి సైతం మేలు చేస్తుంది. ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరంలో పాజిటివ్ ఎనర్జీని పెంపొందిస్తుంది. అలాగే చిరాకును తగ్గిస్తుంది. మానసిక ప్రశాంతతను అందిస్తుంది. బాదల్ ఫ్రూట్ కాలేయానికి ఎంతో మేలు చేస్తుంది. ఎందుకంటే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ లక్షణాలుంటాయి. ఇది కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంతో సహాయపడుతుంది. అనేక తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# అప్పుడు ఆర్డినెన్స్.. ఇప్పుడు బిల్లు డ్రామా!



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ సర్కార్ బీసీలను నమ్మించి తడిగుడ్డతో గొంతు కోస్తున్నది. కావాలనే మొదటి నుంచి ఏదో ఒక కిరికిరి పెడుతున్నది. రిజర్వేషన్ల అమలుకు కీలకమైన కులగణన సర్వే మొదలు బిల్లులు, తాజా ఆర్డినెన్స్ వరకు ఉద్దేశపూర్వకంగా అన్నింటిని ఏదో ఒక వివాదంలో పడవేస్తున్నది. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం కాంగ్రెస్‌కు ఇష్టం లేకపోవడమే అందుకు కారణం. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి వద్ద ఉండగానే ఇటీవల ఆర్డినెన్స్ తీసుకురాగా, ఇప్పుడు ఆ ఆర్డినెన్స్‌ను పక్కనపడేసి, రాజకీయ లబ్ధి కోసం బిల్లుల ఆమోదం పేరిట ఆగస్టు 5, 6, 7వ తేదీల్లో ఢిల్లీ టూర్ డ్రామాకు తెరదీయడమే ప్రత్యక్ష తార్కాణం.

బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ సర్కార్ గుడ్డెద్దు చేలో పడ్డట్టుగా వ్యవహరిస్తున్నది. ఒక ప్రణాళిక, పద్ధతి లేకుండా ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నది. ఏ మార్గం అనుసరిస్తే రిజర్వేషన్లు దక్కుతాయో చెప్పేందుకు తమిళనాడు, ఏ పద్ధతిని పాటిస్తే రిజర్వేషన్లు దక్కవో చెప్పేందుకు బీహార్ ఉదాహరణలు మన కండ్లముందే ఉన్నాయి. అయినా 'తనకు తెలియదు, ఇతరులు చెబితే వినడు..' అన్నట్టుగా అజ్ఞానంతో, మూర?ంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకుసాగుతున్నది. 2021లో వికాస్ కిషన్‌రావు గవాళి కేసులో జస్టిస్ ఖాన్విల్కర్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం వెలువరించిన తీర్పు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపునకు అన్ని రాష్ట్రాలకు ప్రామాణికం. ట్రిపుల్ టెస్ట్ పేరిట ఆ తీర్పులో సర్వోన్నత న్యాయస్థానం పలు మార్గదర్శకాలను సూచించింది. అందులో ముఖ్యమైనది డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు. ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని రాజకీయ వెనుకబాటుతనంతోపాటు సామాజిక, ఆర్థిక స్థితిగతులను ఈ కమిషన్ నిర్ధారించాలి. ఆ డేటా ఆధారంగా అమలు చేసే రిజర్వేషన్లు సుప్రీంకోర్టులో నిలబడతాయి. కానీ, నయవంచనకు మారుపేరైన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధానాన్ని తారుమారు చేసేసింది. రెగ్యులర్ బీసీ కమిషన్లకు కొన్ని పరిమితులు ఉంటాయి. అప్పటికే అమల్లో ఉన్న రిజర్వేషన్ల సమీక్ష, రిజర్వేషన్ అమలులో లోపాలను సరిదిద్దేందుకు సిఫారసులు, బీసీ కులాల జాబితా రూపకల్పన తదితర పనులు మాత్రమే రెగ్యులర్ బీసీ కమిషన్ల విధి. రిజర్వేషన్లు పెంపు బాధ్యతను బీసీ కమిషన్‌కు అప్పగించడం రాజ్యాంగం విరుద్ధం. అంతేకాదు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించడం కూడా. రిజర్వేషన్ల పెంపునకు ఆర్టికల్ 340 ప్రకారం ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా 2024 సెప్టెంబర్‌లో రెగ్యులర్ బీసీ కమిషన్‌కు డెడికేటెడ్ కమిషన్ హోదా కల్పిస్తూ జీవో 199 జారీచేసింది. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియలో జరిగిన మొదటి, అతిపెద్ద తప్పు ఇది. ఫెయిలైన కర్ణాటక మోడల్‌ను అమలు చేయడం మరో పెద్ద తప్పు.

2024 అక్టోబర్ 9న బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిలు బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సమీక్షించారు. 2024 అక్టోబర్ 28 నుంచి నవంబర్ 13 వరకు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పర్యటించి వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు, వినతులు సేకరించాలని నిరంజన్‌రెడ్డి నేతృత్వంలోని బీసీ కమిషన్ నిర్ణయించింది. 2024 అక్టోబర్ 28న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అభిప్రాయ సేకరణ కోసం సమావేశం కూడా జరిగింది. 2024 నవంబర్ 6 నుంచి బీసీ కమిషన్ ఆధ్వర్యంలో కులగణన సర్వే నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాటు చేసింది. అయితే, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను గుర్తించిన బీసీ మేధావులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లను విచారించిన జస్టిస్ సూరేపల్లి నందా నేతృత్వంలోని తెలంగాణ హైకోర్టు ధర్మాసనం ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి 2024 అక్టోబర్ 30న ఆదేశించింది. చాలా ఆలస్యంగా మేల్కొన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నవంబర్ 4న రిటైర్డ్ ఐఏఎస్ బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత రెండు రోజులకే రాష్ట్రంలో కులగణన సర్వే మొదలైంది. హైకోర్టు మొట్టికాయలతో అప్పటివరకు ఉనికిలోనే లేని డెడికేటెడ్ కమిషన్ అకస్మాత్తుగా తెరపైకి వచ్చింది. అంతేకాదు, ఓవైపు రాష్ట్రంలో కులగణన సర్వే జరుగుతుండగానే, అభిప్రాయ సేకరణ కోసం డెడికేటెడ్ కమిషన్ జిల్లాల పర్యటనలు చేసింది. ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగా, సక్రమంగా జరగలేదని చెప్పడానికి ఇదే నిదర్శనం. అంతకుముందు జిల్లాల పర్యటనలో సేకరించిన డేటాను బూసాని కమిషన్‌కు నిరంజన్‌రెడ్డి నేతృత్వంలోని బీసీ కమిషన్ ఆ తర్వాత అందజేసింది. ఇటు బీసీ కమిషన్, అటు డెడికేటెడ్ కమిషన్ అజమాయిషీ లేకపోవడంతో కులగణన తప్పులతడకగా మారింది. మొదట డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. కులగణన తప్పిదాలపై అధికార కాంగ్రెస్ పార్టీ నేతలే ప్రభుత్వాన్ని నిలదీశారంటేనే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.


బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని పారదర్శకత లేని ఈ సర్వే డేటా ఆధారంగానే బూసాని కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీని ఆధారంగా రూపొందించిన రెండు ప్రత్యేక బిల్లులను 2025 మార్చి 25న తెలంగాణ అసెంబ్లీ ఆమోదించింది. ఆర్టికల్ 200 ప్రకారం ఈ బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం గవర్నర్ ద్వారా పంపించారు. సంబంధిత డేటాను ప్రజలకు అందుబాటులో ఉంచలేదు. అయితే, ఈ బిల్లులు రాష్ట్రపతి వద్దకు చేరకముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో హంగామా చేశారు. సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని 2025 జూన్ 25న రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. దీంతో అప్పటికే రాష్ట్రపతికి పంపించిన బిల్లులను పక్కకు పడేసి హడావుడిగా ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. ఆ ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించారో, లేదో స్పష్టత రాకముందే మళ్లీ ఇప్పుడు బిల్లుల ఆమోదం పేరు మీద ఢిల్లీ నాటకానికి కాంగ్రెస్ పాలకులు తయారయ్యారు. ఆర్డినెన్స్ తెచ్చిననాడు స్వీట్లు పంచుకున్న సంగతి వారికి గుర్తులేదా? బిల్లులను ఆమోదింపజేసుకోవాలనే ఉద్దేశమే గనుక ఉంటే ఆర్డినెన్స్‌ను ఎందుకు తీసుకొచ్చినట్టు? బిల్లులు ఆమోదం పొందవని భావించి ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఉంటే ఇప్పుడు మళ్లీ ఢిల్లీలో డ్రామాలెందుకు? రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగ, న్యాయపరమైన చిక్కుల్లో పడేసి చేతులు దులుపుకోవాలన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకే రిజర్వేషన్ల హామీకి మంగళం పాడి పార్టీపరంగా సీట్లు ఇస్తామని కాంగ్రెస్ కొత్త రాగం ఆలపిస్తున్నది. జనాభాకు తగ్గట్టుగా సీట్లు దక్కించుకోవడం మా హక్కు. దొడ్డిదారిన కాంగ్రెస్ ఇస్తుందో, లేదో తెలియని సీట్లు మాకెందుకు? కాంగ్రెస్ నైజం తెలియనిది కాదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు ఇస్తామన్న 34 సీట్లను ఎగ్గొట్టిన చరిత్ర కండ్లముందే కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ల హామీని బొందపెట్టి ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్న కాంగ్రెస్‌ను బీసీలు 'స్థానికం'గా బొందపెట్టడం ఖాయం.

# స్పీకర్‌కు చక్కని అవకాశం



భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ఫిరాయింపుల వికృత నాటకంలో తొలి అంకానికి తెరవేసింది. విచక్షణాధికారాల వెసులుబాటుతో శాసనసభ్యుల ఫిరాయింపు వ్యవహారం ఏండ్ల తరబడి సాగదీతకు అవకాశం లేకుండా సభాపతికి మూడు నెలల కాల పరిమితి విధించింది. అయినా నాటకం ఇంకా మిగిలే ఉంది. ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై తెలంగాణ శాసనసభ సభాపతి ఒక సత్వర నిర్ణయం తీసుకోవాలి. తండ్రి చేసిన చట్టానికి తనయుడే తూట్లు పొడిచాడన్న అపకీర్తి రాకుండా ఉండాలంటే ఫిరాయింపు ఎమ్మెల్యేల చేత తమ పదవులకు రాహుల్‌గాంధీ రాజీనామా చేయించాలి. ఇప్పుడు బంతి తెలంగాణ శాసనసభ ఆవరణలో ఉన్నది. సభాపతికి చక్కని అవకాశం ఇది. దేశ చరిత్రలో పార్టీ ఫిరాయింపులకు దారులు వేసిన ఘనత కాంగ్రెస్‌దే. 1935 బ్రిటిష్ ఇండియా చట్టం ప్రకారం 1937లో జరిగిన ఆరు రాష్ట్రాల ఎన్నికల్లో అధికారం కోసం ముస్లిం లీగ్ శాసనసభ్యులను చేర్చుకొని ఫిరాయింపులకు కాంగ్రెస్ శ్రీకారం చుట్టింది. స్వాతంత్ర్యం వచ్చాక 1950-70ల మధ్యకాలంలో ఫిరాయింపులతో ప్రభుత్వాలు గద్దెనెక్కడం, కూలిపోవడం వంటి సంఘటనలెన్నో జరిగాయి. 1967లో హర్యానాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే గయా లాల్ ఒకేరోజు మూడు పార్టీలు మారి చరిత్ర సృష్టించాడు. ఆయనను ఉద్దేశించి నాటి కాంగ్రెస్ నేత రావు బీరేంద్ర సింగ్ 'ఆయారాం గయారాం' అని మీడియా ముందు చమత్కరించడంతో ఫిరాయింపులకు అది నానుడిగా మారింది. ఆ పుణ్యం మూట కట్టుకుంది కాంగ్రెస్ పార్టీనే. అదే ఏడాది 16 రాష్ట్రాలకు ఎన్నికలు జరిగితే 8 రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోయింది. వాటిలో యూపీ, రాజస్థాన్, పంజాబ్‌లలో ఫిరాయింపులు ప్రోత్సహించి మెజారిటీ సాధించింది. ఇలా.. నాటినుంచి నేటిదాకా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులతోనే నెట్టుకొస్తున్నది.ఈ ఫిరాయింపుల ఉదంతాలన్నింటిలో సభాపతుల పాత్ర ఏ మేరకు అన్న చర్చ విస్తృతంగా జరిగింది. ఈ నేపథ్యంలో 70వ దశకంలో రెండుసార్లు ఫిరాయింపుల నిరోధక బిల్లు పార్లమెంటు ముందుకొచ్చినా చట్టం కాలేదు. రాజీవ్‌గాంధీ హయాంలో 1985 మార్చి 1 నుంచి అమల్లోకి వచ్చిన ఫిరాయింపుల నిరోధక చట్టం ఫిరాయింపులకు ఓ మేరకు అడ్డుకట్ట వేసింది. 1993లో అటల్ బిహారీ వాజపేయి హయాంలో వచ్చిన చట్టం మరింత పట్టు బిగించింది. ఇందిరమ్మ రాజీవ్ పేర్లను నిత్యం జపించే కాంగ్రెస్ వారి స్ఫూర్తికి భిన్నంగా బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు కండువాలు కప్పి పార్టీలో చేర్చుకుంది. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాల నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ నిర్ణయం తీసుకోవడానికి నెల రోజుల అవధి నిర్దేశిస్తే డివిజన్ బెంచ్ తగిన సమయంలో అంటూ శాసనసభ సభాపతికి కొంత వెసులుబాటు కల్పించింది. ఇప్పుడు భారత అత్యున్నత న్యాయస్థానం 3 నెలల సమయాన్ని నిర్దేశించింది. ఇకపై దేశంలో ఏ సభాపతి అయినా ఫిరాయింపుల ముచ్చట 3 నెలల్లో ముగించాల్సిందే. భారతదేశ చరిత్రలో దురదృష్టవశాత్తు పలు సందర్భాల్లో సభాపతుల పాత్ర వివాదాస్పదమైంది. అది ప్రజాస్వామ్యానికి అశనిపాతం. సభాపతుల విచక్షణాధికారాలు న్యాయ సమీక్షకు అతీతమైన బ్రహ్మపదార్థాలు కావని న్యాయస్థానాల తీర్పులతో తేలిపోయింది. ఈ పతాక సన్నివేశంలో తెలంగాణ సభాపతి నిర్ణయం కోసం తెలంగాణ సమాజమే కాదు, యావత్తు భారతదేశం ఎదురుచూస్తున్నది. అది ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లేలా ఉండాలని ఆశిస్తున్నది. చట్టసభల చరిత్రలో ఒక సాహసోపేత నిర్ణయంగా నిలిచిపోవాలని కోరుకుంటున్నది. మరోవైపు 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం జరగదన్న ధీమాతో ఉన్నారు. రకరకాల మాయోపాయాలను అన్వేషిస్తున్నారు. 'మేం ఇంకా బీఆర్ఎస్ లోనే ఉన్నాం' అని కొందరు నాలుక మడతేస్తున్నారు. కోట్ల మంది తెలంగాణ ప్రజలు చూస్తుండగా ప్రసార, ప్రచార మాధ్యమాల సాక్షిగా కాంగ్రెస్‌లో సదరు ఎమ్మెల్యేలు చేరితే తెలిసి కూడా 'తమ పార్టీ అసలు చేర్చుకోనే లేదు. అంతా ఉత్తిదే' అని ఒక మంత్రి బుకాయిస్తున్నారు. 'ఉప ఎన్నికలు రావు. ఏమీ కాదు' అంటూ ముఖ్యమంత్రి రాజ్యాంగ విరుద్ధమైన పరిభాషలో దబాయిస్తున్నారు. ఈ ఉదంతానికి ఉత్తమమైన పరిష్కారాలు రెండే రెండు. ఒకటి ఆ 10 మంది ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి, ఆయా ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేసి ప్రజా తీర్పును కోరడం. రెండు, ఫిరాయింపు వాస్తవ సాక్ష్యాధారాల ప్రాతిపదికగా సభాపతి ఆ 10 మందిపై అనర్హత విధించడం. ఏం జరుగుతుందో చూద్దాం.

# మీ సోదరికి గాడ్జెట్స్ అంటే ఇష్టమా? రాఖీకి ఇవి ఇస్తే ఫుల్ ఖుషి..



ప్రేమ, అనురాగం.. బంధం, బాధ్యత.. రక్షణ, సంరక్షణకు ప్రతీకగా రక్షా బంధన్ పర్వదినాన్ని అందరూ జరుపుకుంటారు. తోబుట్టువుల మధ్య బాండింగ్ ను చాటి చెప్పే పండుగ ఇది. సోదరులకు రాఖీలు కట్టి, వారి నుంచి భరోసా కోరే సోదరీలకు కోరిన గిఫ్ట్ ఇవ్వడం లేదా వారికిష్టమైన బహుమతులు అందించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ క్రమంలో మీ తోబుట్టువు ఒకవేళ టెక్ గ్యాడ్జెట్లను ఎక్కువగా ఇష్టపడేవారైతే మీకు కొన్ని బెస్ట్ ఎలక్ట్రానిక్ వస్తువులను ఇప్పుడు పరిచయం చేస్తాం. వారికి ఈ రాఖీ పండుగ రోజు అవి బహుమతిగా ఇవ్వడం ద్వారా వారి ఆనందాన్ని రెట్టింపు చేయొచ్చు. కిండిల్(2025 ఎడిషన్).. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ-బుక్ లలో ఇప్పటికే పాఠకులకు బెస్ట్ ఎంపికగా ఈ కిండిల్ నిలుస్తోంది. లేటెస్ట్ 2025 ఎడిషన్ కిండిల్ ఈ-బుక్ సిగ్నేచర్ ఎలక్ట్రానిక్ ఇంక్ గ్లేర్ ఫ్రీ డిస్ ప్లే తో వస్తుంది. దీంతో సాధారణ పుస్తకాన్ని చదువుతున్న ఫీలింగ్ వినియోగదారులకు వస్తుంది. దీనిలో మీరు ఫాంట్ సైజ్ ను కూడా మార్చుకోవచ్చు. కొత్త కిండిల్ లో 16జీబీ ఇన్ బిల్ట్ స్టోరేజ్ ఉంటుంది. ఇది సింగిల్ చార్జ్ పై ఆరు వారాలు పనిచేస్తుంది.

1 / 5

స్మార్ట్ వాచ్.. మీ తొబుట్టువు ఫిట్ నెస్ పై ఎక్కువ దృష్టి పెట్టే వారైతే వారికి ఇది గిఫ్ట్ గా ఇవ్వొచ్చు. జీపీఎస్ ట్రాకింగ్, 150 కన్నా ఎక్కు స్పోర్ట్స్ మోడ్లు ఉన్నాయి. హార్ట్ రేట్ మోనిటర్, బ్లడ్ ఆక్సిజన్ మోనిటర్, స్లీప్ సైకిల్, స్ట్రెస్ మోనిటరింగ్, ఫీమేయిల్ హెల్త్ సైకిల్ ట్రాకింగ్ వంటి ఫీచర్లు ఉంటాయి.

2 / 5


ప్రోకస్ వన్ ఎక్స్ వీఆర్ హెడ్ సెట్.. వర్చువల్ రియాలిటీ(వీఆర్), మెటావెర్స్ సాంకేతికతో కూడిన వస్తువులు ఇకపై ఎంటర్టైన్ మెంట్ సెక్టార్ లో రూల్ చేసే అవకాశం ఉంది. అయితే ఈ లోపే మీరు వీఆర్ సాంకేతికతతో కూడిన హెడ్ సెట్లను అనువైన బడ్జెట్లోనే కొనుగోలు చేసి బహుమతిగా ఇవ్వవచ్చు. ఈ ఆప్టికల్ వీఆర్ గ్లాసెస్ ను స్మార్ట్ ఫోన్ ముందు కూడా పెట్టుకోవచ్చు. వీఆర్ వీడియోలు, గేమ్స్, యాప్లను ఆస్వాదించవచ్చు.

3 / 5

ఈకో డాట్(ఫిఫ్త్ జనరేషన్).. అమెజాన్ కు చెందిన ఈ స్పీకర్ కేవలం స్పీకర్ మాత్రమే కాదు. వైఫై కి కనెక్ట్ అవుతుంది. ఏసీ, ఫ్యాన్, టీవీ వంటి వాటిని దీని ద్వారా వాయిస్ కమాండ్స్ ఇచ్చిఆపరేట్ చేయొచ్చు. అలెక్సా అసిస్టెన్స్ ఉంటుంది. ఇది హిందీని కూడా అర్థం చేసుకుంటుంది.

4 / 5





ఇవే గాక సోనీ డబ్ల్యూఎఫ్-సీ700ఎన్ ఇయర్ బడ్స్, సెవెనీర్ మ్యాగ్ చార్జ్ డీ1800 3 ఇన్ 1 చార్జర్ డాక్, సిన్లింక్ స్టార్ ప్రొజెక్టర్ నైట్ లైట్, అమెజాన్ బేసిక్స్ యూఎస్బీ-సీ 7 ఇన్ 1 హబ్, వెస్టర్న్ డిజిటల్ ఎలిమెంట్స్ 1.5 టీబీ హెచ్ డీడీ వంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను మీ తోబుట్టువులకు బహుమతిగా ఇచ్చేందుకు పరిశీలించవచ్చు.

# రికార్డుల మీద రికార్డ్ సృష్టిస్తోన్న వెండి ధర..
# దీపావళి నాటికి కిలో ఎంతకు చేరుకుంటుందో తెలిస్తే షాక్..




బంగారం తర్వాత ఎక్కువగా కొనడానికి ఆసక్తిని చూపించే లోహం వెండి. కొన్ని సంవత్సరాల క్రితం వరకూ వెండి చాలా సాధారణంగా ఉపయోగించబడేది.. అయితే ఇప్పుడు వెండిని వివిధ రకాలుగా ఉపయోగిస్తున్నారు. వెండి కరెన్సీగా, ఆభరణాల తయారీలో, కొన్ని పారిశ్రామిక ప్రక్రియలలో ఉపయోగిస్తున్నారు. అంతేకాదు ముదుపరులు వెండిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెండి ధరలు చుక్కలను తాకుతూ నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. వెండి ధర కిలో ఇప్పుడు లక్ష దాటింది. అయితే దీపావళి నాటికి వెండి ధరలు మరింత పెరగవచ్చని.. దాదాపు రూ. లక్ష 30 వేలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ రోజుల్లో వెండి పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. నిరంతరం రికార్డులను బద్దలు కొడుతున్న వెండి ధరలు.. ఇప్పుడు కొత్త శిఖరాల వైపు కదులుతున్నాయి. ఈ దీపావళి నాటికి వెండి ధర కిలోకు రూ.1.30 లక్షలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ అంచనా పెట్టుబడిదారులకే కాదు, సామాన్యులకు కూడా పెద్ద సంకేతం. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా ప్రకారం.. దీపావళి వరకు వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. వెండి ధర రూ. 1 లక్ష 25 వేల నుంచి రూ. 1 లక్ష 30 వేలకు పెరగవచ్చు. దీనికి ప్రపంచ మార్కెట్లో సాంకేతిక పురోగతి అతిపెద్ద కారణమని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లో వెండి ఔన్సుకు %వి%37 స్థాయిని తాకింది. ఇది ఒక ముఖ్యమైన కారణం అంతేకాదు అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం పారిశ్రామిక డిమాండ్‌ను పెంచింది. క్లీన్ ఎనర్జీ, 5% టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు (%జుఎ%లు) వంటి పారిశ్రామిక రంగాలలో వెండిని 53-56% వరకు ఉపయోగిస్తున్నారు. దీని కారణంగా వెండికి డిమాండ్ నిరంతరం పెరుగుతోంది.

### బంగారం-వెండి నిష్పత్తి ప్రభావం

ప్రస్తుతం బంగారం వెండి నిష్పత్తి 91కి దగ్గరగా ఉందని,.. బంగారంతో పోలిస్తే వెండి ఇప్పటికీ పెట్టుబడికి ఆకర్షణీయంగా ఉందని ఇది చూపిస్తుందని అజయ్ కేడియా అన్నారు. చారిత్రాత్మకంగా ఈ నిష్పత్తి అరుదుగా 90 కంటే ఎక్కువగా ఉంది. అది తగ్గినప్పుడు, వెండి ధరలు పెరుగుతాయి. సిల్వర్ ఇన్స్టిట్యూట్ ఇటీవల నివేదిక ప్రకారం వెండి సరఫరా తగ్గడంతో పాటు రోజు రోజుకీ వెండికి డిమాండ్ పెరుగడం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం. మరోవైపు డిమాండ్ కు తగ్గట్లుగా వెండి సప్లయి లేదు.. ఈ కారణంగా వెండి లోటులో ఉన్న ఐదవ సంవత్సరం ఇది. ఈ లోటు వెండి ధరలను మరింత పెంచింది. వనవాస సమయంలో పాండవులు నిర్మించిన శివాలయాలు.. ఎక్కడ ఉన్నాయంటే.. ఈ ఫోటోలో మీరు మొదట చూసిన చిత్రం మీ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది సమయం విలువ తెలియని వ్యక్తి జీవితం వ్యర్థం అంటున్న విదుర నీతి మెట్ల కింద టాయిలెట్ ఉంటే.. నివారణ చర్యలు ఏమిటంటే.. పెరుగుతున్న పెట్టుబడి ఆసక్తి వెండిలో పెట్టుబడులను ప్రోత్సహించడంలో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (%జుఖీ%లు) ముఖ్యమైన పాత్ర పోషించాయి. గతంలో ధన్ తేరస్ లేదా అక్షయ తృతీయ వంటి సందర్భాలలో మాత్రమే వెండిని కొనుగోలు చేసేవారు.. అయితే ఇప్పుడు ప్రజలు వెండిని మంచి పెట్టుబడిగా చూస్తున్నారు. డిజిటల్ వెండి ,ల ద్వారా తక్కువ మొత్తంలో చిన్న పెట్టుబడిదారులు కూడా ఇందులో పాల్గొంటున్నారు. మ్యూచువల్ ఫండ్స్ కూడా వెండిని మల్టీ-అసెట్ ఫండ్లలో చేర్చడం ప్రారంభించాయి. ఇది వెండి పెట్టుబడి విషయంలో ప్రజాదరణను పెంచింది.

### భవిష్యత్తు గురించిన అంచనా ఏమిటి?

ఈ ఏడాది చివరి నాటికి ముఖ్యంగా దీపావళి నాటికి వెండి ధర కిలోకి రూ.1.30 లక్షలకు చేరుకోవచ్చని కేడియా అంటున్నారు. గత 60 రోజుల్లో వెండి 24% రాబడిని ఇచ్చింది. ఇది ఇతర పెట్టుబడి ఎంపికల కంటే చాలా ఎక్కువ. పారిశ్రామిక డిమాండ్, సరఫరా లేకపోవడం, పెట్టుబడిదారులలో ఆసక్తి పెరుగుతున్న కారణంగా.. వెండి ధరల్లో ఈ పెరుగుదల కొనసాగే అవకాశం ఉంది. అదే సమయంలో బంగారం కంటే వెండి రాబడికి మంచి ఎంపికగా పరిగణించబడుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇది దీర్ఘకాలిక పెట్టుబడికి ఒక సువర్ణావకాశం. ఈ దీపావళికి మీరు పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తుంటే.. వెండి ధరలపై దృష్టి పెట్టండి. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే వెండి ధర.. దాని రికార్డ్ ని అదే బీట్ చేసే స్టేజ్ కి చేరుకుంటుందని మార్కెటింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఇది రికార్డుల తర్వాత రికార్డులను సృష్టించగలదు.

# కుర్రాళ్ల కలల బైక్‌పై రూ.45 వేల తగ్గింపు..!
# బైక్ కొనలానుకుంటున్న వారికి ఇదే మంచి ఛాన్స్

కవాసకి మోటార్‌సైకిల్స్‌పై భారీ తగ్గింపులను ప్రకటించింది. జూన్ 2025 వరకు, నింజా 500, 900, ఎలిమినేటర్ వంటి బైక్‌లపై రూ.45,000 వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఆఫర్ నగరాలు, డీలర్‌షిప్‌లను బట్టి మారవచ్చు. వివరాల కోసం మీ దగ్గరి కవాసకి డీలర్‌ను సంప్రదించండి. కుర్రకారు స్పోర్ట్స్ బైకులంటే పడిచస్తారు. వాటిని రోడ్లపై రైయ్ రైమ్ మంటూ పరుగులు పెట్టించాలని కలలు కంటూ ఉంటారు. కానీ, ప్రస్తుతం బైక్‌లు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దాంతో చాలా మంది కుర్రాళ్ల బైక్ కల కలగానే ఉండిపోతుంది. అలాంటి వారికోసమే అన్నట్లు.. ఓ స్పోర్ట్స్ బైక్ కంపెనీ భారీ ఆఫర్‌తో ముందుకొచ్చింది. కవాసకి ఇప్పుడు దేశంలోని తన ప్రసిద్ధ బైక్ లైనప్‌పై డిస్కౌంట్లను ప్రకటించింది. నింజా 500, 900, ఎలిమినేటర్, మరిన్నింటిపై రూ. 45,000 విలువైన డిస్కౌంట్లను పొందవచ్చు. అయితే ఈ ఆఫర్ లభ్యత, నగరం, డీలర్‌షిప్‌కు భిన్నంగా ఉండవచ్చు.




### కవాసకి నింజా 500

జూన్ 2025 లో కవాసకి నింజా 500 పై రూ.45,000 వరకు తగ్గింపు లభిస్తుంది. ఇందులో 451%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజన్ ఉంది, ఇది 45.4 %, 43.6 చీఎ% టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రూ.5.29 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు లభిస్తుంది.

### కవాసక్కి 900

కవాసకి ప్రస్తుతం 900 పై రూ.40,000 వరకు తగ్గింపును అందిస్తోంది. దీని ప్రారంభ ధర రూ.9.52 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ సూపర్‌నేక్డ్ మోటార్‌సైకిల్ 948% లిక్విడ్-కూల్డ్, ఇన్‌లైన్-ఫోర్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 125 98.6% టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.

### కవాసకి నింజా 650

కవాసకి నింజా 650 బైక్ 649%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్ తో పనిచేస్తుంది, ఇది 68% పవర్, 64% టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ ధర రూ. 7.27 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుండి లభిస్తుంది.

### కవాసకి వెర్సిస్ 650

జూన్'25లో కవాసకి వెర్సిస్ 650 రూ.20,000 వరకు ఆఫర్‌లను అందుకుంటుంది. ఇది 649%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్‌ను కలిగి ఉంటుంది, ఇది 68% , 61% టార్క్‌ను అందిస్తుంది. దీని ప్రారంభ ధర రూ.7.93 లక్షలు (ఎక్స్-షోరూమ్).

### కవాసకి ఎలిమినేటర్

కవాసకి ఎలిమినేటర్ 451%, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 5.62 లక్షలు (ఎక్స్-షోరూమ్) బయటకు నెట్టగలదు. కవాసకి ప్రస్తుతం జూన్ 2025లో ఎలిమినేటర్‌పై రూ.20,000 వరకు తగ్గింపును అందిస్తోంది.

# భూమికి 400 అడుగుల ఎత్తులో విజయ్ మాల్యా ఇల్లు.. హౌస్ ఖరీదు ఎంతో తెలుసా?












దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మంది ఈ విలాసవంతమైన టవర్‌లో నివసిస్తున్నారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు.. బెంగళూరులోని యుబి సిటీలో ఉన్న కింగ్‌ఫిషర్ టవర్‌లోని 34వ అంతస్తులో ఉన్న రెండంతస్తుల పెంట్‌హౌస్ బహుశా చాలా మంది ఊహలకు అందనిది. ఈ బంగ్లా భూమి నుండి 400 అడుగుల ఎత్తులో ఉంది. ఈ స్కై-విల్లాలో స్విమ్మింగ్ పూల్, ప్రైవేట్ హెలిప్యాడ్, 360-డిగ్రీల కోణంలో చూడవచ్చు. అలాగే అనేక అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ విల్లా విజయ్ మాల్యాకు చెందినది. బెంగళూరులోని యుబి సిటీలో ఉన్న కింగ్‌ఫిషర్ టవర్‌లోని 34వ అంతస్తులో ఉన్న రెండంతస్తుల పెంట్‌హౌస్ బహుశా చాలా మంది ఊహలకు అందనిది. ఈ బంగ్లా భూమి నుండి 400 అడుగుల ఎత్తులో ఉంది. ఈ స్కై-విల్లాలో స్విమ్మింగ్ పూల్, ప్రైవేట్ హెలిప్యాడ్, 360-డిగ్రీల కోణంలో చూడవచ్చు. అలాగే అనేక అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ విల్లా విజయ్ మాల్యాకు చెందినది.

కింగ్‌ఫిషర్ టవర్ 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. మొత్తం 33 అంతస్తులు, 81 అపార్ట్‌మెంట్‌లను కలిగి ఉంది. మాలియా పై అంతస్తులో తెల్లటి పెంట్‌హౌస్‌ను నిర్మించింది. ఆ బంగ్లా దాదాపు 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కానీ అతను ఈ ఇంట్లో ఒక్కరోజు కూడా ఉండలేకపోయాడు. కింగ్‌ఫిషర్ టవర్ 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. మొత్తం 33 అంతస్తులు, 81 అపార్ట్‌మెంట్‌లను కలిగి ఉంది. మాలియా పై అంతస్తులో తెల్లటి పెంట్‌హౌస్‌ను నిర్మించింది. ఆ బంగ్లా దాదాపు 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. మాలియా దానిని తన ఇష్టానుసారం నిర్మించుకుంది.కానీ అతను ఈ ఇంట్లో ఒక్కరోజు కూడా ఉండలేకపోయాడు.

విజయ్ మాల్యా ఎన్నో కలలతో ఈ బంగ్లాను నిర్మించుకున్నాడు. ఈ బంగ్లాను నిర్మించిన ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ సంస్థ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్ ప్రకారం.. 33 అంతస్తుల భవనం పైన ఇంత పెద్ద పెంట్ హౌస్ నిర్మించడం ఒక సవాలు. విజయ్ మాల్యా ఎన్నో కలలతో ఈ బంగ్లాను నిర్మించుకున్నాడు. ఈ బంగ్లాను నిర్మించిన ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ సంస్థ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్ ప్రకారం.. 33 అంతస్తుల భవనం పైన ఇంత పెద్ద పెంట్ హౌస్ నిర్మించడం ఒక సవాలు.

దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మంది ఈ విలాసవంతమైన టవర్‌లో నివసిస్తున్నారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు చేశారు. ప్రతి అపార్ట్‌మెంట్ సుమారు 8000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కనీస ధర రూ. 20 కోట్లు. దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మందిఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు చేశారు. ప్రతి అపార్ట్‌మెంట్ సుమారు 8000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కనీస ధర రూ. 20 కోట్లు.

ఈ పెంట్ హౌస్ ఖరీదు దాదాపు 20 మిలియన్ల (లేదా దాదాపు రూ.170 కోట్లు ఉంటుందని అంచనా). కానీ విజయ్ మాల్యాకు అక్కడ ఒక్కరోజు కూడా ఉండే అవకాశం రాలేదు. కోట్లాది రూపాయల కుంభకోణంలో చిక్కుకున్న విజయ్ మాల్యా లండన్ పారిపోయాడు. అతను తన కొడుకు, కోడలితో కలిసి అక్కడే నివసిస్తున్నాడు. ఈ పెంట్ హౌస్ ఖరీదు దాదాపు %వి%20 మిలియన్ల (లేదా దాదాపు రూ.170 కోట్లు ఉంటుందని అంచనా). కానీ విజయ్ మాల్యాకు అక్కడ ఒక్కరోజు కూడా ఉండే అవకాశం రాలేదు. కోట్లాది రూపాయల కుంభకోణంలో చిక్కుకున్న విజయ్ మాల్యా లండన్ పారిపోయాడు. అతను తన కొడుకు, కోడలితో కలిసి అక్కడే నివసిస్తున్నాడు.

## పైసా పెట్టుబడి అక్కర్లేకుండానే నెలకు రూ.1 లక్ష సంపాదించే మార్గం! ఎలాగో ఇప్పుడే తెలుసుకోండి..



ఖాళీ స్థలం లేదా ఇంటి పైకప్పును మొబైల్ టవర్లకు లీజుకు ఇవ్వడం ద్వారా నెలకు లక్ష రూపాయలు సంపాదించుకోవచ్చు. 2000 చదరపు అడుగుల స్థలం లేదా 500 చదరపు అడుగుల ఇంటి పైకప్పు సరిపోతుంది. జీటీఎల్, ఇండస్ టవర్స్ వంటి కంపెనీలను సంప్రదించి, టవర్ ఏర్పాటుకు కావాల్సిన నిబంధనలను తెలుసుకోవచ్చు. చాలా మందికి బిజినెస్ చేయాలనే ఆలోచన ఉంటుంది. కానీ, వందలో 90 మందికి ఉండే సమస్య పెట్టుబడి. మంచి ప్లాన్, మంచి ఐడియా, బిజినెస్ చేయగల నైపుణ్యం ఉన్నప్పటికీ.. పెట్టుబడికి డబ్బులు లేక వెనకడుగు వేస్తుంటారు. అయితే.. అలాంటి వారికి ఒక అదిరిపోయే విషయం. అదేంటంటే.. పైసా పెట్టుబడి లేకుండా నెలకు లక్ష రూపాయాలు ఇంట్లో కూర్చొని సంపాదించుకోవచ్చు. అయితే అందుకోసం.. మీకు కొంత ఖాళీ స్థలం ఉండాలి. అది కూడా ఎకరాకలకు ఎకరాలు కాదు.. జస్ట్ 2000 చదరపు అడుగులు ఉంటే చాలు. భూమి లేకపోయినా.. ఇంటిపైన 500 చదరపు అడుగులు ఉన్నా సరిపోతుంది. ఏం లేదంటి.. మొబైల్ టవర్ల ఏర్పాటుకు మీ స్థలాన్ని, ఇంటిపై భాగాన్ని లీజ్‌కు ఇచ్చి.. నెలా నెలా డబ్బు సంపాదించుకోవచ్చు. అందుకోసం నేరుగా ఈ టవర్లు ఏర్పాటు చేసే కంపెనీలను మనం సంప్రదించవచ్చు. మొబైల్ టవర్లు ఇన్‌స్టాల్ చేసి నిర్వహణ బాధ్యతలు చూసే కంపెనీలు జీటీఎల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, ఇండస్ టవర్స్, మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్, హెచ్‌ఎఫ్‌సీఎల్, టాటా కమ్యూనికేషన్స్, టాటా టెలిసర్వీసెస్, తేజస్ వంటి కంపెనీలను సంప్రదిస్తే వాళ్లే టవర్ ఏర్పాటు చేసి.. నెలకు ఇంత రెంట్ మనకు చెల్లిస్తారు. జియో, ఎయిర్‌టెల్ సహా ఇతర కంపెనీలు కూడా సొంతంగా టవర్లు ఏర్పాటు చేస్తున్నాయి. మొబైల్ టవర్ ఏర్పాటు ఏం కావాలంటే..? టవర్ ఏర్పాటుకు కనీసం 2000 చదరపు అడుగుల స్థలం ఉండాలి. బిల్డింగ్ పైన అయితే 500 చదరపు అడుగులు ఉండాలి. ఖాళీ స్థలంపై ఎలాంటి లోన్ ఉండొద్దు. బిల్డింగ్ పైభాగంలో టవర్ ఏర్పాటు చేయాలనుకుంటే స్ట్రక్చరల్ సేఫ్టీ సర్టిఫికెట్ ఉండాలి. ఆసుపత్రులు, పాఠశాలలు పక్కన ఉండకూడదు. వాటికి 100 మీటర్ల దూరంలో ఉంటేనే అనుమతిస్తారు. టవర్ ఇన్‌స్టాలేషన్ కంపెనీలను సంప్రదించి టవర్లను మీ స్థలంలో ఇన్‌స్టాల్ చేసేందుకు ఆహ్వానించవచ్చు. ఆన్‌లైన్ ద్వారానూ సంప్రదించవచ్చు. కొన్నిసార్లు తమ సేవలను విస్తరించే క్రమంలో టెలికాం సర్వీస్ ప్రొవైడర్లే మిమ్మల్నే సంప్రదించవచ్చు. ఇన్‌స్టాలేషన్‌కు ముందే మీ స్థలం రేడియో ఫ్రీక్వెన్సీకి అనుకూలమా లేదో చూస్తారు

# ఎంఎస్‌ఎంఈలకు మరింత చేయూత




సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్‌ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ... ఈయూతో త్వరలోనే ఎఫ్‌టీఏ : కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ బెర్న్ (స్విట్జర్లాండ్): సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్‌ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ ఉత్పత్తులు ఎగుమతి చేయాలంటే అందుకు అయ్యే పూర్తి రిజిస్ట్రేషన్ చార్జీలు భరించాలని యోచిస్తోంది. ప్రస్తుతం స్విట్జర్లాండ్ పర్యటలో ఉన్న కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి పీయూష్ గోయెల్ ఈ విషయం వెల్లడించారు. ఇందుకోసం ప్రత్యేక పథకాన్ని తీసుకువస్తామన్నారు. ఈ పథకం ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం)లో భాగంగా ఉంటుందన్నారు. ఎగుమతుల రంగంలో ఉన్న దేశీయ కంపెనీలు విలువ జోడింపు, తమ బ్రాండ్ల ప్రచారంపై దృష్టి పెట్టాలని గోయెల్ కోరారు. ఈయూతో వాణిజ్య ఒప్పందం: స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కోసం యూరోపియన్ యూనియన్ దేశాలతో జరుగుతున్న చర్చలు ఏడాది లేదా ఏడాదిన్నరలో ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని గోయెల్ తెలిపారు. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే భారత-ఈయూ వాణిజ్యం ఆటుపోట్లు లేకుండా స్థిరంగా వృద్ధి సాధిస్తుందన్నారు. బ్రిటన్, యూఏఈలతో కుదుర్చుకున్న తరహాలోనే ఇతర దేశాలతోనూ ఎఫ్‌టీఏలు కుదుర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నట్టు వెల్లడించారు. భారత్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు స్విట్జర్లాండ్ కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఇందుకోసం ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేసేందుకూ సిద్దంగా ఉన్నట్టు తెలిపారు.ఎంఎస్‌ఎంఈలకు మరింత చేయూత

# మార్కెట్లో లాభాల స్వీకరణ



దేశీయ స్టాక్ మార్కెట్లో నాలుగు రోజుల వరుస ర్యాలీకి అడ్డుకట్ట పడింది. మదుపరులు బ్యాంకింగ్, ఇంధన రంగ షేర్లలో లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో ప్రామాణిక సూచీలు మిశ్రమంగా ముగిశాయి. మంగళవారం లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. ఉదయంసెషన్‌లో 235 పాయింట్ల వరకు ఎగబాకింది. అయితే, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫసీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి దిగ్గజ షేర్లలో అమ్మకాల కారణంగా సూచీలపై ఒత్తిడి పెరిగింది. ఒక దశలో 205 పాయింట్ల వరకు క్షీణించిన సెన్సెక్స్.. ఐటీ షేర్లలో కొనుగోళ్లతో చివరికి 53.49 పాయింట్ల నష్టంతో 82,391.72 వద్ద ముగిసింది. నిఫ్టీ మా త్రం ఒక పాయింటు పెరిగి 25,104.25 వద్ద స్థిరపడింది. 13నెలల కనిష్ఠానికి ఈక్విటీ ఫండ్లలోకి పెట్టుబడులు గత నెలలో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు 13 నెలల కనిష్ఠ స్థాయి రూ.19,013 కోట్లకు తగ్గాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో లార్జ్‌క్యాప్, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఫండ్లలోకి పెట్టుబడుల ప్రవాహం తగ్గడం ఇందుకు ప్రధాన కారణం. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (యాంఫీ) డేటా ప్రకారం.. ఈక్విటీ ఫండ్లలోకి నిధులు తగ్గడం వరుసగా ఇది ఐదో నెల. అంతేకాదు, ఈ ఏప్రిల్‌లో వచ్చిన రూ.24,269 కోట్ల పెట్టుబడులతో పోలిస్తే గత నెలలో 22 శాతం తగ్గుదల నమోదైంది.

## చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం..
## సోషల్ మీడియా ద్వారా యూజర్లు ఫిర్యాదు




ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్ చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు. డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో సమస్య తలెత్తింది. మధ్యాహ్నం 3:15కి సమస్య గరిష్ఠ స్థాయికి చేరింది. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఏదైనా ప్రశ్నలు వేయగా దాన్ని స్వీకరించేందుకు చాట్ జీపీటీ నిరాకరిస్తోందని, ప్రశ్న తీసుకున్నా త్వరగా స్పందించడం లేదని యూజర్లు పేర్కొంటున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటి వరకూ వెయ్యికి పైగా ఫిర్యాదులు వచ్చినట్లు డౌన్‌డిటెక్టర్ తెలిపింది. 'చాట్ జీపీటీ డౌన్' అంటూ యూజర్లు ఎక్స్‌లో పోస్టులు పెడుతున్నారు. దేశంలో 88శాతం మంది వెబ్ సైట్ ద్వారా చాట్ జీపీటీ వినియోగించే వాళ్లు ఫిర్యాదు చేయగా, 8 శాతం మంది మొబైల్ అప్లికేషన్ ఉపయోగించే యూజర్లు ఫిర్యాదు చేశారు. 2022 చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పని చేసే చాట్‌జీపీటీని ఓపెన్ ఏఐ అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్‌బోట్ సాయంతో యూజర్లు తమకు అవసరమైన ఖచ్చితమైన సమాచారాన్ని సెకన్లలోనే అందుకోవచ్చు. ఎలాంటి క్లిష్ట ప్రశ్నకైన ఇది అలవోకగా సమాధానం చెబుతుండటంతో చాలా మంది దీన్ని వాడేందుకు మక్కువ చూపుతున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com